UNIVERSAL LIBRARY
OU_204357
UNIVERSAL LIBRARY

శ్రీరస్తు.

రుక్మిణీపరిణయము.

కూచిమంచి - తిమ్మకవి ప్రణీతము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము.

1923

All Rights Reserved.

Printed by
V. RAMASWAMY SASTRULU & SONS
at the 'Vavilla' Press, Madras.—1923

శ్రీ రామకృష్ణపరబ్రహ్మణే నమః.

రుక్మిణీపరిణయము

పీఠిక.

నగజాగజాననులుం జేరి సతతంబు దనయు స్తకంబు న
జానగు చందమామఁ గని చయ్యన నద్దము కన్న ముద్దునన్
గా నరుమింద చూపి యతనిన్ గొనఁ బూని కరంబు తెత్తురో
మానక వారముద్ధలకు మాటికి నవ్వు శివున్ భజించెదన్. 1

సీ. మునివరముఖ్యాశ్రితోత్తమభగవద్భక్తభావ ... మయుం
సంస్థితా ... సంస్థితాఖిలలోకప్రపంచము
... శ్రీ ... ఘోర ... స్ఫూర్తి ... మయుం
... ధ్యానమహా ... ప్రాప్తి ... మ్మతి వాహనములు

తే. ... మునిసిద్ధచారణములు, త్రాఁచు ... నిహారములు
... ప్రసాదములు, ... కృతి కన్యయు సేయుఁగాత. 2

సీ. అభీ ... సంచితో ... నిరీశ ...
... ప్రా ... ప్రభాన్వితుఁ ...
... త్రో ... ప్రమాణ
... నా ... ప్రమ ... ప్రకాశ

తే. సుకవిజన ... నిస్ఫురదనంతు, భువనవిఖ్యాత ... సంతు
సాధు బృందావననితాంతు ... మమ్ము ... శాంతుఁ దలఁచెంతు.

క. ... నగుచుఁ బ్రముఖులు, కంటికిన్ ... హృదయనరకికిన్ ...
... బరపాలితోఁగ, ... దరకిం ... దరకిన్ ... 4

సీ. ... దమ్మి ... కులా ... కతీ ... పెనుత్రొమ్ము గద్దపీఁట
తోరంపుఁబొమ్మున్న రుపుట్టినయిల్లు చిలుకతత్తడి కొడుకు ... గొడుకు
తెలిఁగింటియున్నఁ ... నూతిగి ... కలుముల ... నడుమ ...
వి ... ప్రాఁబలమలు గిల్కుటందియల్ తొగ ... ముత్తెపుఁబొట్టు

తే. వేమహాదేవికలరు నయ్యెగురుఁబోఁడి, గమలజునితల్లి నతజనకల్పవల్లి
యిందిరాసుందరాంగి మన్మందిరమున, నిండువేడుక ననిశంబు నిలుచుఁగాత. 5

ఉ. ఫాలతలంబునందుఁ గరపద్మయుగంబు ఘటించి మ్రొక్కెదం
బాలితసిద్ధకిన్నరనరోరగమానిసురాళికి న్దయా
శాలికి భారతీవదనసారసబాలమయూఖమాలికి న్
క్షాళితదోషపాళికి జగన్నుతశీలికిఁ దమ్మిచూలికిన్. 6

సీ. చంపకోత్పలమహాస్రగ్ధర సుస్వరమణిమాలిక స్రగ్గుణమనోజ్ఞ
మత్తకోకిలవాణి మానితవిచికిల స్తబకవర్ణవిభాగితహార
సరసేందువదన బంధురకాంతిసంయుక్త సరసిజనయన సుందరవరాంగి
నిత్యవిభూతిమానిని రుచిరోత్సాహ ప్రాద్యభేదాఖండపరమశక్తి
తే. యతినుతశ్లోకఛందోమయప్రకార, యాసముఖజనరతగణామితానుమోద
యైనవాగ్దేవి నాదుజిహ్వాగ్రమునను, నిలిచి సత్కావ్యగుంభన నెఱపుఁగాత. 7

చ. అనుదినముల్ మదిం జలన మానక మానక పూని దీనులన్
మనుచుచుఁ గార్యవేళల సమాపన మాపవముఖ్య లౌసురల్
దను వినుతింప మేలిడుచుఁ దానగు దానగుణాఢ్యుఁ డంచు నిం
పెనయఁగఁ గోరి మ్రొక్కెదుగు సేనిక సేనికి మాముసామికిన్. 8

ఉ. పాయనిభక్తితోడ మదిఁ బ్రస్తుతిసేసెద దీనరక్షకో
పాయుని యోగిమార్గనిరపాయుని సంచితరామకార్యస
హాయుని దివ్యకాయుని వరిష్ఠవిధేయుని శిక్షితోగ్రదై
తేయుని నప్రమేయుని సుధీజనగేయుని నాంజనేయునిన్. 9

క. వితతాగమశరణుండై, ప్రతిదినగూఢపదవిభాసితుఁడై ది
వ్యతరవిరాడ్విగ్రహుఁడై, ధృతిఁగేరు నజేయు వైనతేయున్ గొలుతున్. 10

క. తవిలి నవప్రభ లెసఁగఁగ, భువి గేరడుమిత్రజాతబుధగురుభాస్వ
త్కవిమాహేయకలానిధి, కువలయచక్రాంచకిలుఁ బ్రణుతింతున్. 11

సీ. గురుతరకౌండిన్యగోత్రవిఖ్యాతుండు బయ్యనామాత్యుఁడే భవ్యతాత
నిరతాన్నదానవర్ణితయశస్సాంద్రుండు తిమ్మనసచివుఁడే ధీరుతండ్రి
ఘనులు జగ్గనయు సింగనమంత్రియును నరసన్నయు నేమంత్రి యనుఁగుఁదమ్ము
లలరఁ దమ్మకవిరాజన్న జగ్గనయును సూరన యొగన్యసుతవరేణ్యు
తే. లోనర పేరమ్మ పాపమేఘునునిసమాజ, లతిసుకృతలక్ష్మి యేచతురరాణి
యట్టి శ్రీకూచిమంచివంశాబ్ధిచంద్రు, మజ్జనకు నలగంగనామాత్యుఁ దలఁతు. 12

క. శ్రీత నతివితరణతన నా, ... జనహితము లైనం గామాయణభా
రతము లొనర్చినజగద, ... క్షితిపాలుర నెంతున్. 13

ఉ. ఆరయ సంస్కృతోక్తిరచనాంచితకావ్యధురీణులై భువిన్
భూరియశంబుఁ గైకొనినపుణ్యుల నామది సన్నుతించెదన్
భారవికాళిదాసశివభద్రుల భోజనృపాలబాణులన్
జోరమయూరమాఘులను సుప్రతులౌ భవభూతిముఖ్యులన్. 14

చ. స్థిరమతి నన్నయాహ్వయునిఁ దిక్కన నెఱ్ఱన భీమనార్య భా
స్కరు నమరేశుఁ బోతకవిచంద్రుని సోముని శంభుదాసునిన్
నిరతముఁ బ్రస్తుతింతు నవని న్మహితాంధ్రకవిత్వవైభవ
స్ఫురణఁ బ్రసిద్ధులైనకవిముఖ్యుల భూప్రసరత్సమాఖ్యులన్. 15

క. సారము గలచో నలరుచు, నేరము గలచోటు మిగుల నిందింపక స
త్కారుణ్యంబునఁ గనుఁగొను, సూరికవీంద్రుల నుతింతు సురుచిరభక్తిన్. 16

ఉ. శంక యొకింతలేక కవిసంఘముఁ జూచి వృథా వివాదముల్
బింకముతోడఁ జేయుచును బెద్దఱమంచును బద్యమెల్లఁ గు
శ్శంకలు సేయుచున్ గవితసార మెఱుంగక సారసారకు
న్సంకెలు వేయుదుష్కవిగణంబు నెల్లఁ దృణీకరించెదన్. 17

వ. అని నిఖిలదేవతాప్రార్థనంబును, గురుచరణస్మరణంబును, పురాతన నూతన మహా
కవి వర్ణనంబును, కుకవి నిరాకరణంబును గావించి, మఱియు నిష్టదేవతాప్రార్థ
నంబు చేసెద. 18

సీ. చిన్నిచెన్నలి తేఁడు చెన్నొప్పు వసికకు వ్వాపసమించుపులితోలుపట్టుసాలు
చిలువలయొకిమీఁదుఁ బలుమానికపుఁదాళి వాలంపుఁజెలిగబ్బవారువంబు
గఱికిపూఁజు మెచ్చుగారాబుకొమరుండు వలిగొండకూఁతు యొప్పులపుటింతి
జేజేకుటుములెల్లఁ జేరి కొల్చెడుపంట్లునునూఁదండిగుబ్బలియునికిపట్టు
తే. నగుచుఁ జెలువొంద భువనంబు లనుదినంబు, రమణఁ బాలించునిన్ను నేఁ బ్రస్తుతింతు
బుధనుతవిలాస పీఠికాపురనివాస, కుముదహితకోటిసంకాశ కుక్కుటేశ. 19

సీ. బృందారకామందమందారవీతాఘబృందారవిందాత్మవందనీయ
పారీనవర్ణేందుకోటీరగౌరీవధూటీరతాదిత్యకోటితేజ
క్షోణీరథాంభోధితూణీరగంగాప్రవేణీరవామోదపాణిహరిణ
నీహారవాగ్భామినీహారహారానిలాహారివర్యాభవాహనార్వ
తే. శర్వసర్వజ్ఞదుర్వహాఖర్వగర్వ, సర్వపూర్వామరోదగ్రశార్వరీహర
సారసుకుమారసంతతోదారవీర, చారుతరకుక్కుటాకారజయసుధీర. 20

క. చిరతరముగ నానేర్చిన, కరణిన్ రచియించి నీకుఁ గావ్య మొసఁగెదన్
సరగునదోషములెల్లను, బరిహార మొనర్చి దయను బాలింపు శివా. 21

క. అని విన్నవించి కావ్యం, బొనరింపఁగఁ బూని మొదల నుద్యద్గతి దే

పున కీర్తి నగుపీఠాపురి, ఘనతర మగుమహిమ మెన్నఁ గాపాయి నొగిన్. 22

సీ. పావనియా క్షేత్రపరమపవిత్రంబు పురుహూతికాంబకుఁ బుట్టినిల్లు
యేలానదీజలావృతతటాకానీక మఖిలశక్తులకు విహారభూమి
తోఁటంపులనఁబాష్పోనిధతీరంబు నిర్మలగౌతమీనికటసీమ
నంతిమాసపేవ్వగుమిత్రస్థానంబు విభీమమంటపతలంబు

తే. సేతుకాశీప్రయాగాద్యశేషవస్తు, తీర్థరాజంబులను గూడఁ ద్రుంప్పఁ గాంచఁ
కుందోపాపనోదకశక్తి నలరు, పుణ్యస్థానంబు పీఠికాపురవరంబు. 23

సీ. చక్రవాళాహార్యజ ధతుల్యోన్నతప్రాకారపరిఖావిరాజితంబు
సాంద్రముక్తాసౌధచంద్రశాలానేకశృంగనిర్మితహర్మ్యబంధంబు
కరిసైంధవాందోళికాధేనుధనధాన్యపనదేవగృహసరోవర్ణితంబు
విమలచాతుర్వర్ణ్యవిద్వత్కవిశ్రేష్ఠనటనటామాత్యవిస్ఫారితంబు

తే. రాజమాహేంద్రవరదుర్గరాజ్యభూరి, భారసంభారభ్రాంతిభాసమాన
రావుమాధవనృపసుతరక్షితంబు, గోపురంబు పీఠికాపురవరంబు. 24

—— షష్ఠ్యంతములు. ——

క. ఏతత్పుర నేతకును ఘన, దాతకు గోపుప్రశోభితధామునకు భువన
త్రాతకు సకలాగమవి, జ్ఞాతకు సీతాపతేంద్రధామాత్ర కొగిన్. 25

క. ఖండితపరఖండనకరు, మండనకరచాపఖడ్గముహానియుక్త కా
ఖండేందుముణికుండలఘృణి, మండితఘణిరాజమానాంగునకున్. 26

క. కమలాధిపసఖునకు గృతి, కమలాననకు మునిస్తుతాంఘ్రికమలాననకు స
త్కమలధతూర్ణీరునకును, గమ శిరోరునకు సమధికమహావునకున్. 27

క. నారదవరపారదకర, శారదనీరదపాండ్రకరతుపారగిరిఘనకీ
తారాహితహీరాస్పృతి, ధారామిసితవిలాసదరహాసునకున్. 28

క. వృషవర్ధనునకుఁ గిన్నరి, వృషసఖునకు రిపుమదేభవిభ్రతముఖునకున్
వృషసేవితచరణునకును, వృషవాహనజనకునకును వృషవాహునకున్. 29

క. హరమణినిభకంధరునకు, హరిమదమథునకు నిశితహరబాణునకున్
హరవరకేయూరునకును, హరికోటిసమానకాంతిహరణాంగునకున్. 30

క. సంగరజయునకుఁ గుక్కుటి, లింగస్వామికి నఖిలగిరీలావిలస
ద్భృంగిరిటినటనరతునకు, గంగాజూటునకు దివిజగణసేవ్యునకున్. 31

వ. అనంతసాష్టాంగదండప్రణామంబులు సమర్పించి తత్కృపావిశేషంబున నర్ధింతో నార్వభౌమునకు నంకితంబుగా నారచియింపంబూనిన రుక్మిణీపరిణయంబను మహాకావ్యంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన. 32

ప్రథమాశ్వాసము.

కథాప్రారంభము.

క. అనుపమగుణుఁడగు సూతుఁడు, మునుకొని మును శౌనకాదిమునులకు వినయం
బున భాగవతపురాణము, ఘనశక్తిఁ బ్రవిస్తరంబుగా నెఱిఁగించెన్. 33

గీ. అవ్విధంబు పరీక్షిజ్జనాధపునకు, ఘనుఁడు శుకయోగివల్లభుఁడు గౌతుకంబు
సల్లవింపఁగ నెక్కి జేసెదయప్ప. కాన నెఱిఁగింపుఁడని రాజు గోరుటయును. 34

క. నెనరునఁ డాశుకుఁడు జగ, త్పావన మగుతత్కథావిధం బెఱిఁగింతున్
చేవగ నిక్కి వేడ్కగ మహిపల్లభ విను మటంచు నిట్లని పలికెన్. 35

సీ. శ్రీకాంచనాభ్యున్నతాకాశసన్నిభ ప్రాకారసౌధప్రభాకరంబు
గోపాలవనపాలగోపాలసీల త్రిభువనపాలగోత్రగోపురంబు
గంభీరహీరవిరాజితకుంభిగుంభ ముక్తాంబుగంభీరపరిఖావిభ్రాంతకంబు
లీలావనగోత్రధేనుశాలావకీర్ణ చంద్రశిలావళీకుడ్యమాలికంబు

తే. [illegible]సమసమసుమకోవ్యసనవసుని, [illegible]సంపత్తిక్రిత్తిసాహసనవసన
[illegible]మోహనమనోదకర్త్వనవిశదవి, సావితానంబు సుండినపురవరంబు. 36

మ. మహి నవ్వీడు చెలంగు నిందుమణిహర్మ్యశ్రేణికాంగనాచారువి
గ్రహవిద్యుత్కాంచనీనారదగవిభ్రాంతిస్వచేతో ముహు
స్మృహరుద్భాసితవారిసంత్రసితత్రాంభోదింగరుంగోహసం
గ్రహసోదంచితచాతక [illegible] మై [illegible] కాశోన్నతిన్. 37

ఉ. [illegible] తూర్యఘోషముల్
[illegible] వనసాగసముల్ ఘన [illegible] హంసముల్
[illegible] దాలుపన్ను [illegible] సింపడి [illegible]
[illegible] యనన్. 38

ఉ. అన్న [illegible] ఘుఁగుందనఘహర్మ్యశ్రేణులు [illegible] నాఁబాలికల్
పున్నమ [illegible] చంగుమునిఁ బోలునగఁ [illegible] యాటవేడుకం
జెన్నుగ నెన్నఁక ల్లెదుసుసేయుచు దీకొని తాఁక నుద్వహై
నెన్నఁ గళంకి యయ్యె శశి యింతులకుస్పురిబోట్లు [illegible]. 39

ఉ. ఆపురగోపురాగ్రసముదంచితకాంచనకుంభముల్ మహో
ద్దీపితలీలఁ [illegible] మెఱయుఁ గాంతి నందులసుందరీజనం
బే పలుసుం బయోధరము లీపగిదిం దము కంచు నిగ్గరం
బూపము చారువక్త్రులకు నోయ్యనఁ జూపఁగ నిల్పిరో యనన్. 40

గీ. వజ్రముక్తాప్రవాళ [illegible], వితతిచే నొప్పఁ బురపణ్యవీథి ఘనత
[illegible] కనములా [illegible]; కువలయ శ్రేణిచే నొప్పకొలనుపోల 41

చ. నగరివిశాలదేవభవనంబులపై విలసిల్లు నెల్లెడం
జిగిబిగికుందనంపుఁబనిచేసినరత్నపుఁగీలుబొమ్మ లా
గగనమునందు నుండి పురిఁ గల్గువిలాసముఁ జూడఁగోరి వ
న్నెగ నరుదెంచి సాయ కటు నిల్చినయచ్చరకన్నెలో యనన్. 42

ఉ. ఆనగరంబుత్రోవను దినాధిపుఁ డేఁగుచు దారి కడ్డమై
పూనికనున్నకోటఁ గని పోవఁగలేక యిరాలు మేనులం
దానటు దిడ్డు మాటి చనెఁ దథ్యము గాదని యంటిరేని యా
భానుని ద్వాదశాత్ముఁ డనిపల్కఁగఁ గారణమేమి నిచ్చలున్. 43

గీ. సరసులెల్లను బలుమారు సంస్తుతింపఁ, గువలయానంద మగుచు నకొల్కటమట్టుఁ
గమునలంకారవైఖరి గనులుకొనఁగ, పరిఖ దనరారు నెప్పుడు నప్పట్టణమున. 44

చ. పురి కరిబృంద మందముగఁ బున్నమచందురుఁ గాంచి తెల్లదా
మరవిరియంచుఁ దొండము సమందగతిం దివికెత్తఁ దత్సుధా
కరుఁడు ననేకరాహువులుగా మదినెంచి భయంబు మించి గు
స్తుబహుశాత్రిఁ గుందుచుఁ గృశత్వమునొందుఁ బదాఱుప్రక్కలై. 45

క. నాగరకరికర్ణోదిత, సాగరముఖమదకదంబసాంద్రఝురీసం
యోగంబువలన జలధికి, సాగరనామంబు గలిగె జగము లెఱుంగన్. 46

క. హరిణము లప్పురమునఁ గల, తురగంబులతోడఁ బోరి తుది నోడి మహా
త్వరితమునఁ బవనహిమకర, గిరిజేశుల శరణువొందె గేహాభీతిన్. 47

సీ. తపఁబాటుగాఁ బల్కఁ దలకొట్లఁబడియెఁ దా వేదవేదియౌ యంచు వేధ నెంచి
జగమెన్నఁ ద్రిదశవైశ్యకుఁ బుట్టెఁ దాఁ గులశ్రేష్ఠుఁడే యంచు వసిష్ఠు నెంచి
యనుజునిల్లాంద్రఁ గూడెను దాను సాధువర్తనుఁడె యంచును శుకజనకు నెంచి
ప్రకటింప సర్వభక్షకుఁడు తా నాచారవంతుఁడే యంచుఁ బావకుని నెంచి

తే. వేదతత్త్వజ్ఞు లత్యంతవిమలకులులు, సాధువర్తను లవిరళాచారయుతులు
నైనధాత్రీసురోత్తము లనుదినంబు, పూన్కిఁ జెన్నొందుచుందు రప్పట్టణమునందు.

చ. అపుడు బదాఱువ్రక్కలు నిరాలు దలంగులు నైరి చెల్లఁబో
తమకులకర్తలైనశశితామరసాప్తులటంచు వారలన్
విమలయశఃప్రతాపముల విస్తరిలంగ నొనర్తు రొక్కటన్
హిమకిరణార్కవంశ్యులయి హెచ్చినయప్పురిబాహుజోత్తముల్. 49

చ. ధన మెపుడుం బుధావలి కుదారత మీఱ నొసంగి రెంతయున్
ఘనుల న్బోలి యప్పురఁ బ్రకాశతఁ గాంచినవైశ్యకోటులన్
ధనదు లటంచు నెన్నక సదా ధనరక్షకుఁ డైనయక్షే
శుని ధనదుం డటంచును నరుల్ వచియించుట దోసమే కదా. 50

క. శూద్రులు గల దురుసుగుణాస, ముద్రలు సతతస్వధైర్యమోఘీకృతహే
మాద్రులు ఘోరరణాంగణ, రుద్రులనంబోలి మహితరుచి నవ్వీటన్. 51

సీ. తమగానములకు సంతసిలి పున్నాగముల్ ప్రస్ఫుటభోగసంభ్రమత నలరఁ
దమవిహారములకు గంతయు భూజనుల్ చొక్కి సుమనోవికాసవిస్ఫూర్తిఁ దనరఁ
దమముఖాంభోజగంధములకు సరసాళు లుప్పొంగి మదబుద్ధిఁ గప్పుకొనఁగఁ
దమమణినూపురధ్వనులకుఁ బరమహంసలు పోలి మానసాసక్తి నలుమఁ

తే. గేరి పగ మీఱి బలుతూపు లేటి నూటి, తూటి నడి నేయుశంబరవైరిఁ బాఱిఁ
గూరి వేసారి తముఁగోరి పేరువిటులు, రతులఁ దేలింతు రావారరమణులందు. 52

ఉ. తమ్ములు మొల్లలుం దొగలుఁదాసనముల్ విరిపొన్నలున్ శిరీ
షమ్ములు హల్లకంబులును జంపకదామము లిప్పమొగ్గలున్
సమ్మతి నమ్మఁ జూపి తమచారుతరాననయనద్యుతిప్రకా
శమ్మెఱిఁగింతు రంతయును జాణల కప్పురిఁ బుష్పలావికల్. 53

సీ. చెలిమిఁ గైకొనియెదఁ జెంద్లమ్ము చెలిచన్నుఁ గొనుమారుబేరముల్ కొసర కిపుడు
పొరవెడు నివురు సూపెద విద ముగ్ధయు మోమునఁ బలుగెంపులోలి నింపు
సుమశిలంబక్రీడ నమరింపుసఖి యన్న నది నీవి వదలింప కనువుగాద
యొల్లవేళ్ళ నుండుమల్లికల్ గా వేడ్క నసఁగ మూపురములోఁ గొనియని చెద

తే. ననుచుఁ దముఁజేరి కేగడునను పుకాంప్రఁ, గనుచు నెఱదంటపలుకులు వినుచు మదినిఁ
బెనుచుమదమున ననబమ్ముకొనుచు మనుచుఁ, బుష్పలావికలుందు రప్పురమునందు. 54

సీ. ఈమంజు కుచంబు లీచానయన నివి కొనఁగోర నొక్కింతిగొన బొనర్చు
నంటిఫలంబు గైకొంట నీయెడఁదగు నన నటకానిమ్ము వెనుకరమ్ము
నింతిమాకందంబు నిగ్గోరుట యనఁగఁ బలుకూఱు కేలికి నలరియుండు
మోవిపంటనుగంటిఁ గావించి చూతు నా యనఁ బండుఁ గని యిటు లాడనగునె

తే. యనుచు ఫలములఁగొనఁబూనినటులు నిటులు, మొనసి సరసోక్తులాడుచు నెనసి తియ్య
విటులఁగింపుగ మఱుమాట వెసనొసఁగుచుఁ, ఫలములమ్మెడిచెలులుందు రెలమినందు.

క. ఆనగరమేలుమేలుగ, మానితకీర్తిప్రతాపమహిమోన్నతిచేఁ
బూనికమీఱఁగ భీష్మక, భూనాయకుఁ డెపుడు సకలలోకజననుతుఁడై. 56

సీ. కువలయంబున కార్తిఁ గూర్పనియినుఁడు చక్రాళి నేఁచని యమరరాజు
గర్వహింసనమునఁ దనరనిరాముఁడు భోగినీసురతేచ్ఛఁ బోనివిజయుఁ
డతిరాజసమున మిన్నందనిశూరుఁడు గోత్రాహితుఁడుగాని గోవిభుండు
పరమహంసలఁ బోవఁ దఱుమనిఘనుఁడు నెవ్వడిభంగమొందనివాహినీశుఁ

తే. డనఁగఁ దేజఃకళాన్వపవినుతిశౌర్య, జనవిభవదానగాంభీర్యశాలి యగుచుఁ
బూని తనకీర్తి జగమెల్లఁ బొగడనెగడె, నన్నమీఱంగ భీష్మకావనిపరుండు. 57

సీ. **గుఱుతు దప్పనిభూరిగోత్రధర్మముఁ బూని** నిరుపమరాజశేఖరత నలరి
వినుతపాండురవర్ణమునఁ బ్రకాశత మీఱి బుధరక్షణోపాయబుద్ధిఁ జెలఁగి
వలనుమీఱ ననంతవాహినీయుక్తుఁడై భువనాభిరామవిభూతిఁ బొదలి
సంతతాహీనభూషణభూషితాంగుఁడై ప్రియసుమనోగణాభ్యుదయ మెలర్పఁ
తే. జారునృపకేతుమహితుఁడై స్మరవిరోధి, కరణి ధరణిఁ జెలంగు వేడ్క నలర శేష
జనమనోరథసంధానచతురుఁ డగుచు, వాసికెక్కె నయ్యానృపాగ్రేసరుండు. 58
సీ. తనచంద్రహాసనితాంతశైఖరిమిత్రశత్రుల కెల్ల సుఖాస్పదుఁ జేయఁ
దనమహాద్రవిణవిస్తారంబు బుధవీరవరులను నిత్యసవనులఁ జేయఁ
దనకమలాకరధామంబు హంసార్థితతుల మానసవిచింతనలఁ జేయఁ
దనదానధారావితతగోసమితి విప్రప్రాఘులఁ బూర్ణజీవనులఁ జేయ
తే. నుండునుద్దామభుజదండమండనప్ర, చండకోదండపాండిత్యఖండితోగ్ర
ఖండనోద్దండశౌండారిమండలేశ, మండలుం డామహీస్థలాఖండలుండు. 59
గీ. అతనిపూఁబోణి యొప్పు మత్తాలివేణి, సైకతశ్రోణి వికసితజలజపాణి
హేమకల్యాణి నిజనేత్రనిరసితైణి, సతతవితతగుణశ్రేణి సత్యవాణి. 60
వ. అలమహి జాహ్నవిం బోలు మహాపావని యంగనగాక యింతయుఁ
నిలుకడలేక పంకమున నిండుకయుండి విపుస్వరూపయై
కలుగుము వక్రపద్ధతులఁ గాంతునికిన్నముఁ బ్రొక్కి నిల్చుఁ దాఁ
గుల యగు టెట్టు లవ్వికచతోయమహాయమచారునేత్రకున్. 61
సీ. నిరతపాతివ్రత్యగరిమ నరుంధతి ననుపసంపద్వృద్ధ నధికన్య
నవిరళవాక్యవైభవమున భారతి నిష్కళంకనిరూఢ నింద్రరాణి
నధికశక్తిగౌరీ నవనీపభూతిని విపులసౌందర్యసారమున రతిని
బరమపావనలీల నం దదద్వాహిని నుదుత్తరశర్వాణీవిస్ఫురణ నుమను
తే బోలు నితరులు తుల యనఁ బొసఁగు టెట్లు, నుచు జనులెల్లఁ దనుసముదగ్రసరణిఁ
బ్రస్తుతులు సేయ నభినవప్రాభవమునఁ, జెలఁగు నప్పూర్ణతారేశలలితవదన. 62
తే. ఆసరోజాక్షి క్రమమున నధిపునలన, రుక్మియును రుక్మరథుఁడును రుక్మబాహు
రుక్మకేశులు రుక్మనేత్రుఁడు ననంగఁ, బరఁగుతన యుం ఏవురఁ బడసి మఱియు.
క. సిరుల జవరాలియంశము, లిరమై తనకుక్షియందు దీపింపఁగ భా
సురలీల నమరి యాహిమ, కరముఖి యాఱవది యైనగర్భముఁ దాల్చెన్. 64
క. నునుఁజెక్కులు దెలుపారం, జనుముక్కులు నలుపువాఱ సమమగుచు వళుల్
పెనుద్రొక్కులు వడిఁ దీఱం, గనుచొక్కులు మీఱ నంతఁ గంజేక్షణకున్. 65
తే. **కాంతగర్భాంతరంబునఁ గములు వేడ్క, నొయ్యనొయ్యనఁ బెరుగుచు నుంటఁ జేసి**
మధ్యమున కెప్పుడును జోక మట్టుమీఱఁ, బేదఱికమంతయును దీఱి పెంపుదనర. 66

తే. పుడమిచేడియ యాపువ్వుఁబోణిగర్భ, మునఁ బ్రవేశించుచున్నదో జననమొందఁ
దలఁచియున మన్ను రుచియంచుఁ దవిలి మెసఁగెఁ, గానిచో నింతికది యేమికారణంబు.

క. అడుగామడయ్యెఁ దోఁచెను, నడచునెడం దృణము మేరునగమై తోఁచెం
దోపరి పనిసేయునెడ న, ప్పడతికి గణుతింప గర్భభారము పేర్మిన్. 68

చ. తలఁపునఁ గోరికల్ మొలచెఁ దద్దయు దేహము వన్నె గుబ్బచ
న్నులు కడు నుబ్బె నారు సుమనోవనవీరుచిం జెలంగెఁ
బొక్కిలి మజ్జి విస్తరిల్లెఁ బలుగెంపులు సొంపుహసించు మోవియున్
నెలనెలఁ బాటె నప్పు డరవిందదళాయతచారునేత్రకున్. 69

క. అలినీలవేణి కిటునెల, నెల బారఁగఁ దొమ్మిదియును నిండి తగం బ్రొ
ద్దుల నెల మసలుటయును ని, క్కము మగునా కపుణ్యావాసంబున నంతన్. 70

క. కలశాబ్ధివీచిరుక్త్మి, బలసం గన్నట్లు మంచి ప్రొద్దున సొం
పలరఁగ నజ్జలజానన, కులదీపకుఁ డైనముద్దుఁ గొడుకుం గనియెన్. 71

తే. పుట్టినప్పుడె కలిచల్లి బొడ్డుగోసి, నడిజాకమార్చి తడియొత్తి పడిసిపైచి
మంత్రసానులు బాలికామణినిఁ బ్రేమ, దనరి మెత్తనిపొత్తుల నునిచి రొగిని. 72

క. పాలకవలిక్రియ నజ్జన, పాలకసదనంబు నొప్పెఁ బలుమఱు గోరం
జాలకమై విలసిల్లెడు, బాలకతనుశుభవిభావిభాసితమగుచున్. 73

ఉ. అప్పుడు మానవేంద్రుఁడు ఘనామితకోటి కభీష్టవస్తువుల్
కుప్పలుగాఁగ నిచ్చి కరిఘోటకహాటకచేలముల్ నయం
బొప్పఁగ బంధువర్గముల కున్నతలీల నొసంగి దీనులం
దప్పక సత్కృపం గని యథావిధిఁ దానములాడి వేడుకన్. 74

తే. పదిదినంబులు పురిటింటఁ బగలురేయుఁ, బదిలముగఁ గాపులిడి నరపాలుఁ డంత
పుణ్యదుచేయించెఁ దనతోఁడఁబుట్టుమనసెయ్యఁ, గారవ్యపతులు ధారుణీస్థలి నటంచు. 75

క. జనులెన్నఁ బదునొకొండవ, దినమున బుధనికరమెల్ల దీవన లొసఁగం
దనయునకుఁ గుందనయశు వే, డ్కను ముక్కంటి యనుచు నామకరణం బిడియెన్. 76

తే. నూనెఁ దలయంటి పసుపున మేనునలఁచి, చలువపన్నీటితోఁ గూర్చ జలకమార్చి
కజ్జలంబిడి ధూపముల్ కడునొసంగి, పాలుద్రావించి బాలు నుయ్యాల నునిచి. 77

క. జోజో ముగ్ధులగుమ్మా, జోజో కపురంపుగుమ్మ జోజో కొమ్మా
జోజో బంగరుబొమ్మా, జోజో రాలేనిసొమ్మ జోజో యనుచున్. 78

తే. జోలవాడంగ నిదురించి మేలుకాంచి, మేలుకాంచనకింకిణీజాలములు న
టించఁ బదములుఁ జేతులాడించుకొనుచుఁ, బోరుపెట్టిన నెత్తఁగి యాహార మొసఁగి.

ఉ. అత్తఱిఁ గ్రొత్తముత్తియపుహర్మ్యతలంబున నిల్పి బిత్తరుల్
పుత్తడికీలుబొమ్మలను బొంగరముల్ మణికందుకంబులుం

జిత్తవికాసమై మిగులఁ జెన్నగుపన్నిదొండపండులున్
మొత్తముగాఁగ నిందుముఖి ముందర నుంచి విలాసవైఖరిన్. 80

ఉ. అల్లదె చందమామ దివినంటి వెలుంగుచు నంటిపండులున్
బెల్లము వెన్న చక్కెరయు నెయ్యని పాలను జున్ను మీఁగడల్
గొల్లలు మీఱఁ బట్టుకొని కూరిమి నాడుకొనంగవచ్చె రం
జిల్లి చకోరనేత్ర యటఁ జేయక కన్గొనుమంచు వెండియున్. 81

ఆ. వెండిగిన్నెలోన వెన్నయు బువ్వయుఁ, బసిఁడిగిన్నెలోనఁ బాలనిడుక
చందమామ రావె జాబిల్లి రావె మా, పాపతోడ నాడ మాపుననుచు. 82

క. నెలబాలుఁ జూపి నునుగి, న్నెలఁ బాలును నెయ్యిపోసి నెలఁతుక లాని
న్నెలబాలకుఁ ద్రావించుచు, నెలమిం గ్రీడింపఁజేసి రింపారన్. 83

క. దాదులు వేనుపఁగ నిటు జగ, దాదుల కాది యగుమగువ యనివేయు సిరిం
బాదుకొని నృపతితిలకం, బాదుకొనఁ బెరుఁగుచుండె నంతగణంకన్ 84

ఉ. అంగదముల్ వెలుంగ మణిహారము చక్కన నర్తిలంగ మే
ల్బంగరురావిరేక నొసలన్ మసలంగఁ బదాంగదధ్వనుల్
పొంగి చెలంగ రంగులను బొమ్మగుపావడ సొంపెసంగఁగా
సంగడికన్నెలం దవిలి సారసలోచన క్రీడసేయుచున్. 85

సీ. మేల్జైనకెంబట్టుజాలె బిగ్గరఁజుట్టి తిరముగాఁ బసిఁడిబొంగరములాడు
గుఱియంటఁబరువిడ్డతటి యందియల్ పెల్లు మ్రోయంగ దాఁగుడుమూఁతలాడు
గరకంకణధ్వనుల్ ఘలుఘల్లుమని యింపు గావింప నచ్చనఁగాయలాడు
నిలువెల్ల జెమట సోనలఁ దొఁగి విలసిల్లఁ దొమ్మరి మానికపుఁగందుకములాడు
తే. దంతపుటెక్కరి యోమనగుంటలాడుఁ, బోలురాసిరవెన్నెలపోగులాడు
పేర్మిఁ జెలరేఁగి చిఱుతినబిల్లలాడు, వేడుకలు మీఱఁ బింపిసలాడు పుత్రియు. 86

సీ. బలుము త్తియంపుమేడలఁ గ్రీడసేయుచు నాఁటికనాఁటికి పసిఁడియుయ్యాల లూఁగుఁ
గమ్మపుప్పొడి మేనఁ గ్రుమ్మ లీలావనంబుల బరువంపువిరులు గోయు
బొమ్మపెండ్లిండ్లొనర్చుచును గుజ్జనఁగూటియాటల్ చెలికన్నియలకు నొసఁగు
సారంపుఁగెంపుపంజరములలోనిడి సుకుమారకీరశారికలఁ బెనుచుఁ
తే. దవిలి నిచ్చలు గౌరీవ్రతములు నోఁచు, నఘుమతి నింపులగుపాట లభ్యసించుఁ
జెలఁగి భూసురపురసువాసినులఁ గొలుచు, దాదగాదన్న పనియె పంతమునఁ జేయు.

క. బింబోష్ఠి లేఁత తనుగుప్రా, యంబున నీరీతిఁ గన్నియలఁ గూడి ప్రమో
దంబునఁ గ్రీడించుచుఁ జె, ల్వంబున వర్తింపఁ గొన్నివాసరములకున్. 88

సీ. నిద్దంపుబలుసోగ నెఱులు క్రొమ్ముడి కిందఁ దొమ్మోగంబునఁ దేట నేటుకొనియెఁ
గనుదోయి నటసిగ్గుఁ గలికిచూపులు మీఱి చెక్కులనిగనిగజిగి దనర్చెఁ

జెన్నొందనెఱచిన్నిదన్ను లుద్భవమయ్యె మోవి యొక్కించుక జేవుఱించె
నూనూఁగునూఁగారు నునుఁజాయదలమయ్యెఁ గటిచక్ర మించుక ఘనతనొందె
తే. నడల నొయ్యొయ్య యొయ్యారిపంబు గడలుకొనియె, ముద్దుజిలిబిలిపలుకులు మొలచె సొలపు
చిఱుతతెలివవ్వ లంతంతఁ జెలువు మెఱసె, రమణికి నవీనయౌవనారంభమునను. 89
క. సింగార ముప్పతిల్లఁగఁ, బొంగెడులేజవ్వనంబు పొడమిననపు డ
య్యంగజునిచేఁ జెలంగెడు, బంగరుకీల్బొమ్మ యనఁగ బాలిక యలరెన్. 90
ఉ. అంతటఁ జన్నుదోయి బటువై విలసిల్లె నితంబబింబ మ
త్యంతము విస్తరిల్లె మదనాంకురభావము లుప్పతిల్లె మో
మెంతయుఁ దేజరిల్లె సిరి లీనుచు వేనలి యుల్లసిల్లె న
క్కాంతకు నిండుజవ్వనము కన్నులపండువయై ఘటిల్లుటన్. 91
చ. నిలుకడఁ గన్నక్రొమ్మెఱుఁగు నింగిఁ దొలంగినచంద్రరేఖ యిం
పెసఁగఁ బల్కుపుష్పలత ప్రాణము లున్నపసిండిబొమ్మ చే
ష్టలుఁ గలుగుజ్జునూవి ఘనసౌరభ మబ్బినమానికం బనం
జెలుక కొల్కి యంత విలసిల్లె మనోహరయౌవనంబునన్. 92
ఉ. ఆనవమోహనాంగి యనయంబు నయం బెనయం బుధావళుల్
దానగుణాఢ్యుఁడై నతనతండ్రిసభం బ్రగమీఱ దేవకీ
సూనునిరూపయౌవనవచోబలవైభవముల్ గణింపఁ దాఁ
బూని పయోరుహాక్షుఁడె విభుండు తగం దనకంచు నెంచుచున్. 93
ఉ. ఎన్నఁడు చూతు సాహసదశేక్షణుముగ్గు మొగంబు శౌరి ద
న్నెన్నఁడు పెండ్లియాడుఁ జెలులెల్లను వేడుక నుల్లసిల్ల న
వ్వెన్నునిమస్తకంబున నవీనము లౌతెలిముత్తియంపుఁబ్రా
లెన్నఁడు నింతు వానియెద నెన్నఁడు గూర్కునసింతు నక్కటా. 94
క. తిమవారాశౌరికి ను, త్తమమతిఁ ద న్బెండ్లి సేయఁ దలఁతురొ లేదో
కమలజుని వ్రాఁత మఱి యే, క్రమమగునో నిర్ణయింపరా దింతైనన్. 95
తే. మోహనాకారుఁడును సదామోదమతియుఁ, జారుకారుణ్యతారుణ్యసంయుతుండు
భాసురైశ్వర్యఖనియునౌ ప్రాణవిభుఁడు, గలుగుటెల్లను జెలిపుణ్యఫలముగాదె. 96
చ. సరసవచోవిలాసనయచాతురిఁ దుల్యతనొంది యామినీ
కరముఖియున్ సదాహృదయకౌతుకహేతుకళావిదగ్ధుఁడౌ
పురుషుఁడు నెమ్మితోఁ గలసి భూరిసుఖానుభవాబ్ధిఁ దేలుటల్
చెఱకునఁ బండుపండుట పసిండికిఁ దావిఘటిల్లుటారయన్. 97
సీ. వామాక్షులకు పతింపగుఁ డైనయాలిలఁ బాటిల్లు ప్రియుఁడు తంగేటిజున్ను
మానినీమణులకు మదనకళాతంత్రకోవిదుం డగుపతి కొంగుపసిఁడి

పువ్వుఁబోణులకు జగత్పావితాకారుఁ డాపురుషుఁడు వెలలేనిభూషణంబు
అలివేణులకుఁ బూర్ణయౌవనుండై చెలంగెడుమనోహరుఁడు ముంగిటినిధాన
తే. మబ్జముఖులకు బహువైభవానురాగ, నిరతుఁ డగునాయకుఁడు చేతినిమ్మపండు
ఇన్నిగుణములు శౌరియం దెన్నఁబడియె, నతఁడు విభుఁడౌటకన్న భాగ్యంబుగలదె.
క. హాసోదారసరాసర, సరమధురాలాపసుధాసుధారాసిక్త
స్ఫురదమలతరమ్యమూర్తుల, పరమానందమున వినెడుభాగ్యం బెపుడో. 99
సీ. పీతాంబరాస్యేందుబింబ మీక్షింపక నయనోత్పలంబు లేక్రియఁ జెలంగు
హరికరాంబుజమహావిస్ఫురణ లక్షింపక కరమగు న్నతిము లేకరణిఁ బొదలు
శౌరివక్షఃకవాటమున రాయక కుచకనకకందుకము లేగతిని మెఱయు
దైత్యారివాగ్వ్యాప్తిధారలు సోఁకక శ్రవణకూపంబు లేకరణి మబ్బుఁ
తే. కృష్ణలావణ్యగంగాసరిత్తరంగ, మాలికాండోలికాకేళిఁ దేలి లీలఁ
దేజరిల్లక మానసరాజహంస, మేతెఱంగున సంతృప్తి నలరు. 100
ఉ. విందుము ముందు వీనుఁగిన విందుగఁ బొందుగనందు మంద నా
నందము నందముగ్ మెఱయు నవ్యవిలాసకళాసముద్రుఁ డై
సుందరమందహాసరుచి శోభి. వ్రేతలఁ గూడి యామునో
విందునిఁ జెంద ముగ్ జెలఁగు వేమఱు నేవ్రతంబు నోఁచెరో. 101
సీ. తనశిరంబున శౌరి తలఁబ్రాలు వోసిన మానికంబులచెంభు సరాళి నునుపుఁ
జెలఁగి కృష్ణుఁడు నన్నుఁ జేపట్టిన సుమాంగళ్యనకుఁ గేలెత్తి దండ మిడఁగ
హరి తనమ్రొగుపదాగ్రములఁ ద్రొక్కిన ఫణిహారునకుఁ బ్రదక్షిణము మొనర్తుఁ
బురుషోత్తముఁడు దనపొత్తునఁ గుడిచిన హరునకు నమ్రతోపహార మిడుదుఁ
తే. జక్రి దనుఁగూడి మంగళస్నాన మలమి, నాచరించినఁ బురనిశాటాహితునకుఁ
దనరనభిషేక మొనరంతునను మఁగెనుమ, పరిణయోత్సాహమున సుప్రసన్నఁ బంకజాక్షి.
చ. వెలఁదుకు నిత్తెఱం గెఱుఁగిఁ జెప్పినయప్పుడె గేలిసేయఁగాఁ
దలఁతురుగాని రాజు నెపుఁ దప్పక యిప్పని యొప్పమీఱఁగాఁ
దెలుపుడు చేసి యొయ్యన మదీయమనోరథసిద్ధిగా శుభం
బెలమిని సంఘటింపఁగ నికే చెలరేఁగి కృతోపకారలై. 103
క. అని యిత్తెఱఁగున హరిపైఁ, దనరఁగఁ జిత్తంబు నిల్పి తనలోఁ దానే
యనవరతముఁ జింతించుచు, వనజేక్షణ పరమయోగివైఖరిఁ జెలఁగెన్. 104
ఉ. ఆయెడ నొక్కనాఁడు సచివాప్తపురోహితరాహుతాదనీ
నాయకగేయకార్యరతనాటకచేటకచాటుకావ్యసం
గాయకగాయకావ్యసముదాయకళాకుశలాంతరంగతనో
పాయవిదుల్ భజింప నిరపాయనృపాయతి నైభవంబునన్. 105

సీ. అందమై శుభవిభామందమై వ్రతసుధీబృందమై లోచనానంద మగుచు
సారమై భూరివిస్తారమై మరకతద్వారమై యాచకాధార మగుచుఁ
బూతమై భువనవిఖ్యాతమై సజ్జనోపేతమై మధురసంగీత మగుచుఁ
దివ్యమై బహుతరద్రవ్యమై సతతసంభావ్యమై సుఘటసంసేవ్య మగుచు
తే. శంఖదంభోళిరాగవిస్ఫురణశాత, కుంభజృంభితవిద్రుమ స్తంభవితత
జంభజిన్మణిగుంభితాదంభజాల, జాలకం బైనయొకసభాస్థలమునందు. 106
క. నిండుఁగొలు వుండె దనుజ నధ, కుండెన మహాబ్జసాయకుండన సుగుణాం
కుండన నిశ్శంకుండనఁ, గుండినవిభుఁ డైనభీష్మకుం డినవిభుఁడై. 107
క. అతఁ డని నిల్లు కొలువై, హితులన్ బుధతతుల మతిమహితులన్ ధరణీ
పతులన్ బ్రీతిఁ గేసుపురో, హితులన్ సుతులన్ వినంగ నిట్లని పలికెన్. 108
చ. తవిలి మదీయపుత్త్రి యగుతామరసాయతనేత్త్ర రుక్మిణిం
బ్రవిమలతేజుఁ డైనసరపాలతనూజున కిచ్చి ధారుణీ
దివిజులు రాజులుం బొగడ దిక్కులఁ గీర్తి వెలుంగ భూరివై
భవమునఁ బెండ్లిసేయుటకు భావమునం దిపు డుత్సహించెదన్. 109
క. కులమును రూపము విద్యయుఁ, జెలివియు జవ్వనము నీతి స్ఫూర్తియున్ మతియుం
గలిమియు బలిమియుఁ జెలిమియుఁ, గలవరునకుఁ గన్య నొసఁగఁగావలె నెఱుఁగన్.
క. దానములలోనఁ గన్యా, దానము ఘనపుణ్య మని బుధప్రకరము లిం
పూని వచింతురు గావున, మానవతతి కిది సుకృతమార్గం బరయన్. 111
తే. తగినవరునకుఁ గన్యకాదాన మొసఁగి, పేర్మి నీరెడుతరములపితరులకును
హర్ష మొనరించియన్వయం బవిరళముగఁ, బావనము సేయుటుచితంబు ప్రాజ్ఞునకును.
క. పెద్దయు శుభకార్యంబులు, పెద్దలతో నూహచేసి పిదపన్ వారల్
దిద్దినరీతి నొనర్చుట, నుద్దామం బైనపద్ధతి మొదవుచు నుండున్. 113
క. హితకార్యం బతిసత్వర, గతిఁ జేయఁగవలయుఁ బూని ఘనులకు నెల్లన్
క్షితియం దనవద్యంబుగ, స్మృతు లెన్నంగద శుభస్యశీఘ్ర మ్మనుచున్. 114
క. కావున రుక్మిణికిం దగు, భూవరసుతు నాత్మ నరసి పొలుపొందఁగ మా
కావిధ మెఱిఁగింపుఁడు స, ద్భావంబున బుధులు హితులు బాంధవతతులున్. 115
చ. అనుటయుఁ జారుకార్యగతి యారసి యారసికాగ్రగణ్యుఁ డ
న్గొని మనుజేశ నీతనయకుం దగురాజకుమారు మాయఁ బో
లినసుకుమారు ధీరు నవిలీనబలాహవశూరు మాకుఁ దోఁ
చినపగిదిన్ వచించెదము చిత్తమునం గలరీతిఁ జేయుమా. 116
చ. కొనబగుమానభావితుని గోరును గన్నియ వన్నెమీఱఁ ద
జ్జననిఘనంబుఁ గోరు శ్రుతశాలిని గోరును దండ్రి చుట్టముల్

ఘనకులజాతుఁ గోరుదు రిలం బరులెల్లను సూపమిశ్రితో
దనము భుజింపఁ గోరుదురు తద్దయు శోభనకార్యవేళలన్. 117

క. అదిగావున మామాటలు, హృదయంబున కిష్ట మయ్యెనేనిఁ బ్రమోదం
బొదవ విను నీవు సతితో, భ్యుదయపరంపరలు చెందు ముర్వీనాథా. 118

చ. యదుకులవార్ధిచంద్రుఁడు దయాగుణసాంద్రుఁ డమందసుందరా
స్పదుఁ డమితప్రతాపుఁడు విశాలయశస్సహితుండు సంతత
త్రిదశగణార్చితుండు వసుదేవతనూజుఁడు కృష్ణుఁ డాతఁడే
మదిఁ బరికింప నీప్రియకుమారిక కాత్మవిభుండు గాఁ దగున్. 119

మ. వసుధాధీశ్వర యమ్మహాత్ముని ప్రభావం బెన్నఁ జిత్రంబు దా
వసుధాభారనివారణార్థముగ మున్ వందారులై భీరులై
వసుదేవాదులు ప్రస్తుతింపఁ గరుణావర్ధిష్ణుఁ డావిష్ణుఁ డీ
వసుదేవాత్మజుఁడై జనించె సుగుణవ్యాపారపారీణతన్. 120

క. నూతనలీలల నందని, కేతనమునఁ బెరుఁగుచుండి కృష్ణుఁడు కడిమిం
బూతన యనియెడునసురి న, చేతనఁ గావించె భువనచిత్రము గాఁగన్. 121

క. నికటమున దనుజమాయం, బ్రకటం బగుచుండు కొఱఁగి బాలభయుతుఁడై
శకటం బొకటి ముకుందుఁడు, వికటంబుగఁ గూలఁదన్నె విబుధులు పొగడన్. 122

సీ. మారుతాసురుఁ ద్రుంచె మద్దులఁ బెకలించెఁ గినిసి వత్సకుఁ జంపెఁ దునిమె బకుని
నఘదానవునిఁ గూల్చె నదరి కాళియు నొంచె దవశిఖి మ్రింగె గోత్రము ధరించె
శంఖచూడునిఁ ద్రెచ్చె సాధించె వృషదైత్యుఁ గేశి నణంచె ముగించె వ్యోముఁ
జాణూరుఁ జెగటార్చెఁ జక్కాడెఁ గంసునిఁ దవిలియొయ్యనఁ గాలయవనుఁ జిదిమె
తే. నలజరాసంధముఖ్య ఖలులఁ దఱిమె, ద్వారక యనంగ నొకరాజధాని నిలిపె
బాంధవులకెల్ల నిత్యశుభంబు లొసఁగె, మనుజమాత్రుండె దేవకీతనయుఁ డరయ. 123

చ. సకలబుధానుసారి యగుశౌరికిఁ గన్య నొసంగి భూమినా
యక శుభలీలలన్ వెలయు టందము డెందమునందు నీవు వే
ఱొకనృపసూతికిన్ వికసితోత్పలనేత్ర నొసంగఁ జూచుట
ల్పికటరసాల మొల్లక వరించి ముసిండిఫలంబుఁ గోరుటల్. 124

క. అని సభ్యు లాడుపలుకులు, తనచెవులకు ములుకు లగుచుఁ దగిలినఁ గోపం
బునఁ గటము లదర నందఱుఁ, గనుఁగొని యప్పు డనియె రుక్మి గర్వోద్ధతుఁడై. 125

చ. అవునవు మంచిపెద్దలె బళా నరపాలునిమోము నూరకే
చివుకుల కెందుఁ జొప్పడనిచేఁతలు వెట్టుచు గట్టిపట్టుగాఁ
జెవులకు ములుకులై వినఁగఁ జెల్లనిపల్కులు మాటిమాటికిం
దవిలి వచింపఁ జాఁగితిరి దబ్బర లింకను జాలు మానుఁడీ. 126

తే. మదిని మీ మాట పరమధర్మం బటంచు, నమ్మియుండినఁ గార్య మెంతయును శెపదె
పెద్ద లనియెడిగంపంత పేరె కాని, బుద్ధి ముదిమది దప్పినఁ గొద్దిగాదె. 127

ఉ. గొల్లలయింటఁ బాల్పెరుగుఁ గొల్లలుగా సతతంబుఁ ద్రావి మ
త్తిల్లి యరణ్యదేశములఁ ద్రిమ్మరుకోపులకాపరిన్ గడున్
బల్లిదుఁ డంచు నెన్నెదరు నవ్వెదువారి నెఱుంగ కియ్యెడం
బెల్లుగ గొల్లబోయనికి బింకము బంటుఁదనంబు గల్గునే. 128

చ. చివికినబండి ద్రొక్కుటయుఁ జెట్లు పెకల్చుట పాలసంగుదా
నవి భువిఁ గూలద్రోయుట వనంబునఁ బామును గొంగ నెద్దు వా
నుపమును గర్దభంబును విరోధు లటంచుఁ దలంచి చంపుటల్
శివశివ విక్రమంబు లని చెప్పఁగఁ జిత్రము పుట్టె నియ్యెడన్. 129

క. మంచిది మీపలు కిప్పుడు, పంచింపఁగ వలదు బాంధవమునకుఁ దగునే
క్రించుఁ డయి మేనమామం, ద్రుంచినఖలుఁ డెంతిబలయుతుం డై యున్నన్. 130

చ. సరిసరి మీ విచారము మిఁకఁజాలుఁ శిరీషసుమోపమానభా
సురసుకుమార యై సకలసూరిజనాభినుతోల్లసద్గుణా
కర యగురుక్మిణిం బసులకాపరి కియ్య మదిం దలంతురే
గురుతరరత్నహార మొకకోఁతి మెడం దవిలింపఁ జూతురే. 131

క. మీ కిష్టం బని పరచా, మీకనకగాత్రి నెట్లు మీఁదెఱుఁగక నేఁ
డాకతెగొల్ల కొసఁగుదురు, కాకి మెడం దొండపండు గట్టినభంగిన్. 132

చ. కటకట సర్వభూపసభకారణభూరిభుజాగ్రజాగ్రదు
త్కటపటుశింజినీనినదకార్ముకము క్ష్మతెరాహ్వాతారిరా
డ్భటపటలుండు భీష్మకనృపాలుఁ డనం బ్రశసి మీఱి యీతఁడే
కుటిలతనొంది గొల్లనికిఁ గూఁతు నొసంగిన నవ్వరే జనుల్. 133

క. మావాక్యము గొఱగా దని, తా వేఱొక టనుట పడుచుఁదన మిది యనుచున్
భావింపక దయఁ జూడుఁడు, వేవిధములఁ గేలు మొగిచి వేఁడెద మిమ్మున్. 134

తే. ఘనుల కెల్లను దమ డెందమునకు నిష్ట, మగు తెఱంగున నొనరింపఁదగును గార్య
'మాత్మబుద్ధిస్సుఖంచైవ' యనెడువచన, మరయ సిద్ధాంతపై నిశ్చయంబు గాదె. 135

క. శశిముఖి యగురుక్మిణి న, ప్పశుపాలున కొసఁగ నొల్లఁ బదివేలైనన్
మశకీకృతపరబలుఁ డగు, శిశుపాలున కిపుడు పెండ్లి సేయుదుఁ బ్రీతిన్. 136

ఉ. సంగరరంగరంగదరిసామజభీమజవప్రదీపితో
త్తుంగమృగేంద్రుఁ డంగభవతుల్యమనోహరమూర్తి భూమిభృ
త్పుంగవవర్ణనీయపరిపూర్ణగుణాకరుఁ డిందుచంద్రికా
భంగయశోన్వితుండు శిశుపాలుఁడు చూడ నృపాలమాత్రుఁడే. 137

తే. అనుచుఁ బెద్దల వదలించి యాదురుక్మి, మాట గాదన నపుడు భీష్మకన్నృపాలుఁ
డొనర నారాజునకుఁ గన్య నొసఁగఁదలఁచి, యవిరళామోదమానసుఁ డై చెలంగె.

క. అని శౌనకాదిమునులకు, ఘనుఁ డాసూతుండు దెలుపఁగ నని బరీక్షి
జ్జనపతికి శుకుఁడు చెప్పిన, విని యవ్వలికథయుఁ దెలియ వినఁగోరుటయున్. 139

మ. పురుహూతాబ్జభవాచ్యుతార్చితపదాంభోజాతశీతావనీ
ధరకన్యాకుచకుంభసంభృతిలసత్కస్తూరికాశాదమే
దరదోఽంతరహారిహీరశరగోదుగ్ధేందురత్నావళీ
శరదభ్రాభ్రధునీసితాక్షశరజ్జ్యోత్స్నాంశుగిరిగాత్రప్రభా. 140

క. కనకాభరుచిరశరా, సన కాకోదరవిభూష సనకాదిసదా
వనకారణగుహకరిముఖ, జనకానుతిచరిత దీనజనకార్యగతా. 141

తరలము. సమరభీషణ సత్యభాషణ సామసాహితభూషణా
సమదవారణ చర్మధారణ సంతతాగమకారణా
ప్రమథనాయక భద్రదాయక పద్మలోచనసాయకా
శమనశిక్షక సాధురక్షక శత్రుగర్వవిమోక్షకా. 142

మాలిని. సకలగుణకలాపా సర్వలోకప్రదీపా, సురుచిరతరరూపా శోషితాశేషపాపా
పరిహృతసుమచాపా భాసురోగ్రప్రతాపా, నిరుపమహరిరోపా నిత్యసత్యానులాపా.

గద్య. ఇది శ్రీమత్కుక్కుటేశ్వర వరప్రసాదలబ్ధ కవితాసామ్రాజ్య ధురంధర కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్ర బుధజనవిధేయ తిమ్మయనామధేయప్రణీతం బైన రుక్మిణీపరిణయం బనుశృంగారప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

శ్రీరుచిరతరసితాంగా
కారుణ్యమయాంతరంగ కలుషవిభంగా
పారావారనిషంగా
గోరాజోన్నతతురంగ కుక్కుటలింగా. 1

తే. అవధరింపుము మును శౌనకాదిమునుల, కనఘుఁ డాసూతుఁ డెఱింగించినట్లు వ్యాస
సుతుఁడు సుమహితకౌతుకోన్నతినిభరుల, కులనకన్యాలికథయును దెలుపఁదొడఁగె. 2

క. నరవర విను భీష్మకభూ, వరుఁ డాక్రియఁ బుత్రునకును వశుఁడై పుత్త్రీ
పరిణయకార్యారంభ, స్ఫురణం జైద్యేశ్వరుఁగి యొక్క పత్రికవేళన్. 3

ఉ. రమ్ము రయంబె కుండినపురమ్మునకున్ సచివాప్తబంధుబా
తమ్ముఁ గూడి నీ కవితథమ్ముగ నిచ్చట రుక్మిణిన్ వివా
హమ్మొనరింతు రాజనివహమ్ములు మెచ్చఁగ నంచు జాలువా
కమ్మ లిఖించి పంచెఁ గుతుకమ్మురన్ శిశుపాలుపాలికిన్. 4

ఉ. పంచినరేఖఁ గాంచి శిశుపాలుఁడు తద్దయు నుత్సహించి యు
త్క్యంచితకాంచనాంబరచయంబున దూతఁ గప్పి డి
ప్పించి సమస్తబాంధవులఁ బెద్దల సంగడికాండ్ర నెల్ల రా
వించి వివాహలేఖఁ జదివించిన వారలు సంభ్రమించుచున్. 5

తే. మంచిపనియయ్యె నిప్పుడు భీష్మకునితోడఁ, జుట్టఱికమబ్బె నెంతయు శుభమగుచు
నిందులకు సంశయింపంగ నేటి కింక, శోభనోద్యోగ మాచరించుట మతంబు. 6

చ. అదియునుఁగాక రుక్మిణియొయారము సారమయూరసారసన్
పదక భూసురేంద్రు లనవద్యగతిన్ నుతిసేతు రానవాం
బుదనికరోపమానకచఁ బోలరు పన్నగరాజకన్యలున్
సదమలసిద్ధసాధ్యసురచారణకన్యలు రాజకన్యలున్. 7

చ. అలికులవేణియుం బిసరుహాననముం నిడువాలుఁజూపులుం
జిలిబిలిపల్కులుం దళుకుఁజెక్కులు కెంజిగురాకుమోవియుం

గులుకుమిటారిగుబ్బలును గొప్పసిఱుంగులు లేఁతనవ్వులుం
గలయలరుక్మిణిం బొగడఁగాఁ దరమే పరమేష్ఠికేనియున్. 8

ఉ. సారము ముద్దుఁబల్కు ఘనసారము నిద్దపుమేనితావి కా
సారము నాభిరంధ్రము విసారము తేటమిటారిచూపు శ్రీ
కారము కర్ణయుగ్మము చోకారము నవ్వుమొగంబు పట్టుదా
కారము కొప్పు సన్మధువికారము మోవి వధూలలామకున్. 9

క. కనకంబే మెయివన్నియ, కనకంబే ముక్కు విమలకమలేక్షణకున్
ఘనమే జఘనము మేచక, ఘనమే చకచకల నలరు కచ మంగనకున్. 10

క. లికుచంబులుగద జవరా, లికుచంబులు తేంట్లు పైఁదలికచంబులు లే
మకరంబులు కెందమ్ములు, మకరంబులు జంఘ లాహిమకరాననకున్. 11

తే. మంద మానడ నెన్నడుమంద మాన, ఘంబు కుచపాళి కనకకుంభంబుడంబు
చందమామకుఁ దుల మోము చంద మామ, నోజతూపులు చూపులు రాజసుతకు 12

సీ. తరుణేందుబింబంబుఁ దచ్చంద్రికాతతి నదలించునాననహాసములను
దంతికుంభంబులఁ దద్గమనంబుల నపహసించునురోజయానములను
దర్పకాశుగములఁ దచ్చరాసనములఁ బూని యోడించుదృగ్భ్రూయుగములఁ
దామరపువ్వులఁ దద్బిసశ్రేణులఁ బరిభవించుకరాంఘ్రిబాహువులను

తే. శరధివీచులఁ దన్మహాసైకతముల, గరుముఁబొదలువళిత్రయికటితటములఁ
జంపకంబులఁ దన్మృదుసౌరభముల, మొనయునాసాంగవాసనలను వధూటి. 13

క. ఆకామిని నుద్వాహం, బై కామునిఁ గెల్చి చిరతరానందరసా
స్తోకగతిన్ వసియించుట, నాకాధికసౌఖ్యలీల నలరుట సుమ్మీ. 14

ఉ. మంచముకోటఁ జేసె యిడుమాడ్కిఁ దనంతనె తానె యిప్పు డా
పంచలనేత్రు నీఁదఁడఁచి సారయశుం డగుకుండినేశ్వరుం
డించితెలిఁ గాంచనమయం బగుశోభనలేఖ యంపి పి
ల్పించినయప్పు డేటికివలెన్ మతి జాగిఁక నంచు నెంచుచున్. 15

క. భృత్యులఁ దీర్పరులైనయ, మాత్యులఁ గన్గొని ప్రమోదమతి నఖిలజన
స్తుత్యముగ మంగళోచిత, కృత్యము లొనరింపుఁ డనినఁ గేరుచు వారున్. 16

క. పరిపరివిధముల నమరన, గరిగరమన్ మెఱయుపురి జగన్నుతగతి వా
విరి విరివిగ నలరఁగఁ జే, సిరి సిరి కిర వగుచుఁ గ్రొత్తచెలువు దలిర్పన్. 17

తే. శిల్పకకశాదలేపకచిత్రకార, రజకమాలికకుంభకారకకువింద
చర్మకారకముఖ్యుల సరగఁ బిలిచి, వలయు నయ్యైప్రయోజనంబులు ఘటించి. 18

క. దివ్యము లగుకల్యాణ, ద్రవ్యములుం గూర్చి సమ్మదంబున నిఁకఁ గ
ర్తవ్యం బెయ్యది యనుటయు, భవ్యమతిం బ్రోడ లైనబంధువు లెల్లన్. 19

గీ. నెమ్మి యగుపెండ్లిలగ్నంబు నిర్ణయించి, కమ్మ వ్రాయించి యాభీష్మకక్షితీశు
భటునితోఁ గూర్చి మతిమద్భటునినొకని, నొనరఁ గుండిననగరికిఁ బనుపుటయును.

క. ఆభటు లిరువురు బలజి, ద్వైభవుఁ డగుకుండినేంద్రు దర్శించి వెసన్
శోభనపత్త్రిక యొసఁగఁ జి, రాభినవానందమందహాసాననుఁ డై. 21

క. మణికల్యాణాంచితభూ, షణము లనేకంబుగా నొసంగి నృపాగ్రా
మణి కల్యాణాంచితభా, షణములఁ జేదీశభటుని సంతసపఱిచెన్. 22

ఉ. అంతట వాని వీడ్కొలిపి యాప్తులు బాంధవకోటులన్ మహీ
కాంతులఁ బిల్వఁబంచి శుభకారణవస్తువులెల్లఁ గూర్చి వీ
డంతయు వింతమీఱఁగ నయంబ యలంకృతి సేయుఁ డంచు న
త్యంతకుతూహలం బలర నాజ్ఞ యొసంగినఁ బౌరు లందఱున్. 23

ఉ. గోడలనెల్లఁ జిత్తరువు గూరిచి నిద్దపుఁజందమామరా
మేడ లలంకరించి జిగి మీఱఁగఁ బల్లవహల్లకంబులం
గూడినరత్నతోరణపుఁగోటు లమర్చి బహిర్విహారపుం
జాడల వీథివీథులను జల్లిరి సారపటీరనీరముల్. 24

క. నిగనిగజిగిఁ బొగడఁగఁ దగు, పగడపుఁగంబములు నించి పఱపుదలిర్పం
సొగసుగ ముత్తెపుఁబందిరు, లగణితముగ నిల్పి రప్పు డాకస మొరయన్. 25

ఉ. రంగుగ మేలిబంగరు మెఱుంగులరంగుల నంగనామణుల్
పొంగుచు రంగవల్లికలు ప్రోడతనంబుల వ్రాసి వాసి మీ
ఱంగ మృగీమదంబుఁ గపురంబును సాంకవమున్ మెదించి యు
త్తుంగకపోతపాలికల దోర మెఱుప్పఁగ మెత్తి రత్తఱిన్. 26

తే. పురములోపల రత్నగోపురములెల్లఁ, గిరణము మెఱయ నలంకృతి నెఱి నొనర్చి
భూరిశోభాసమేతప్రభూతశాత, కుంభకుంభంబు లామీఁదఁ గుదురుపఱిచి. 27

క. నగరులలోపలఁ గపురము, నగరులధూపములఁ బెట్టి యతిశయగతి న
న్నగరిపునగరికి సరియౌ, న్నఁగ నగణితలీలఁ జెలు వొనర్చిరి వరుసన్. 28

వ. అప్పు డప్పురవరంబు మరకతమణికృతవితతవిభావిభాసితోన్నతజాలకజాలకాంతర్ని
ష్క్రాంతాగరుధూపధూమశ్యామాభ్రభ్రమామితకామిత లీలాఖేలనలోలశాలానీల
కంఠానీకంబును, ప్రతినికేతనకేతననూతనవితానశతానర్ఘ్యమణినికాయకాయమాన
విరాజమానంబును, నవరత్నకీలితలాలితశోభాసమానభాసమానానూనమానవేశనివేశ
ద్వారాపారప్రమోదపూరణకారణతోరణావలంబబింబఫలశంకాంకురకరామలకమ
లరాగోపలచాపలభావభావన్మహోత్సుకశుకనికరంబును, ఘనఘనసారసారసారంగి
మదామోదకహిమోదక ధారావారాభిషిక్తసంసిక్తముక్తాఫలచూర్ణకీర్ణనిరర్గళ రాజ
మార్గంబును, సభూషణభువనాద్భుతకరాంచిత రుచిరతరవ్యాజరాజీవరాజోన్ముఖలనా

రంభ సంరంభ సమయసమర్యాదాకుంఠిత కపటకంఠీరవభైరవాకార విలోకనభీతభీత
మాతంగవ్రాతంబును, ధాళధళ్యప్రభాపూరహీరశిలాబద్ధస్నిగ్ధకుడ్యాంతర్నిహితమ
హిత ముకురనికురుంబబింబితాభ్యర్ణస్వర్ణస్తంభోజ్జృంభమాణమాణిక్యఖచిత పాంచా
లికాబాలికావదనేందుబింబచుంబనలాలస బాలిశయువజనశింజనాభిరామంబును, ప్ర
భూతశాతకుంభకుంభరంభాస్తంభశుంభద్బహిర్ద్వారప్రదేశంబును, రంగత్తురంగ
మదాగరుచందన చంద్రాకలంక సంకుమదాదికామోదశాద మేదురవేదికాంగణదేహళీ
మోహనంబును, సురుచిరదరీకుహరాంతః నిరంతరనిద్రాణ ఘోరతరేభాహితోత్థ
సన్నద్ధహేతుకకౌతుకప్రణాదితవిదితమురజదర్దురఝర్ఝరపటుపటహకాహళభూరిభేరీ
భాంకారనినదంబును, సువాసినీకృతమంగళగానానురూపతానమాన సంధానకగోపు
రోపరిపరిస్ఫుటత్కనకఘటాంతర్న్యస్తప్రశస్తలీలారవిందనిష్యందన్మరందపానా
నందితసుందరేందిందిరబృందామందమధురఝుంకారంబును, నిరతభరతకళాకౌశలప్ర
ణర్తితనర్తకీజనఘనస్వేదోదకాపనోదకమహోద్యాననానాసుగంధగంధిలసౌగంధిక
సారససౌరభ్యసరస సరసీతల శీతలమారుత చారుతరంబును, విలసితఫలకుసుమవిసరా
వసరనైవేద్య సద్యోఘృతయుత పూపసూపాన్నధూపదీప పాటీరపటీరాజస్ఫురద్రాజన
పూజనాలంకృతదేవతాయతనంబును, హాటకతాటంకకంకణకింకిణీవలయ తులాకో
టికోటీర హారకేయూర గళాభరణచారు కటకోర్మికాకాంచనకాంచీముఖనిఖిలవిభూ
షణాంబరమాల్యానులేపనప్రదీపిత సకల యువయువతీజనమనోహరంబును, బహు
విధపర్ణోల్లిఖిత చిత్రలీలాతిరస్కృత తిరస్కరిణీజాతజాతరూపనిర్మిత నిర్మలహర్మ్యశ్రే
భిత్తికానిచయంబును, మకర నికరాహీన మీన తిమిమీన ఢులీ కుళీర దుర్ధర దర్దురో
ద్రోరగాంభఃకుంభికుంభీర నీరాధార పరిఖావిహరమాణ మానసౌకఃకోకాద్యఖిల ఖగ
కుల కలకలరావానుకూలతాళ పరిమాణమానిత పూర్ణకుంభసంభారాతిమందయానా
నుకరచిరంటీమంజుమంజీరనినదంబును, పవనజవననిరాఘాట ఘోటకబంధురసింధు
రారోహణకోవిదకృపాణబాణబాణాసనాద్యనేకాయుధాభ్యాసవాసనాపరిప్రవీణ
గణీనకుమారవర్గంబును, చతురచతురాగమపారగోర్వీసురభాసురాశీర్వాదనాదవే
దనాదామోదకరంబునై త్రిదివంబునుంబోలె విబుధ[illegible]కనంబై వైకుంఠపు
రంబునుంబోలె ననవరతలక్ష్మీనివాసంబై కైలాసస్థానంబునుంబోలె సర్వమంగళాలం
కృతంబై సత్యలోకంబునుంబోలె నతులితశతానందంబై రసాతలంబునుంబోలె నవి
రళకంచుకిసమంచితంబై యొప్పె నంత. 29

క. ఇత్తెఱఁ గంప్రేయుఁ దనచెలి, కత్తె నెఱింగింప విని మొగంబున దైన్యం
బత్తుకొన నప్పుడు రుక్మిణి, చిత్తము దత్తఱము నొందఁ జడిముడిపడుచున్. 30

తే. కటకటా రుక్మి యన్యాపకర్ముఁ డిప్పుడు, చేదిభూనాథునకుఁ బెండ్లి సేతు ననుచుఁ
బూని యున్నాఁడు వాని కీబుద్ధి మాన్పి, తవిలి శౌరికిఁ గూర్పువా రెవరు గలరు.

క. వినయవిహీనుం డగుచును, దనయానతి మీఱి తిరుగుతనయానుమతిం
బని యొనరింపఁగ దొరఁకొనె, జనకుండును వేఁదు రగుచుఁ జంచలబుద్ధిన్. 32

చ. చెఱకున బండు లుద్భవము సేయక బుద్ధివిహీనుఁడై ఫలో
త్కరము ముసిండిచెట్టునకుఁ గల్గఁగఁజేయుచు నున్నకైవడిన్
హరిహర పాపజాతివిధ యానసమాలికిఁ గూర్చ నొల్ల కీ
పరమనికృష్టుఁడైనశిశుపాలున కేక్రియఁ గూర్పఁ జూచెనో. 33

చ. సరసగుణాభిపూర్ణుఁ డగుశౌరిపదాంబుజసేవ సేయఁగా
మరిమరి గోరుచిత్త మిఁకఁ మక్కువ నన్యులఁ జేరఁగోరునే
నిరతశుభాకరామరధునీపృథునీరవిరాజమూర్తికా
పరిచితరాజహంస మొకపట్టున పచ్చికపట్టుఁ జేరునే. 34

క. హైమవతి కిపుడు నాపై, ప్రేమ మదిం గలిగెనేని వెస నొనఁగూడున్
దామోదరసాంగత్యము, దామోదరసాభ్యుదయనిధానం బగుచున్. 35

సీ. కృష్ణమేఘ మురోజగిరిశృంగములమీఁద మెఱపు దీపింపఁగా మెలఁగు టెపుడు
మెలఁగి గంభీరవాగ్విలసితనిర్ఘోషములచేతఁ బలుమాఱుఁ జెలఁగు టెపుడు
చెలఁగి కృపారసోజ్జ్వలజలధారలు మరిమరి దఱచుగాఁ గురియు టెపుడు
కురిసి మనఃక్షేత్రగురుతరతాపాగ్ని యుడుగ నిర్భరలీలఁ దడుపు టెపుడు
తే. తడిసి సంతతసౌఖ్యప్రదంబు లగుచు, మెండుకొని కామసస్యముల్ పండు టెపుడు
నిష్ఫలమతి నూహయొనరింప నపుడుగాక, తొలఁగునే దైన్యమతియెల్ల దూరమగుచు.

ఉ. మారునిఁ గేరుచారుసుకుమారుని నందకుమారుని న్మనో
హారుని మానిమానసవిహారుని సన్మణిహారునిన్ రమా
ధారుని ఘోరశాత్రవవిదారుని శశ్వదుదారునిన్ సదా
చారుని భక్తరక్షణవిచారుని నేక్రియఁ జూడఁగల్గునో. 37

ఉ. ఎవ్వరి వేఁడుకొందు మది నెంతని మోహము నిల్పుకొందు నిం
కెవ్వరు పంకజాయతదళేక్షణుఁ దోడ్కొని తెచ్చి యాత్మలో
నెవ్వగ మాన్పఁ జాలుదురు నీలబలాహకవర్ణుఁ డెప్డు తా
నివ్వసుధేశ్వరాఘముల నెల్ల జయించి వరించు నన్ గృపన్. 38

సీ. వికసితవిశదారవిందబృందంబులు గిరిరాజసుత కొసంగినఫలంబు
కలితప్రభాపూరకర్పూరపారతుల్ శివవధూమణికి నిచ్చినఫలంబు
మధురతామోదితమధురసంబుల జగజ్జనని కర్పణ మొనర్చినఫలంబు
కమనీయకల్హారసుమదామములు చండికకుఁ గూర్చి యిడినని క్కపుఫలంబు
తే. కొదవఁ బొదవక యిపుడొనఁగూడెనేని, నందనందనుఁ డతులితానందుఁ డగుచు
ననుఁ గృపాదృష్టి నీక్షించి నగుచు మధుర, భాషణంబులచేఁ గరస్పర్శ సేయు. 39

క. హరినీలోపమనిభుఁ డగు, హరి నీలోపలనె తెచ్చి యవనిపులెల్లం
బరిభవ మొందఁగ నాకుం, బరితోష మొనర్చుపుణ్యపరుఁ డెవ్వఁడొకో. 40

క. అని కజ్జలజలధారలు, కనుఁగవ దొరఁగఁగ దురంతఘనతరచింతా
వినమితముఖి యగుకాంతా, జనరత్నముఁ గాంచి యొక్కసఖి యిట్లనియెన్ 41

క. ఘనుఁ డగుభీష్మకజనపరు, తనయవు సతతప్రకాశితనయవు సిరులం
దనరినదానవు మానస, మున నిటు వగ పేటికమ్మ ముద్దులగుమ్మా. 42

తే. ఆనతీవమ్మ యిప్పుడె నీయాన తీర్చ, బోణి కూరిమి మదిలోనఁ బూని వేగ
దానవారిని దెత్తు నీదానవారి, రాశినడుమను వెలయుద్వారకకు నరిగి. 43

ఉ. మేలు బలా బలానుజుఁడు మేటి సుమీ యబలా బలారియుం
జాలఁడు వానివైఖరులు సారమతి న్నుతిసేయ నట్టిగో
పాలకుమారుఁ గోరి శిశుపాలుని నొల్లక యున్నదాన విం
కేల మదిన్ విచార మిపు డీక్రియ చక్రి కెఱుంగఁ జేయుమా. 44

ఉ. ఓరమణీలలామ యిటు లూరక కోరికలూర సారకుం
జేరుకొనంగ నేమిటికిఁ బెక్కువిధంబుల నీకు వేఁడు కా
తీరున నాచరించెదము తెల్పుము నిక్కము మీఱ మేము నీ
వారము గామె యేమి పగవారమె వేఱె మఱొండు నేర్తుమే. 45

క. వల నగునీకోరిక మా, వల నగుఁ గల నైనఁ జింత వలవదు మదిలోఁ
గల దెఱిఁగింపవె ముద్దులు, చిలుకఁగ మాతోడఁ బలికి చిలుకలకొలికీ. 46

క. నవలా నెఱ వగునీయభి, నవలావణ్యంబు తెఱఁగు నలినాక్షునకుం
జెవిసోఁకినంతమాత్రనె, తవిలి వెసన్ రాకయున్నె తత్పరమతి యై. 47

తే. సతతసత్యవ్రతునిగుణాన్వితుని మతిమ, హితునివిహితునిమాపురోహితునిసుతునిఁ
బనుపఁగదవమ్మ సరగ నోపసిడి బొమ్మ, తడవొనర్పక యాజనార్దనునిఁ బిల్వ. 48

క. అనునెచ్చెలినునుఁబలుకులు, విని యచ్చెలి మదిఁ జెలంగి వెర వెఱుఁగఁగఁ ని
ప్పిసఘనవినయాన్విత ర, మ్మని తనదరి నునిచి మిగుల హర్షము వెలయన్. 49

ఉ. చంచలనేత్ర నీదునెఱజాణతనంబున మన్మనోరథం
బంచితవైఖరిన్ సఫలమై పెనుపొందుఁగదా గదాగ్రజుం
గాంచినయంత మంచిమణికాంచనదివ్యవిభూషణంబు లి
ప్పించెద నీకు నే నెలమిఁ బెట్టెఁడు పెట్టెడు నింపు మీఱఁగన్. 50

క. నీమహిమకు సరివోల్పఁగ, నీమహి మతి కలదె తెలుచు లేమిటి కిటు లో
రామరొ నీ విపు డనినధ, రామరు నిచ్చటికిఁ దెమ్ము హర్షం బెసఁగన్. 51

నావుడుఁ జెల్మికత్తె నృపనందనకుం దనకూర్మి చూపుచుం
భావనచిత్తుఁ డై నిగమపారగుఁ డై వెలుఁగొందు చున్నభూ 52

దేవకుమారుఁ జేరి సారిదిన్ మధురోక్తులఁ దత్ప్రకార మెం
తో వెరవొప్పఁగాఁ దెలిపి తోడ్కొని ముందరఁ దెచ్చి నిల్పినన్. 52

క. జగతీసురసుతు శశిమణి, జగతిం గూర్చుండఁ జేసి సవినయనివ్యశ్రీ
జగతిం బూజ లొసంగి త్రి, జగతీస్తుతసుందరాంగి చతురత ననియెన్. 53

చ. సరసిరుహాసనాన్వయనిశాకర నన్ గృప నాదరించి యి
త్తఱి నుపకార మొక్కటి యొదంచితలీల నొనర్చి లోకభా
సుర మగుకీర్తిఁ జెంది సరసుల్ నుతిసేయఁ జెలంగు మర్త్యుపై
నరయఁ బరోపకారవిమలాత్ములు గార బుధేంద్రు లెప్పుడున్. 54

తే. విను ధరామర హరికి విద్వేషి యగుచుఁ, బాపమతి రుక్మి నను శిశుపాలుఁ కెనెడు
పరమదౌర్భాగ్యునకు నేఁడు పరిణయంబొ,నర్పనూహించియున్నాఁడు దర్ప మెసఁగ.

క. ఈకుండినపతి శత్రుఁడు, గాకుండినవాఁడు వానిఁ గాదని హరియున్
రాకుండిన నిప్పుడతనికి, నీకుండినఁ గోర్కెలెల్ల నెట్లొనఁగూడున్. 56

ఉ. ఓవసుధాసుధాశనకులోత్తము చిత్త మహర్నిశంబులన్
బావని యైనకృష్ణపదపంకరుహద్వయిసేవఁ గోరుచుం
గేవలకౌతుకస్ఫురణఁ గేరుచు నున్నది యెన్నిభంగులన్
నీ వరుదెంచి యివ్విధము నేర్పున శౌరికి విన్నవింపవే. 57

క. భూసురనిరుపమగుణగణ, భాసురఘనరాజహంసపరిచితలీలా
వాసంబు గాక మానస, కాసారం బేప్రియం బ్రకాశత నొందున్. 58

చ. మెఱయుచు నీలవర్ణమున మీఱి నిరంతరచంద్రికాప్రభా
కరసముదంచితాంబరముఁ గప్పి గభీరతరప్రణాదభా
సురుఁ డగునట్టియాఘనుని సొంపుగఁ దోడ్కొని తెచ్చినప్పుడే
యిరవుగ భూరివృష్టిఁ గురియింతుఁ జుమీ ద్విజముఖ్య యర్మిలిన్. 59

క. సాక్షులు సుమిత్రామర, సాక్షులు నీకొసఁగుదాన నభిమతము కృపా
వీక్షణమునఁ గన్గొని నీ, వీక్షణమున ద్వారవతికి నేఁగుము విప్రా. 60

శా. నీకుం జెప్పెడిదేమి భూమిసుర యానీరేజపత్త్రాక్షుతో
నాకార్యంబు సమస్తముం దెలిపి యానందంబు గావించి య
స్తోకానేకపవాహవాహినులతోఁ దోడ్తెమ్ము పొమ్మంచుఁ దా
నేకాంతంబునఁ గొన్నిమాట లపుడే యేర్పాటుగాఁ దెల్పినన్. 61

క. విని బాడబకులతిలకుఁడు, ఘనతరపరితోషహృదయకమలుం డగుచున్
వనితామణిఁ గన్గొని యి, ట్లనియెన్ మృదువచనరచన లలరారంగన్. 62

క. లలనా సురుచిరతరలీ, లల నానృపుఁ దెత్తు నేయులాగునఁ దెలుపన్
వలెనా మదిఁ దలఁపఁగ నీ, వలె నాకిఁక నాప్తలైనవారలు గలరే, 63

క. అరుదెంచును శౌరి పవిభుఁ, డరుదెంచినఁ గాంచి మోదమందెదవు సుమీ
హరికరుఁ దలుముకరణిరెయి, హరికరులం దలుచు నెల్ల హరిణాంకముఖీ. 64

ఉ. మానిని యేవిచారమును మాని నిరంతరకౌతుకంబులో
నాని చెలంగుచుండుము జనార్దనుఁ డానరనాథయూథముల్
భూనుతవిక్రమం బలరఁ బోవఁగఁ దోలి నినున్ వరించు నం
చానలినాక్షికిం దెలిపి యానతిఁ గైకొని సాదరంబుగన్. 65

తే. రామకార్యంబు మదిఁ బూని రభసస్ఫూర్తి, దనర నరిగినయామరుత్తనయుపోల్కి
రామకార్యంబు మదిఁ బూని రభసస్ఫూర్తి, దనర నరిగెను భూమరుత్తనయుఁ డంత.

క. మనుజాధిపసుత యివ్విధి, మున దామోదరునిఁ బిల్వ భూసురవర్యుం
బనిచియును నప్పుఁజాలక, ఘనతరచింతాభరంబు గడలుకొనంగన్. 67

క. ఎద దిగులు గదిరి మిగులన్, వదనాంభోరుహము వంచి వదలనికోర్కుల్
గుదిగొన నునుఁజెక్కునఁ గే, ల్గదియించి విరించి నెంచి కళవళ మొదవన్. 68

తే. కనుఁగొనలనల్ల వెడలెడుకజ్జలంబు, కణము లొయ్యన లేఁజెక్కుఁగవకు జాఱ
వేఁడినిట్టూర్పుఁ దెమ్మెరల్ వృద్ధిమీఱ, నుసురుసురటంచుఁగృశియించుచున్నఁ జూచి.

ఉ. కంపిలిగుంపులై చెలిమికత్తియ లత్తఱి బిత్తరిల్ విమ
ర్శింపను గార్య మెద్దియును జేయఁగ నేరక చెంగటం బ్రవ
ర్తింపఁగఁ గొంతసేపునకుఁ దెల్వి వహించి నృపాలపుత్రి బ
ల్గెంపు మెఱుంగువాతెఱ చలింపఁగ వారలతోడ నిట్లనున్. 70

సీ. చెలులార భూసురశ్రేష్ఠుఁ డాద్వారక కేగిన నువవడిఁ జేరఁగలఁడు
చేరి యన్యులు ప్రవేశింపఁ జెల్లనిరాజశుద్ధాంత మేలీలఁ జొరఁగఁగలఁడు
చొచ్చి యచ్చట దివ్యశోభానిమాధిఁ గ్రీడించునచ్యుతు నెట్లు కాంచఁగలఁడు
కాంచి వంచనలేక గమనాథునకు నాతెఱఁగెల్ల నెబ్భంగిఁ దెలుపఁగలఁడు
తే. తెలుపఁగా విని విభుఁడు మదిం జెలంగి, యువ్విధంబున నన్వరియింపఁగోరుఁ
గోరి యేక్రియ నెగ్గించుకొనక వచ్చు, వచ్చి యేగతి నిమ్మహీవరులఁ గెలుచు. 71

చ. గెలుచుట దుస్తరంబు పరికింపఁగ నంబునసూతి యాగతిం
జలము వహించె నించుకయు శాంకరికిం గృపఁ గల్గదయ్యె ని
మ్ముల నొనరించుదేవగురుపూజలు నిర్మలదానధర్మముల్
ఫల మిడఁ జాలవయ్యె మదిఁ బాయదు మూర్తి యిఁకేమి సేయుదున్. 72

శా. రాజీవేక్షణుఁ డేఫుతో నిచటికిన్ రాకున్న గర్వాంధుఁడై
రాజశ్రేణులఁ గూడి చేదిపతి సంరంభంబుతోఁ జేరి వి
భ్రాజల్లీలల నన్వరించినపుడే ఫలితంబు చేకూరి యా
వ్యాజస్వాంతుఁడు రుక్మి యుబ్బుఁగద శౌరి యత్యంతసంతుష్టుఁడై. 73

తే. ఎన్నఁ డావెన్నుఁ డాదరం బెసఁగఁ జూచు, నెన్నఁ డీరుక్మిపంతంబులెల్ల నణఁగు.
ఖిన్నుఁడై చేదిజగతీశుఁ డెన్నఁ డులుకు, నిష్టభోగానుభవసిద్ధి యెన్నఁ డొదవు.
వ. అని పలికి కలికి తనమనంబున. 75

ఉ. చిక్కనిగుబ్బచన్ను లెదఁ జేర్చి కవుంగిట బిగ్గఁ గూర్చి లేఁ
జెక్కులు ముద్దొసంగి తమిచేఁ గళలంటినఁ బొంగి నెమ్మదిన్
జొక్కి సుధాధరంబు చవి చూపి గళధ్వను లుప్పతిల్లఁ బె
న్మక్కువ నవ్విభుం గలసి మారునికేళిఁ జెలంగు టెన్నఁడో. 76

క. ఎగ్గించుక నే నతనిన్, సిగ్గున డగ్గఱకయున్నఁ జెలువుఁడు తమిచే
దిగ్గునఁ గైకొని కౌఁగిట, బిగ్గరఁ గదియించి రతులఁ బెనఁచుట యెప్పుడో. 77

ఉ. నిచ్చలు విచ్చల న్వెడిని నిద్దపుటద్దపుగుంపుసొంపుగా
గ్రుచ్చినపచ్చమానికపుగోడలనీడలు గాంచి యిచ్చలన్
మచ్చుచు నచ్చము త్తియపుమేడల గొజ్జఁగిపువ్వు సెజ్జపై
మచ్చిక నచ్యుతుం గదిసి మన్మథలీలలఁ గేరు టెన్నఁడో. 78

క. అకటా శకటాసురహరుఁ, డొకటం బ్రకటానురాగ మొదవఁగఁ గాదు
ణ్యాకటాక్షంబునఁ గోరిక, వికటము గావింప కెపుడు వీక్షించునొకో. 79

తే. అనుచు మోహాతిరేకంబు పెనఁగొనంగ, నాత్మలోపల నూహించి యన్న సేయు
పనికిఁ గొంకించి మఱియు నిబ్బరపుటార్తి, మానసమునందు నంటి యామచ్చెకంటి.

ఉ. కట్టదుపట్టుపుట్టములు కాంచదు కాంచనకాంచికాదులన్
బెట్టదు కొప్పువిప్పుగను బెంచదు కొంచెపుటంచబోదలన్
ముట్టదు వీణెపాణులను ముద్దుఁజెలుల్ దరిఁ జేరఁ గేరి చే
పట్టదు పట్టెఁడన్న మొకపట్టున నైన భుజింప దింపుగన్. 81

క. పాడదు మృదుగానము తమి, నాడదు నెచ్చెలులఁ గూడి యార్తులఁ గృపతోఁ
జూడదు హృదయాంతరమున, వీడదు చింతాభరంబు వెలఁదుక యెపుడున్. 82

ఆ. కురులు తురుముదిద్ది విరులు నింపదు కుచ, గిరుల సురుఁగు గొన్నసరులు విప్ప
దలర జలకమాడ దద్దంబుఁ గన్గొని, తిలక మిడదు నిటలఫలకమునను. 83

తే. పసను బొంగారుబంగారుపల్లరమున, పసిఁడిసొన్నంబు లిడి దాది ప మ్మటన్న
మసలుచును జేరి యుసురని బిసరుహాక్షి, కసరి కసిగాటులుగ వెస మెసఁగి లేచు. 84

ఉ. చెంతలఁ జేరి యూడిగపుఁజేడియ లాకుమణుంగు లిచ్చినం
గాంత పరాకు మీఱ నవి గైకొని వేనలి నుంచు మంచిసే
మంతు లొసంగినం గుసుమమంజులగాత్రి విడెంబు సేయు నిం
కెంతని తెల్ప శక్యము నవేందునిభాస్యమనోవికారముల్. 85

మ. తలయూఁచుం గనుదోయి మూయుఁ దనలోఁ దా నవ్వుచుం బిల్వకే
పలుకుం జెక్కునఁ జెయ్యి సేర్చు సఖులం బ్రార్థించు నిట్టూర్పుగా
డ్పులు నించుం బయ లాలకించు విధిఁ దిట్టుం గట్టురాపట్టికిం
బలుచందంబుల మ్రొక్కుఁ జొక్కు హరిపై భావంబు రంజిల్లఁగన్. 86

సీ. కరిరాజయాన భాసురశీతకరమూర్తిశరవాతిపోతమై ఖురుల పలుకు
ముకురాభవదన హంసకీరశోకపికకీరనికరారవములకోపకుఁ దలంకు
ఘనశైవలనయన యానపానవగానకరనూనమాలికాప్రతతిఁ జెగడు
తరుణీలలామ నూపురజాలపటచేలహారినీలమణిభూషణాదు లిడదు

తే. కలికి ఘనసారహిమపూరగంధసార, సారసారంగనాభికాసాంకవాది
మేదురామోదశాదంబు మేనఁ బూని, యుండ నొల్లదు సంతాప మతిశయిల్ల. 87

తే. కుంగు జెంగును మానవాగమనలీల, ద్విజముఖంబునఁ దేటగాఁ దెలుపుటకును
దొంగు మొంగును విధు నెమ్మినోడఁ జూడఁ, దమిని బలుమాఱు నమ్మదదంతియాన.

తే. అలికిఁ జులుకిత మగుకరుణలికిఁ గులికి, ములికిగము లేయుమరునియంకిలికిఁ దొగలు
జెలికిఁ గలకంఠము హాళాహాళికిఁ గనరు, చిలుకుచిలుకలపలుకులు కులికి కలికి. 89

సీ. అందమా నీకు మిళిందమా శారికాబృందమా పున్నమచందమామ
పైరమా నీకు మయూరమా చంద్రికాసారమా శౌరికుమారమార
సంతమా నీకు వితాంతమా కీరశకుంతమా సూర్యిపనసంత మదిని
మేలమా నీకు మరాళిమా కోకిలజాలమా మందవాతూల మత్తియుఁ

తే. చేరి యారీతి నీతి రోఁ గోరి పోటి, దారి తొలంగి మెలంగుట తగవు గాదు
వాదురాఁ గద్దు మీకిట్టుల్ నద్దటంచు, నెంచుఁ జలియించుఁ గొంచు నమ్మించుబోఁడి.

సీ. జున్ననిసెమ్మోము దమ్మి నమ్మిగఁ గ్రమ్మి రెయిమ్మెతోఁ ద్రిమ్మరుతుమ్మెదలకుఁ
గమ్మనికపురంపుదిమ్ముఁ గందుమారమ్ముచిమ్మెడుకమ్మదెమ్మెరలకు
హుమ్మనిక్రమ్మర దొమ్మిఁ జిమ్మిలిరేఁగి నెమ్మదిఁ గూయుపికమ్ములకును
గుమ్మనివీణె లొక్కుమ్మడి మ్రోయ రాకొమ్మలు సేయుగానమ్ములకును

తే. దాలి మంతింతకును పీడి తూలి జాలి, బాలికామణి సోలి విరాలిఁ జేలి
మే లిడఁగఁ జాలి తనపాలియేలికైన, సూలి గారాపుటిల్లాలి నోలిఁ బొగడు. 91

తే. ఛత్రితంగునఁ దత్త్రము పైత్తి చిత్తి, పృత్తి పుణ్యపాత్తమునిమీఁద హత్తుకొల్పి
బత్తి దనరెడిబిత్తతి నత్తతిని మ్ప, దూత్తిరంబులఁ జెలికత్తె లొత్తి యనిరి. 92

క. మగువా హరి యింక నీసా, మ్మగు వానికి నీవుఁ బెండ్లి యగు నిటు పగపం
దగవా జగములు పొగడం, దగ వాసవవైభవమునఁ దనరుదు వెపుడున్. 93

తే. విందుమహిమాన్యుఁడైనగోవిందుమహిమ, గణనయిడఁజాలఁడటచుట్టుకైదువయును
దరముఁ గరమునఁ బూని పోఁడిమిఁ గరము, సుమరతిలముకురరిసుమాహ్వములనెల్ల 94

ఉ. ఇంతిరో యింతచింత మది నేటికి నేఁటికిఁ జూడు శౌరి చే
పెంతయు సంతసం బలర నెల్లజనుల్ వినుతింప మేదినీ
కాంతులఁ బాఱఁదోలి నినుఁ గైకొనుఁ బైకొని యోడి ఖిన్నులై
పంతము వీడి రుక్మి శిశుపాలజరాసుతు లిండ్లు దూఱఁగన్. 95

క. మోహావేశంబున నటు, లాహా యాహారి ముడిఁగి హాహా యనుచున్
నీహారకరముఖీఘన, సాహసవృత్తి న్మెలంగఁ జూడరె నీకున్. 96

చ. అలరెడురాజనందనుల నాత్మగతంబునఁ గోరి కేరి మున్
వలచినవారు లేరొ యిటువంటివి గంటిమె యెందునైన నీ
వలన బళా బళా తెలిసి వచ్చెను వింత లొకింత యిప్పు డో
కులుకుమిటారిచిత్తమునఁ గోపముఁ గల్గినఁ గ్గని మ్రొఁకన్. 97

క. చీటికిమాటికి నేటికి, సాటికిఁ బాటిలెడుతొడిసకియలపైఁ గో
పాటోపము చూపెదవు వ,ధూటీ యిటుదగునె యెంతదొరతనమైనన్. 98

ఉ. వంచనతోడ నూడిగపువారిజగంధులు చేరి సేవగా
వించఁ గణంగినం బరిభవించి సహించుము ముందు పొందుగాఁ
బెంచినరాజహంసశుకబృందములన్ బెదరించె దేటి కో
చంచలనేత్ర నీవలపుచందము తెంచఁగఁ జిత్ర మియ్యెడన్. 99

ఉ. మాన వహింప కిట్లు దగునా వనమానశరానలార్తి లో
నానఁగ మానరానితమి నాసగిధారిఁ దలంచి చెల్లఁబో
దీనగతిం గృశింప వెలఁదీ నగరే నగరి న్సతి న్సతిన్
మానినులెల్ల నెంచుకొనుమా నిను మాటికిఁ బల్కు నేటికిన్. 100

సీ. జలకంబు లాడనిచులుకఁదనం బేమి గంధంబు పూయనిచంద మేమి
తొడవులు తొడుగనియుడుగనిచల మేమి తిలకంబు దిద్దనికలఁక యేమి
ముకురంబుఁ జూడనివికలభావం బేమి విరిసరుల్ దాల్పనివరుస యేమి
పెన్నెఱుల్ దువ్వనివిన్నఁదనం బేమి యాహార మొల్లనియూహ యేమి
తే. రామ యీరీతి వర్తింపరాదు నీదు, కోర్కు లేడేఱు నందునికొడుకు వలపె
యేపుతోఁ జెలిని న్వరియించు నించు, కైన మదిలోన సంశయం బందవలదు. 101

చ. సొలయక కూడి వేడుకల శోభిలి జాబిలిగాలమేడలోఁ
దలుకుఁబసిండిజీనిపనితల్పముపై వసియించి నీవునుం
జెలువుఁడు సారసారకను జిత్రవిలాసములన్ మెలంగుచోఁ
దలఁతువొ లేదొ మ మ్మపుడు తామరసాక్షి నిజంబుఁ దెల్పుమా. 102

క. అని యనుఁగుఁజెలులు పలికిన, విని వనరుహనయన వినయవినమితముఖి యై
ఘనతరలజ్జాభరమునఁ, దనమది నూఱడిలి యుండె తమి నిగుడంగన్. 103

క. అంత వసంత మనంతల, తాంతనితాంతాళిపికశుకాదిశకుంతా
క్రాంతవనాంతరమై జగ, మంతయు సంతసిల నలరె నభినవలీలన్. 104

సీ. ఘనసారకేతకీవనసారవిందాదివనసారసౌరభ్యవాసితంబు
సురసాలతులితామితరసాలఫలలోలసరసాలపనశీలవరశుకంబు
సుమనోరసాస్వాదనమనోరథాత్యాశుగమనోరరీకృతభ్రమరకంబు
సుకరావయవచారుపికరావహృతపాంథనికరావలేపాత్తనిశ్చలంబు
తే. మదనకదనక్రియార్హ్యాత్తమప్రసూన, మంజరీమంజుమాధవీకుంజపుంజ
సంజనితరంజితాఖండకంజజాండ, మండలంబు వసంతాగమంబు దనర. 105

క. పెళపెళలాడెడుకారా, కులు జలజల డులిచి చింతకొమరు దలిర్పన్
మిలమిలలాడెడుకెంజివు, రులతోఁ బొలుపారె భూమిరుహనివహంబుల్. 106

చ. సుసగతిం జిగిర్చునవిశాలరసాలలతావితానముల్
మెఱసె వసంతుఁడాదరము మీఱ వసేందిరఁ బెండ్లి యాటకున్
సురుచిరలీలఁ జేరు ననుచున్ సమయాఖిలకావ్యదక్షుఁ డ
త్తఱి నలరింపఁ జేయు వితతం బగుకెంజిగిమేలుకట్లనన్. 107

తే. దట్టముగఁ బూచి శాల్మలీతరువు లమర, విరహిణుల నేఁచ వాహ్యాళివెడలఁదలఁచి
యలరఁ జేసినధాతురాగారుణితము, లగుమనోజునిమదపుటేనుఁగు లనంగ. 108

తే. వనరమామాధవోద్వాహవైభవమున, కింపుఁ దళుకొత్తఁ గ్రొత్తఁగా నేర్చి యుడిన
మేలితెలిముత్తియపుసేసఁబ్రా లనంగ, మొనసి యున్నట్టి జిగి మల్లెమొగ్గ లమర.

క. వన లెత్తినకింశుకములు, దనరెన్ మాధవుఁడు వలపు దళుకొత్తంగా
వనలక్ష్మికిఁ గానుక లి,చ్చిన నునుఁగెంజాయవట్టు చీర లనంగన్. 110

తే రమణఁ బున్నాగమహిళలు సుమకదంబ, లీలలఁ జెలంగఁ బొంగి యవ్వేళ యందుఁ
బుష్పవతు లయ్యె మిగులు నేపునఁ గుమారి, విటపపరిరంభవృత్తిచే వెలసె గణిక.

క. చిగురాకు మెక్కి మిక్కిలి, పొగరెక్కి రసాలసాలములపైఁ బికముల్
తగ నిక్కి నొక్కి పాంథుల, కగణితముగ గుండె జల్లురన వడిఁ గూసెన్. 112

క. ఎక్కడఁ జూచిన శారిక, లెక్కడఁ జూచినఁ బికంబు లెడ మింతయు లే
కెక్కడఁ జూచినఁ దుమ్మెద, లెక్కడఁ జూచినను కంబు లిలఁ జెలరేఁగెన్. 113

సీ. సుందరశుకరాజవందిబృందంబులు కలకంఠవరకంఠకాహళములు
వికచశిరీటప్రవిమలాతపత్రముల్ సహకారమంజరీచామరములు
లాలితాశ్వత్థపల్లవకేతనంబులు మత్తషట్పదగాయకోత్తములును
భవ్యప్రసవకుంజపటకుటీరంబులు సంఫుల్లచంపకస్వర్ణరథము
తే అతులతరకేతకీదళోగ్రాయుధములు, నలర బలయుతుఁడై మనోజావనీశుఁ
డేపుతోఁ బాంథవితతుల నేఁచఁ బూని, హర్ష మగురొత్త నప్పుడు వాహ్యాళి వెడలె.

సీ. ప్రకటపాలాశకోరకనఖక్షతయును గలరవాంచితరుతిగళరవయును
సముదమిళిందనిస్వానసీత్కారయు సవనీపతత్పుష్పహారమణియుఁ
గీరశారీరవకింకిణీనినదయు శుంభల్లతాపరిరంభణయును
బరభృతసందష్టపల్లవాధరయును గళదురుమకరందఘర్మకణయుఁ
తే. బరిమళానిలనిశ్వాసభాసురయును, వితతఘనసారచూర్ణభావితయు నగుచు
నలరి వనలక్ష్మి మాధవు నతులగతుఁ, గూడి క్రీడించె వేడుకతోడ నపుడు. 115

వ. మఱియునుం జాలుకు గంతురంగంబులం బఱపిన గొరగొరం బరువులిడుచాడ్పున ధరణీపరాగంబు నభంబున కెగయ విసవిసవిసరు సుడిగాడ్పులును, గాడ్పులనలనం జలించుచు బెడిదంపుటంప గుంపుసొంపున బెం పలరి జలజలరాలు కారాకుతండంబులును, గారాకుతండంబులెల్ల డుల్లిన పెల్లున మొల్లంబుగఁ గవచంబులు దొడిగి యుడుగని చలంబునఁ గయ్యానకుఁ గాలు ద్రవ్వుచు నిల్చిన బిరుదురాహుత్తుల పగిది నిగురుజొంపంబుల నలరుమహీరుహంబులును, మహీరుహాగ్రంబు లెక్కి వెక్కసంబుగఁ గెంజివురులు మెక్కి చొక్కి పొగరెక్కి నిక్కి చిక్కక యొక్కుమ్మడిం బరుల వెన్నాడి నిలు నిలు పోకు పోకు మని తాఁకం గూఁక లిడు వీరభటుల యటుల కో యని కూయుపికనికరంబులును, పికనికరంబులకుఁ దోడుగఁ గూడి ధీరులగుపజీరుల బిరుదులు పొగడు వందిబృందంబుల చందంబున నందంబుగఁ బల్కు శుకంబులును, శుకముఖోపమానముకుళాభిరామంబులై భీమంబుగ నెదిరి పిఱుతివియక కఱకుటడిదంబులు వెఱికి యుఱికి నఱకులాడి యచ్చంపుపచ్చిగాయంబులతో న[illegible] శూరులతీరునం గెరు పలాశంబులును, బలాశభూతభేతాళనిచయంబులకుఁ బ్రియంబులగు మాంసఖండంబుల లాగునఁ బ్రోగులై రాలు శాల్మలీకుసుమంబులును, కుసుమరసపానోన్మాదంబున మోదంబున మీఁదికి నురవడి నెగయుచు మరునిమౌర్వీనాదంబులవిధంబున ఝుంకారంబులు సేయు మధుకరంబులును, మధుకరంబు లాస్వాదం బొనరించుతఱిం గ్రిందికిం జింది రక్తప్రవాహంబులపోలికం జాలువాఱు పూఁదేనెటేఱులును, దేనెటేఱులయొరపు మకరందధారలం బదనెక్కి మస్తిష్కపంకంబుల పొంకంబున నొప్పు పుప్పొడికుప్పలును, మెఱుఁగుటరిగల గరిమ వెలుంగు గురువింద విరిగుత్తులును, గేతనంబులరీతిఁ బొదలు చంద్రదళపల్లవంబులును, వాఁడిబల్లెంబుల పోఁడిమిం జెన్నారు గేతకీదళంబులును, దంతపంక్తులీలం గ్రాలు మల్లికాప్రసవంబులును, విమలాతపత్రమౌక్తికంబులభాతి దుల్లు శిరీషకుసుమంబులును, చామరంబులకైవడిం బడు రసాల మంజరులును, నాసలమాడ్కిం దెగి జాఱు చంపకంబులును, మస్తకస్తోమంబుల వడువున నెడతెగక పుడమిం బడు కపిత్థంబులును, మొండెంబులతెఱంగునం బొరలాడు పనసఫలంబులుం గల్గి ఘోరరణరంగంబు నధిగమించుచు, వేశవాటియుంబోలె నపరిమిత పల్లవసల్లలితంబై, త్రిదివంబునుంబోలె నమితసుమనోభిరాజితంబై, తూణీరంబునుంబోలె

సాంద్రశిలీముఖోపేతంబై, వితరణి నృపసభాభవనంబునుంబోలె ద్విజగణపరివృతం
బై, సరోవరంబునుంబోలెఁ గువలయామోదకరంబు నై యొప్పె నప్పుడు. 116

తే. రుక్మిణీకన్యమదిని నిరూఢమైన, విరహతాపభరంబున వేఁగి వేఁగి
యోర్వఁజాలక కృశియించుచుండి యొండు, దెఱఁగు భావింపనేరక దిగులు పూని

ఉ. పట్టెలఁ జేతులానుకొని పానుపు మెల్లనె డిగ్గి పాదుకల్
మెట్టక చేలచెంగు దగ మేలుముసుంగిడి కీరశారికల్
చుట్టును రాఁగఁ బోఁ దలఁచుచుం జెలికత్తియలన్ మొఱంగి యి
ట్టట్టును వ్రేఁకల్ గనుచు హా యనుచున్ వలపూనిఁ దిట్టుచున్. 118

ఉ. వేసవి జాఱ నూనశరవేదన మీఱ శ్రమాంబుబిందువుల్
మేనను జాలువాఱ మఱి మిక్కిలి గోరిక లూరఁ జేరి తేం
ట్లానవపద్మగంధమున కర్మిలిఁ జేర మరాళయానయై
కానునఁ జేయి పూని తమకంబునఁ బాదయుగంబు దొట్రిలన్. 119

చ. అనిమిషరాజనీలలలితాలకతాళకపువ్వుదోఁటకుం
జని నునుపోఁకబోదియలచాయలక ప్రపుదిన్నెలన్ వినూ
తనలవలీలతావలులతావులపూఁబొదరిండ్లలోన నిం
పెనయఁగఁ గొంతసేపు మది కేమియుఁ దోఁచక సంచరించుచున్. 120

సీ. అడుగుఁ గప్పుపచ్చడి చుఱుక్కున నాట గండుఁగోయిలరొద గుండె లదర
మోముఁదమ్మిని జేఁటిమూఁక జుమ్మున మూఁగఁ గమ్మలఁ గపురంబు గప్పుకొనఁగ
నుదుగనిబంటుగాడ్పు వడిఁ నెమ్మెయి గంద చిలుకపల్కులు బెట్టు దెవులుపఱుప
మరునితూపులమాడ్కి విరులు పైపై రాల విలసితమోదముల్ వెగటుచూపఁ

తే. దగిలి యచ్చోట నిలునంగఁ దరముగాక, బెగడి దిగులున వేవేగ మగిడి చెలులఁ
దెగడిపచ్చివఘల మిటుల్ సెగడె నంచుఁ, జంచలించుచు నృపతనూజాత యపుడు.

తే. చెలున చెంగల్వకొలఁకులకెలన పలపు, గుబ్బుకుపూఁదేనెసోనలు చిలుకుచున్న
తలిరుజొంపంపులేమావితరులనడుమ, మేలికపురంపుఁదిన్నెపై మేనుసేర్చి. 122

ఆ. ఏమిసేయుదాన నిఁకఁ జలిఁగునక పిక, ప్రతతి గూయఁదొణఁగె రామరామ
మరుని చేతివిలుఁ హరహర ఘనమయ్యె, శ్వాసమఁ జేఁదదొణఁగెఁ జక్రధరుఁడ.

క. అలికీరశారికాదులు, చెలిమి యొకింతైన మదిని జేర్పక యకటా
చెలఁగి గొదసేయఁదొణఁగెను, బలుమఱు నిపు డంచుఁ దెగడి పలికెన్ దానిన్.

క. చలమా నీ కిటు మధుకర, కులమా వలమానకీరకోకిలశారీ
బలమా తలమా మలయా, నిలమా మము నేఁచుటేమి నీకున్ ఫలమా. 125

క. పదమానవీక ధృతిసం, పద మానుపఁ దలఁచి నీదుపద మాపదకా
స్పద మౌనటుపొడెదు ష, ట్పదమా పదమా సువర్ణపదమార్గమునన్. 126

శా. తాపోద్రేక మొనర్పకున్న నిజవిద్యాభంగమా భృంగమా
కోపాటోపముఁ జూపి యేఁచెదవు నీకు౯ వైరమా కీరమా
పాపం బెన్నక సాధుకోటి నలయింపం గోరికా శారికా
కాపట్యం బిఁక మాను మన్యభృతమా కాదంబసంఘాతమా. 127

తే. అనుచుఁ దనచుట్టుఁ గ్రమ్మి గయ్యాళితనము, లలరఁ జెలరేఁగి కడుహాహాహాళి యొనర్చు
చెఱకువిలుకానిబలములఁ దఱిమిపలికి, కలికి మదిలోన వగల నాక్రాంత యగుచు.

చ. ఉసు రసు రంచు వేసరిలు నూరుపుగాడ్పుల నించు నూరకే
కసరుకొను౯ దిశల్ వెదకుఁ గన్గవమూయు విధిం దలంచు సా
రసదళనేత్రు నెన్నఁడు తిరంబుగఁ గాంచెద నంచు నెంచు వె
క్కస మగుమన్మథానలశిఖావిసరంబులఁ గ్రాఁగి లోఁగుచు౯. 1:9

తే. మఱియు గుఱిలేనివిరహార్తిఁ బొరలుచుండి, యంబురుహపత్త్రనేత్రు డెందంబునందు
సకలసంతాపశాంతిహేతుక మటంచు, హరిపదధ్యానలాలస యగుచుఁ బలికె. 130

ఉ. గోపవధూకుచప్రచురకుంకుమసంకుమదాదికాధికో
ద్దీపితముల్ నవీనతరదీధితిజాలవిశాలసత్ప్రసం
స్థాపితహేమనూపురవితానరఝుణంఝుణరాగశోభన
ప్రాపకముల్ ముకుందమృదుపాదసరోరుహముల్ దలంచెద౯. 131

చ. అరుదుగ రాధికాకిసలయాధరఁ గూడి కళిందనందనీ
పరిసరమంజుకుంజగృహభాసురపల్లవతల్పకల్పిత
స్మరసరసక్రియావిహితచాతురిఁ గేరెడుపల్లవీమనో
హరునివిలాసవైఖరు లహర్నిశము౯ బ్రణుతింతు వేడుక౯. 132

సీ. నవమోహనాకారు నతజనమందారు తరలముక్తాహారు దురితదూరు
సౌవర్ణమయవాసుఁ జంద్రికానిభహాసుఁ గరుణారసోల్లాసు ఘనవిలాసు
ముఖకాంతివిజితేందు మునిమనోబ్జమిళిందు సూరిజనానందు సుగుణబృందు
వికచసారసనేత్రు సకలలోకపవిత్రు సతతసజ్జనమిత్రు నుతచరిత్రు

తే. నరితమోహంసుఁ గేకిపింఛావతంసు, హరిమణిశ్యాము వనమాలికాభిరాము
నసురకులభంగు గోపకన్యాభుజంగు, మహితబృందావననిశాంతు మదిఁ దలంతు.

మ. తరుకుంబంగరుబొంగరా లనుచు నాత్మం బొంగి కెంగేలలేఁ
గులుకుంబ్రాయపుగొల్లగుబ్బెతలచన్గుబ్బల్ బిగంబట్టి కెం
దలిరుంగైదువుజోదుకేళికిఁ బ్రయత్నం బింపుతోఁ జేయుచుం
బలుచందంబులఁ గేరుచెల్వుని మది౯ భావింతు నత్యంతము౯ 134

క. కుందనపుటందె లడుగుల, నందంబుగ ఘల్లుఘల్లు రని మ్రోయఁగ నడు౯
నందయశోదలముందరఁ, జిందులు ద్రొక్కెడుమహాత్ముచెలువు నుతింతు౯. 135

చ. తన కెన యైనబాలకులఁ దార్చక యెల్లను గొల్లయిండ్లకుం
జని పెనువెన్నముద్దలు మెసంగుచుఁ జొంగుచు జున్ను మీఁగడల్
దినుచు విశుద్ధదుగ్ధపరిదిగ్ధకళేబరుఁ డై వెలుంగువె
న్నుని నవమోహనాకృతి మనోరథసిద్ధి యొనర్పఁ గావుతన్. 136

ఉ. వల్లవపల్లవాధరలవారితమోహనిబద్ధబుద్ధిఁ ద
న్వల్లభుఁ గాఁగఁ గోరుచు భవానికిఁ బూజ లొసంగి నీటిలోఁ
బెల్లుగఁ జల్లులాడ దరిఁ బెట్టినవల్వలు ముచ్చిలించి సి
గ్గెల్లను గొల్లలాడినరతీశగురున్ మదిఁ బాదుకొల్పెదన్. 137

క. బుద్ధు లెఱుంగక తిరిగెడు, గద్దరి యని తల్లి ఱోలఁ గట్టినఁ గినుకన్
మద్దులఁ దద్దయుఁ గూల్చిన, ముద్దులగోపాలబాలమూర్తిఁ దలంతున్. 138

చ. పదముల నందియల్ మొరయ బల్జిగి బంగరురావిరేక నె
న్నుదుట నటింప మేలిమొలనూలున గంటలు గల్లనంగ నం
గదములు రత్నహారములు కంకణముల్ మణికుండలంబులున్
బొదలఁగ గొల్లగీములను బూని చరించువిభున్ భజించెదన్. 139

తే. అని తలఁచుచుండె నని సూతుఁ డఖిలమౌనులకు నెఱింగించినట్టు లాశుకుఁడు భరత
కులవరేణ్యున కెఱిఁగింప నెలమి నలరి, యవలికథ యెల్ల వినఁగోరి యడుగుటయును.

చ. దురితలతాలవిత్ర శశితోయజమిత్ర కృశానునేత్ర సుం
దరతరగాత్ర సంతతబుధస్తుతిపాత్ర తుషారభూమిభృ
ద్వరతనయాకళత్ర నిజదాసజనావనసూత్ర యక్షకి
న్నరనరసిద్ధసాధ్యసురవందితచిత్రచరిత్రవైభవా. 141

పంచచామరము. హరా ధరామరాదరా మురాసురాహితస్ఫుర
చ్చరా పరాత్పరా ధరాత్మజామనోహరా పరా
బరాంబరా కిరాతరూపభాసురా సురాసురా
కరాజిరా మరాళరాజకాంతికాంతవిగ్రహా. 142

మాలిని. స్ఫురదనుజవిభంగా భూషితోద్యద్భుజంగా
సురుచిరధవళాంగా సూరిచేతోబ్జభృంగా
కరకమలకురంగా కాంతగంగోత్తమాంగా
తరణిశశిరథాంగా దైవవేశ్యాభుజంగా. 143

గద్య. ఇది శ్రీమత్కుక్కుటేశ్వర వరప్రసాదలబ్ధ కవితాసామ్రాజ్య ధురంధర కౌండిన్యసగోత్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్ర బుధజనవిధేయ తిమ్మన నామధేయప్రణీతం బైన రుక్మిణీపరిణయం బను శృంగారప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.

శ్రీనగరాజకుమారీ
మానసకాసారవిహారమాణమరాళా
మానితశౌర్యాంధకర
క్షోనాయకమదవిభంగ కుక్కుటలింగా. 1

వ. అవధరింపుము సూతుం డమ్మునిశ్రేష్ఠుల కెఱింగించినవిధంబున శుకుండు పరీక్షిన్న
రేంద్రున కవ్వలికథ నెఱింగింపందొడంగె. 2

తే. అవనినాయక యంత నయ్యలరుఁబోఁడి, తోడిచేడెలు బంగారు మేడలోన
నిందుముఖిఁ గాన కెంతేయుఁ గుంది మంది, రాంగణాంతరములనెల్ల నరసి చూచి.

ఉ. అచ్చెరువొంది హా బిసరుహాయతనేత్ర మనోభవార్తిచే
నిచ్చలు గ్రాఁగి శయ్యకడ నిల్వ సహింపక లేచి యొంటిఁ దా
నెచ్చటి కేఁగెనో వెదకరే యని చింతిలుచున్నయంతలో
మచ్చికఁ గీరశారికలు మానినిచంద మెఱుంగఁ బల్కినన్. 4

క. హరిణీలోచనలెల్లను, సరగునఁ బూఁదోఁట కరిగి చంచలవృత్తిన్
బరికించుచు నొకచో న,ద్ధరణీవరతనయఁ గాంచి తత్తఱ మొదవన్. 5

చ. మునుకొని మేలిచెంగలువమొగ్గలు సంపెఁగబంతులుం గన
ద్వనరుహనేత్రకుం బడిసివైచి మెడం గుఱువేరుఁ గట్టి క
మ్మనికపురంపుభూతి యిడి మానసభూతవికారశాంతికై
పన్నిఱడి యుగ్రమంత్రములు బాలికమ్రోలఁ బఠించి యల్లనన్. 6

మ. అకటా నెచ్చెలులన్ మొఱంగి మకరాంకాభీలబాణావళీ
వికలస్వాంతసరోజవై నయగతుల్ వీక్షింప కీభూమినా
యకదేవేంద్రుఁ దృణీకరించి నిజవంశాచారమార్గంబుఁ గో
రక యీరీతిఁ జరింప నీకుఁ దగునా రాకేందుబింబాననా. 7

ఉ. పుత్తడివంటిమేను వలపుం బలుకాఁకలఁ గ్రాఁగ నీగతిన్
నెత్తురటమ్మ ఘోరవనవాటికి మాటికి సాటికన్నియల్

మెత్తురటమ్మ యీగడుసు మేలపుమాటలు విన్నవిన్ననై
చిత్తము దత్తరింప నృపసింహుఁడు, గుందుఁ గదమ్మ జవ్వనీ! 8
క. నిద్దపుఁ గెంజిగురాకులఁ, దద్దయు నిరసించునీపదంబులు శ్రేఁ డో
ముద్దియ వనభూములలో, గద్దరివై తిరుగ నెట్టుగా నోర్చనొకో. 9
సీ. కుజనులఁ జేరి చొక్కుచు సీధుపానంబు సేయుచుండాలు రేనఁటితేంట్లు
పల్లవచరప్రవృత్తిఁ బాటిల్లఁ బరపుష్టగుణవికారంబు లీకోకిలములు
వెస ఘనుం జూచి మానసచింతఁ జనెడు నిత్యమరాళజాతు లీయంచగములు
విషధరాగమనంబె వేఁడుచుఁ గేకలు వెట్టుశిఖండు లీనట్టువులుఁగు
తే. లహహ యీరీతి భీతి యింతైన లేక, నగెడువారల నెఱుఁగక వగలు మిగులఁ
బొగిలి తహతహ నొందుచు దిగులు పూని, తగిలి వనభూములదుఁ జేరఁ దగునటమ్మ.
ఉ. కన్నియ నీకిటుల్ వగనఁ గారణమేమి జగత్ప్రసిద్ధిగా
నెన్నఁగఁ జాలి సర్వశుభహేతువులై తగు నీగుణావళుల్
విన్నపుడే యదూద్వహుఁడు విప్రకుమారుని గారవింపి నిన్
గన్నులఁ జూచుకోర్కె నధికంబుగ నువ్విళులూరకుండునే. 11
తే. శుభనిమిత్తంబు లెన్నైనఁ జూడఁబడుచు, నున్న వబ్జాక్షి సంశయం బుడిగి యిఁకను
సంతసం బాత్మఁ బూని వసంతకేలి, సేయుదము లెమ్ము యుద్యానసీమయందు. 12
ఉ. కన్నులపండువై ద్విరదగామిని యామని యొప్పె గొజ్జెఁగల్
బొన్నలు గేదఁగుల్ వకుళముల్ విరవాదులు మొల్ల లాదిగాఁ
గ్రొన్నన లెల్లఁ గొల్లలుగఁ గోయుచుఁ గెందలిరుల్ హరించుచుం
దిన్నని కప్పురంపునునుదిన్నెలఁ జిన్నెలఁ గ్రీడసేయుచున్. 13
తే. తేఁటులను బాఱఁదోలి పూఁదేనెఁ గ్రోలి, లీలఁ జెలరేఁగి తీఁగెటుయ్యాల లూఁగి
పోఁడిఁ జెట్లెక్కి తియ్యనిపండ్లు మెక్కి, మేలిపెంగల్వబావుల నోలలాడి. 14
క. వనకేలి సేయు టుచితము, వనరుహదళనేత్ర రమ్ము వైళంబని య
య్యనుఁగుంజెలు లాడిన నొ,య్యన మది నంగీకరించి యతివయుఁ దానున్. 15
ఉ. గుత్తపుఁ గంచెలల్ దొడిగి క్రొమ్ముఁడు లిమ్ముగ దిద్ది నిద్దపుం
బుత్తడిమేలిసొమ్ము లిడి పొందుగ నందెలుగట్టి గందముల్
మెత్తి మణుంగుఁ బావడలు లీలధరించి వసంతకేలిపైఁ
జిత్తము పుత్తుకొల్పి మదసింధురయానము లుల్లసిల్లఁగన్. 16
క. పువుఁదోఁటలోన నపు డభి, నవకౌతూహలము వెలయ నరనాథతనూ
భవ చెలులఁ గూడి మెలఁగుచు, భువనోజ్జ్వలతరవిలాసములు గనుఁగొనుచున్. 17
తే. బోటి యల్లదె తగ మగతేఁటి మేటి, పువ్వుమొగ్గలపై వ్రాలి పొదలుచున్న
దవు బళా రాజసుత యిట్లఘూరి నీదు, మావిచివురునఁ బల్గంట్లుఁ జీవి నుంచు. 18

క. పున్నాగముతోఁ బెనఁగుచు, నున్నది లతకూన చూడు ముగ్ధలి యా నా
పున్నాగముతో నిటువలె, నెన్నఁగ లతకూన పెనఁగె దీవున్ గోర్కెన్. 19

చ. కనుఁగొను మవ్వనస్థలిని గామిని మాధవసంగతంబునం
దనరునఖాంకురాంకము లనం దగి మోదుగుమొగ్గ లొప్ప నా
జనవరపుత్త్రి యిట్లె సరసం బగుమాధవసంగతింబునం
దనరునఖాంకురాంకములు దట్టము మీఱుచు నీయురస్స్థలిన్. 20

చ. పలుమఱుఁ జంచరీకతతిపై వితతంబుగ మొల్లక్రొవ్విరుల్
జలజలరాలుచున్నవి విశాలతరేక్షణ చూచితే బళీ
బళి నృపకన్య నీతుఱుముపై సరసీరుహపత్త్రనేత్త్రుఁ డి
మ్ములఁ జెలరేఁగి యీక్రియనె ముత్తియపుందలఁబ్రాలు వోసెడిన్. 21

క. తళతళ మెఱయుచు నవచల, దళపల్లవ మలరెఁ గాంచుతరుణీ యా నీ
గళమునఁ గుందనపుస్సొం, గళసూత్త్రం బిట్లు చక్రి గట్టుఁ గుమారీ. 22

చ. శ్రమకణముల్ హరించుచు విశాలతరవ్యజనంబు వీచుచం
దమునఁ జలించుచున్నది యనంటిదళంబు లతాంగి చూడు భూ
రమణకుమారి యా నిటులె రాగముతోడ సువర్ణతాలవృం
తము విసరున్ మురారిసురతశ్రమవేళల నీకు నిచ్చలున్. 23

తే. చానరో మేనఁ బూదేనె సోనవాన, చిలుకుచున్నది లేమావి చిత్తగింపు
మేలు భోజతనూజ నీమేన నిట్లు, వలపుగులుకంగఁ బన్నీరుచిలుకుశౌరి. 24

ఉ. తోరపుమల్లెపూఁబొదలు దూఱి ముదంబునఁ గీరదంపతుల్
గేరుచు సారెకున్ సరస లీలలనుండెడిఁ జూడు బోటి యా
శౌరిని గూడి ముత్తియపుసౌధములందు మనోజలీలలం
గేరుచు నుందు విట్లు పరికింపఁగ నీవును రాజకన్యకా. 25

తే. అనుచుసరసోక్తులాడుచుఁదనదుమదికి, హర్ష మొదవించుచున్నయయ్యనుఁగుఁజెలుల
గారవించుచు మఱియు శృంగారవనవి, హార మొనరించుచుండె నొయ్యార మొప్ప.

ఉ. అప్పుడు కొప్పు విప్పి జడలల్లి సితోత్పల ముంచి పేరదం
దప్పక గొప్పమొల్లవిరిదండలు నించి విలాసవైఖరుల్
గుప్పలుగాఁగఁ గెంజివురుఁ గొమ్మకరంబునఁ బట్టి నెమ్మెయిన్
బుప్పొడిపూని కేరెఁ బువుఁబోణి యొకర్తు గిరీశుపోలికన్. 27

ఉ. సారసగంధి యోర్తు విరసంబున గేదఁగిమీఁదితేఁటులం
బాఱఁగఁ దోల నయ్యళులు పైకొని డాకొని మోముదమ్మికిం
జేరినఁ గేలినీరజముచే నదలించినఁ బోకయున్న వే
సారుచు వానిపై నలిగి చంపకముల్ వెదచల్లె జల్లునన్. 28

ఉ. తోయ్యలి యోర్తు మల్లికలు ద్రుంపఁగ మారునితూపు లవ్విరుల్
గొయ్యఁగ రా దటంచును సఖుల్ వచియించిన మానకున్నచోఁ
జయ్యనఁ బూఁబొదల్ వెడలి షట్పద మొక్కఁడు ఝుమ్మరన్న దా
నయ్యెడఁ బర్వువెట్టె గుసుమాస్త్రధనుర్గుణరావలోలయై. 29

తే. సుందరి యొకర్తు మోమెత్తి చూడఁ జంప,కంబు పూచిన నది యాసుమంబు లేరు
తఱి నొకతె మాన్పె నివి తేంట్లకురుఁటంచుఁ, బలికెఁ బగవారిపగవారుబంధులగుట.

చ. కిసలయపాణి యోర్తు మదిఁ గేరుచుఁ జొక్కపుఁగోఁగుఁ జూచి యిం
పెసఁగ నయోర్తు లేమొ వహియింప వెసన్ సుమనోవికాసలా
లస యగుచుం జెలంగి మరలం బ్రియభాషణముల్ వచించెఁ ద
త్ప్రసవమరందపానరతబంభరడింభరవోత్కరంబులన్. 31

తే. సకియ యొకతె యశోకభూజంబుఁ బూని, తన్న నది పూచి క్రొన్ననల్ తత్పదాబ్జ
ములపయిని రాల్చెఁ దాడనంబునకుఁ జాల, జడిసి యోపదకాంతుఁ బసవతుగాకొ. 32

క. మధురోష్ఠి యొకతె పుక్కిటి, మధు వోసఁగిన నలరి పొగడ మధురసధారల్
పృథుమతిఁ గాంతాళులకుం, బ్రథితముగా విందు లిడియె భక్తిన్ మగుడన్. 33

చ. నలినదళాక్షి యోర్తు నగినం గని క్రొన్ననలెత్తి పొన్న భా
సిలెడుమరందబిందువులు చిల్కఁగఁ జాఁగె గయాళి యిట్లు దన్
జులుకఁగఁ జూచి నవ్వె ననుచున్ మది నెంతయుఁ గుంది ముగ్ధచే
ష్టలు వెలయంగ దా నపుడు సాత్త్వికభావము పూనెనో యనన్. 34

తే. అంబుజానన యొకతె గానంబు సేయఁ, గడువికాసంబు నొంది ప్రేంకణపుఁదరువు
సుతి యొసంగె నవీనప్రసూనవిసర, లీనసదలీనసంతానతానములను. 35

క. తరుణి యొకర్తు కవుంగిటఁ, గరుణిం గదియించి దోహదక్రియ దెలుపం
బరితోషబాష్పకణములు, మఱిమఱిఁ జిలికించె సాంద్రమకరందమిషన్. 36

తే. మానిని యొకర్తు తిలకపుమ్రానిపైని, లీలమీఱ నపాంగమాలికలు నించి
యలరఁ జేసినద్దానిపై నసమకుసుమ, నికురములు మాలికలు గాఁగ నించె నపుడు.

ఆ. కేల నంటి యోర్తు లాలింపఁ బ్రస్ఫుటా, మోదరసవికాసమున రసాల
పాదపంబు దనరి పలుమాఱు సహకార, మై ప్రియాళులకుఁ బ్రహర్ష మొసఁగె.

తే. రాజముఖి యోర్తు సిందువారంబుపైని, మేలివలితావి యూర్పుఁదెమ్మెరలు నింప
నలరి యది మేను పులకించినట్లు సాంద్ర, కుసుమవిసరాభిరామమై కొమరుమీఱె.

క. మఱియుం గిసలయపాణులు, కర మొప్పఁగ నోళ్లు గట్టి గట్టిగ సుమనో
హరణోన్ముఖులై తమలో, సరసవిలాసానులాపచాతురి మెఱయన్. 40

రగడ. చెలువ చెలువగు తేఁటిపాటలు చేరి చేరిక నాలకింపుచు
వలదు వలదుపవనసమీరము వడల వడలఁగ నిచ్చగింపుచు

మేలుమేలు లతాంగి కడుఁదుమ్మెదలె మెదలెడుపొదలు దూఱెదు
చాలుచాలుగ నున్నబాలరసాలసాలము లెక్కఁగోరెదు
గుప్పుగుప్పున వాసనలఁ బైకొంచు కొంచును గాక గాత్రము
గప్పు గప్పురపుందుమారము కదలి కదలిచినంతమాత్రము
వామవామకరంబుచే లతవంచి వంచితబుద్ధితో నన
లేమిలేమిటు పసరుమొగ్గలె యేరియేరినిఁ జూడ నీవన
గగముఁ గరమున నలరుతమ్మిమొగడలు గడలుగఁ జాఁపి యేపునఁ
దెఱవ తెరవడి జోపెదవు పూఁదేనెఁదేనెటు లాదవుఁ గోపునఁ
దనరు తనరుచి యంతకంతకుఁ దరము దరమును మదినిఁ గేరుచు
నునుప నునుపగు మొగలివిరి నీకొప్పుకొప్పున సొంపుమీఱుచు
మాను మానునుఁ బోఁకబోదెలమురువె మరువేశ్స్థలం బగుఁ
జాన జానగు ననలు గోయఁగఁ జాగి జాగిపుడే ఫలం బగుఁ
బోగడ పొగడఁగఁ దగిన దిఁక నీబోఁటిబోటికి దీనిసుమములు
తగవె తెగవె మఱొండుపొదలకుఁ దాఁటి దాటి దొలంగు క్రమములు
పూని పూ నిలువెల్ల ననిచినపొన్నపొన్నల చెంత కరుగుట
మాని మానిని మేలె యిచటనె మట్టిమట్టియ లఱుగఁ దిరుగుట
తెలర తలరెడువిరులు దొరకినదాఁక దాకఫలంబు లేఱకె
యలసి యలసికతాపయంబులయంద యందఱు నుంటి రూరకె
రమణి రమణీయంబుగాఁ గలరసము రసము చెలంగె మాటికి
ప్రమద ప్రమదము మీఱఁ బైకొని బహులబహులలు ద్రుంప నేటికి
సారసారససౌరభము వెదచల్లఁ జల్లనికొలనిచెంతను
మీరి మీ రిపు డలవికెల్ల శమింప మింపనులేమివింతను
ఎన్న నెన్నఁడు నెఱుఁగ మిటు పరువేల వేలతరంపుఁబువ్వులు
కన్నె కన్నెఅనేసి కోపము గ్రమ్మ గ్రమ్మఱఁ జనెదు దవ్వులు
క్రింది క్రిందిగ రాదు యీకంకేలికేలికి విరులు పొందుగ
నందనందమె బడలు టోగజయాన యానగ మెక్కి ముందుగ
మధుపమధుపననాదులను బగమాన మానసమున నుతింతమె
మధురమధురసకుసుమములు పలుమాఱు మారున కిడి భజింతమె. 41

తే. అనుచుఁ బసిగలననలెల్ల నపహరించి, మంచిసరములు గూర్చి ధరించి కొన్ని
యించువిల్కానిఁ బూజింప నెంచి యుంచి, చంచలేక్షణ లానందజలధిఁ దేలి. 42

సీ. స్థలజలజవ్రజంబులఁ బదంబులకును నవగంధఫలులచే నాసలకును
పొన్నక్రొన్ననలచేఁ బొక్కిళ్లకును శిరీషమ్ములచేఁ బాహుశాఖలకును

మొగలి రేకులచేతఁ దగ నఖంబులకును గురువిందగుత్తులఁ గుచములకును
గుందజాలములఁ జెల్వొందుదంతములకు నుడుపుష్పముల నధరోష్ఠములకుఁ
తే. బూని వనలక్ష్మి యామూఁడుపువ్వుఁబోండ్ల, యవయవములకు నోడి యత్యంతభక్తిఁ
దవిలి సేవించె ననఁగ నుద్యత్ప్రసూన, భూషణాలంకృతాంగులై పొల్చి రపుడు.
ఉ. అంత వనంబు వెల్వడి సుధాంశుముఖుల్ జలకేలి సేయ న
త్యంతకుతూహలం బొదవి యందఱు నొక్కకొలంకు డాసి యా
చెంత విభూషణంబులను జేలలుఁ బ్రోగులువెట్టి నిద్దపుం
గాంతులు మీఱుపావడలు గట్టి చలం బెదఁ బుట్టి దిట్టలై. 44
చ. ప్రకటముఖభ్రమద్భ్రమరపంక్తులు నీలపుఁజాలనేలనం
దుకములు మేఖలల్తొరయఁ దోరపుమందగతుల్ చెలంగ దా
మకనుచకుంభముల్ పొదల మత్తిలి తమ్మికొలంకుఁ జొచ్చె నే
నికగములో యనంగఁ దరుణీమణు లుల్లము లుల్లసిల్లఁగన్. 45
క. గుబ్బలబంటిజలంబుల, గొబ్బునఁ జొరఁబాఱి యాచకోరేక్షణ లా
గుబ్బగఁ గొలను గలంచుచు, నబ్బురపా టొదవ నోలలాడుచుఁ జేర్మిన్. 46
చ. ఒకగజరాజగామిని మహోత్పలపత్త్రవిలీనబంభర
ప్రకరముఁ బాఱఁదోల నవి పైఁ దలనిద్దపుమోముఁదమ్మి ను
త్సుకమునఁ జేరి నాసఁ గని సొంపగుసంపఁగిమొగ్గ యంచు నొం
డొకదరిఁ జేర డెందముల నుబ్బి కనుంగొని రంగనామణుల్. 47
చ. కిసలయపాణి యోర్తు జలకేళి యొనర్పఁగఁ జన్నుదోయి సా
రసముకుళద్వయం బనుచు రాగముతో నొకచక్రవాకి వె
క్కసముగ ముక్కునం బొడిచి కామినిమోము సుధాంశుఁ డంచు సా
ధ్వసమునఁ బర్వువెట్టి తనవల్లభుఁ జేరెఁ జెలుల్ హసింపఁగన్. 48
చ. లలన యొకర్తు దోయిట జలంబులు ముంచి యిదేమిబోటి యి
జ్జలము వసంతమై యలరుచంద మటన్న, గయాళి యౌనె నీ
లలితకరాబ్జరాగ మిటులం బ్రసరించె నటంచుఁ బల్కె తాఁ
గిలకల నవ్వె జవ్వనులు గేలి యొనర్చి రనేకభంగులన్. 49
క. ప్రకటేందిందిరయుతమై, వికసించిన తెల్లదమ్మివిరిఁ గన్గొని యం
దొకయసిరోమావళి దాఁ, బెకలించె సలాంఛనేందుబింబం బనుచున్. 50
ఉ. అంబుదవేణి యోర్తు కలహంసములన్ బెదరించె శీతరు
గ్బింబనిభాస్య యోర్తు వెతఁ బెట్టుచు వీడఁగఁ దోలెఁ జక్రవా
కంబుల నున్మదద్విరదగామిని యోర్తు హరించెఁ బద్మసం
ఘంబులఁ జంపకప్రసవగంధి యొకర్తు మథించెఁ దేఁటులన్. 51

తే. ఆలివ లందఱుఁ గమలోత్పలాదికములు, గోయుచుండిన నం దొకకోమలాంగి
మొనసి కెందామరలఁ గేల ముట్టదయ్యె, నుత్పలములు నిరీక్షింప నొల్లదయ్యె. 52

చ. పదువు రొకర్తెఁ బట్టుకొని పద్మపరాగము మీఁదఁ జల్లుచుం
జెదరక యోలయోల యని చేతులతాళము లూని కొట్టుచుం
గొదగొని కేలిసేయ నది గొబ్బున నీట మునింగి లోననే
కదిసి యొకర్తె పాదములు గట్టిగఁ బట్టుక యీఁదె మీఁదికిన్. 53

తే. కోకిలాలాప యోర్తు చీకాకుసేయఁ, బల్లవాధర యొకరామ పజ్జ నీఁగె
మత్తగజయాన యోర్తు చెయ్యెత్తి మొత్త, మరలి రంభోరుహారిమధ్యమరువుఁ బొంచ్చె.

చ నలినదళాక్షి యోర్తు బిసనాళము చిమ్మనఁగ్రోవి చేసి యి
మ్ముల నొకకొమ్మమీఁద దనపుక్కిటినీరముఁ జల్లి నీటిలో
పల మునిఁ గవ్వలన్ వెడలెఁ బైకొని దానికచం బటంచు శై
వలలత పట్టి లాగి మఱి వంచన నొందె వధూటి విన్ననై. 55

సీ. కుచచక్రవాకముల్ కచచంచరీకముల్ ప్రపదకచ్ఛపములు బాహుబిసము
లాననపద్మంబు లంఘ్రిహల్లకములు కటిసైకతంబులు గళదరములు
దరహాసఫేనముల్ దంతకేసరములు చారురోమావళి శైవలములు
నాభికావర్తముల్ నయనోత్పలంబులు వరవళివీచికావ్రాతములును

తే. దనర సరసులు నుతిసేయఁ దగువిలాస, సరసులము మేము మాకు నీసరసి యెట్లు
సాటి యగు నంచు నిరసించు చందమునను, గరటియానలు కొలనెల్లఁ గలచి రపుడు.

తే. ఇట్లు జలకేలి యొనరించి యిందుముఖులు, సరసి వెల్వడి మెల్లనే దరికిఁ జేరి
కుండినేంద్రతనూభవకుంతలముల, నొడలుఁ దడియార్చి పెద్దకొమ్మడి ఘటించి. 57

చ. జిలుఁగుమణుంగుదువ్వలువ చెల్వుగఁ గట్టి పసిండిమేలుసొ
మ్ములు వెసఁ బెట్టి క్రొమ్ముడినిఁ బువ్వులదండలు చుట్టి గుబ్బలన్
గలప మలంది నెన్నుదుటఁ గస్తురినామము దిద్ది ముద్దుగు
మ్మలు సొబ గేర్పరించి కుసుమంబుగఁ దారు నలంకృతాంగులై. 58

క. భోజతనూజం దోడ్కొని, రాజసమున వనికి నరిగి రాజీవాస్త్రుం
బూజింపఁ బూని యొకచో, రాజితసహకారభూజరాజులనడుమన్. 59

సీ. బలుకప్పురపుటనంటుల నంటఁ బ్రాఁకినపరువంపుద్రాక్షపందిరులదరుల
మేటిగొజ్జఁగనీటియేటిజాలునఁ జాలఁ బ్రబలినచెంగల్వబావికెలన
నుడివోనితావు లీనెడుమరందపువాన జానైనసంపెఁగమ్రానిక్రిందఁ
బొదలెడుగురువిందపూఁబొదరింటిలో సొగసుఁజందురురాలజగతిమీఁద

తే. దళుకుగేదంగిరేకులదళ్కు గట్టి, కలువకెందమ్మివిరులమేల్కట్లమర్చి
కమ్మపూఁదేనె చిల్కి సాంకవము పూసి, లీలఁ బుప్పొడి రంగవల్లికలు దీర్చి. 60

తే. కెందలిరుసెజ్జ రచియించి యందు నొక్క, మేలిలవలీదళంబుపై మృగమదమున
సుమశరుని వ్రాసి వామభాగమున రతిని, నిలిపి క్రేవలఁ దద్బలంబుల లిఖించి. 61

సీ. అలరుగొజ్జఁగనీట నభిషేక మొనరించి చంపకజాలకాక్షతలు నించి
క్రొన్ననసరముల జన్నిదంబులు వైచి మొగిలిరేకులచేలములు ఘటించి
గమగమవలచుసాంకవగంధ మర్పించి కుసుమభూషణము లింపెసఁగ నొసఁగి
కర్పూరధూపంబు నేర్పున నలరించి పద్మరాగంపుదీపములు వెట్టి
తే. హారిమధురసఫలవిసరాదికోష, హార మిడి వీడె మర్పించి హల్లకంబు
లేర్చి నీరాజన మొనర్చి నేర్చినట్లు, పుష్పబాణాసనునిఁ గూర్చి పూజసేసి. 62

ఉ. దండము నీకు భూరిభుజదండవిమండనమండితేక్షుకో
దండవిముక్తచండతరదారుణసూనశరాహృతామితా
జాండకరండమండలనిరంతరజంతువితానమానసా
ఖండలధీరతాగుణజగన్నుతకీరశకుంతవాహనా. 63

ఉ. అంబురుహాంబకాయ చలితామితమానికదంబకాయ హే
మాంబరనందనాయ జగదర్పితసంతతనందనాయ నీ
లాంబుధరోపమానసముదగ్రతనుద్యుతిహారిణే నమ
శ్శంబరవైరిణే యనుచు జాఁగిలి మ్రొక్కి నుతించి రందఱున్. 64

సీ. మిన్నంది యేప్రొద్దు మెఱుఁగుచుండెడితేరు తియ్యనైరస ముప్పతిల్లు విల్లు
పువ్వుఁదేనియ లాని క్రొవ్వి మ్రోయుగుణంబు సొగసుఁదావులనీటు మూపు తూపు
ఫలవితానము మెక్కి పలుకుచొక్కపుజక్కి యున్నతాగమయూధి నుండు దండు
పట్టిమ్రాఁకులు చివురొత్తఁజేయుసఖుండు భువనాంతరక్రీడఁ బాడము సిడము
తే. నలరు జగదభిరామవిహారి వగుచు, మగల మగువల వలపించి మదిఁ గలంచి
కూర్పఁ గలనేర్పు నీకె చేకూరె నౌర, మహితశృంగారసారరమాకుమార. 65

క. ఏరీ నీసరి సరసవి,హారీ శూర్పకమదప్రహారీ హారీ
శారీ శుకపికగణసం,చారీ భువనోపకారి శంబరవైరీ. 66

క. పంకరుహాసన వాసవ, శంకరులును నీయమోఘసాయకములకున్
శంకాతంకము నొందుదు, రింకెంతని నీప్రతాప మెంతుము మదనా. 67

క. తోరముగ నిను భజింపఁగ, నేరము నీరేజబాణ నీ విఁకఁ గరుణా
సారముచే నేలు మము, సాకారము లివె షోడశోపచారంబులకున్. 68

చ. పలుమఱు దెప్ప నేటికి నృపాలతనూభవ కంసవైరితోఁ
జెలిమి యొనర్చినప్పుడె పసిండిగృహంబున ధూపదీపస
త్ఫలరసగంధపుష్పముల భాసిలుకప్పురపున్ విడెంబులం
జెలఁగుచు మన్మథోత్సవము సేయుఁ జుమీ సరసీరుహాంబకా. 69

తే. శంబరేక్షణ యన్ని విరోధంబు వలదు, విమలకమలాక్షి యీమహీరమణతనయ
పంచముఖమధ్య యనుచుఁ గ్రోధించవలదు, సమదహరిమధ్య యీబాల జలచరాంక.

తే. అనుచు వతనుని నుతిఁగొని యతనిసతిని, రతినిఁ బ్రతిదినసౌభాగ్యవతినిఁ బొగడి
తద్బలంబులఁ బ్రార్థించి తలిరుఁబోఁడు, లింపు దళుకొత్త నృపపుత్రి కిట్టు లనిరి. 71

క. అలివేణీ వలఱేనిం, గొలిచి కడున్ వశునిఁ జేసికొంటిమి మదకో
కిలకీరశారికాదులు, చలమున నిఁకఁ గీడొనర్పఁజాలవు సుమ్మీ. 72

చ. అదనునఁ దోఁటలోఁ గలలతాంతములెల్ల హరించి భక్తితో
మదనునిఁ బూజచేసి పలుమాఱుఁ బ్రసన్నతఁ గాంచినార మే
కొదవయు లే దికన్ మదిని గుందక నందకపాణిఁ జెందెదో
మదకలహంసయాన పదమా ముద మాని నివేశసీమకున్. 73

చ. అని మనుజాధినాథతనయన్ వినయంబుగఁ బల్కి వేగదో
డ్కొని వనితల్ నిశాంతమునకుం జని కంజనిభాస్య కింపునం
దనరుమృదూక్తులన్ శ్రుతిహితం బొనరించుచుఁ జిత్రలీలలన్
మునుకొని చిత్తవృత్తికిఁ బ్రమోదము సేయుచు నుండి రంతటన్. 74

క. వరుణవధూటీకుచతట, పరిశోభిత మైనకెంపుఁబతకము దీప్తుల్
నెరి నుర్వీఁ బర్వ ననఁగాఁ, బరఁగెం జరతారుణాతపంబులు పేర్మిన్. 75

చ. అనుపమవైఖరిం గువలయప్రియుఁడై తగురాజుఁ బట్టబ
ద్ధుని నొనరించువేళకును దోయధినీరముఁ దేఁ దలంచి సాం
పున వపరాశయన్ సుదతి ముంచినమేల్మిపసిండిబిందె నా
దినమణిబింబ మస్తగిరిదిగ్వనరాశిని గ్రుంకె నత్తఱిన్. 76

తే. పాంథతతిమీఁద వలరాజు బలసి దండు,వెడలుచును మున్నె యెత్తింప విజయధాటి
నమరుకెంబట్టుటెక్కెంబుగమి యనంగ, డంబుమీఱుచు సాంధ్యరాగంబు మెఱసె

తే. అరయఁ దమిఁజేరి రాజకాంతాళిఁ గరఁచు, శ్వేతరుగ్భావితునిరాక చిత్తవీథి
నిలిపి పద్మిని ముకుళించె నెమ్మొగంబు, వెతలఁ గుందుచుఁ జక్రముల్ వీడఁదొణఁగె.

ఉ. తృష్ణజెలంగ జక్కవలధీరత మింటఁ దలంకుచుండె న
త్యుష్ణమరీచి యంచు నిను నొల్లక వాసరలక్ష్మి శీత్యవ
ద్ధిష్ణుని రాకఁ గోరి తమఱేనిఁ బయోనిధిఁ ద్రోచె నంచు న
వ్విష్ణుపదంబు పట్టుకొని వేమఱు నున్ మొఱవెట్టుకై వడిన్. 78

చ. విరహులఁ గెల్వఁ బూని సరవిం బికపుట్టువదకోటి నంతరాం
తరములఁ గాపువెట్టి వితతంబుగ మారుఁడు విశ్వరూప మ
ప్పరువుగఁ దాల్చెనో యనఁగఁ జీఁకటి లోకములెల్ల నిండెఁ ది
క్కరఘటిముక్తకుందవిశిఖంబులనన్ దివిఁ బర్వెఁ దారకల్ 80

సీ. మారుండు విరహిణీసారసాక్షుల నేయఁ బూనినకెందమ్మిపువ్వనంగ
యామినీగజరాజగామినిమోమునం బొదలుకుంకుమచుక్కబొట్టనంగ
పూరిదరుణాధరమరునకు నారటిఁ బట్టినహేమంపుఁబాత్ర యనఁగ
వాసవపురాణి విలాసార్థముగఁ గేలఁ దాల్చినశోణరత్నం బనంగ
తే. సమయకింకరుఁ డుదయాద్రిజగతిపతికి, సరవిఁ బట్టినపగడంపుటరిగ యనఁగ
నఖిలజనులకు లోను సాహ్లాద మగుచు, నిందుబింబంబు ప్రాగ్దిశయందుఁ బొడమె.
తే. అతులశోభావిభాసితం బగుచు గగన, మహిఁ జిగిర్చినగుజ్జులేమావి యనఁగ
నుడుపబింబంబు వెలుఁగొందె నడుమ నవ్వ, డాఱె నంకంబుగండుఁగోయిల యనంగ.
తే. సరసమై వసుగంధని స్తంద్ర మగుచు, సురుతరంబుగ ఘనమార్గయుక్త మగుచుఁ
దోరమై సకలామయహారి యగుచు, నొనరె నెంతయుఁ బూర్ణచంద్రోదయంబు. 83
క. అంబరతలమున శశధ, ద్బింబము విలసిల్లె ధవళదీప్తుల నంతం
డంబయి సలాంఛనం బగు, శంబరతారణునివిజయశంఖం బనఁగన్. 84
సీ. గగనగేహంబు ముక్తాచూర్ణమున నక్షత్రభామినుల్ వెల్లచలచి రనఁగ
సమయనర్తకుఁ డింద్రజాలంబు మాపుచు వెలిపుట్టముల తెరవేసె ననఁగ
రజనీవధూటి నీరజవైరిఁ గూడి యానందించి పకపకనవ్వె ననఁగ
విబుధు లర్చనసేయువిష్ణుపదంబునఁ దనరుసితాబ్జబృందం బనంగ
తే. విరహిణుల రేఁచి పాంథుల వెతలఁ ద్రోచి, కోకముల నేఁచి తిమిరంబుగుహల డాఁచి
కమలములఁ గ్రాఁచి మదచకోరముల బ్రోచి, యల రెజగములసాంద్రచంద్రాతపంబు.
చ. శమనునిదుంతఁ బట్టుకొనె శత్రుఁడు దా వెలియేనుఁ గంచు వే
గమున నఖురారి ఖండి యని గాడుపునెచ్చెలిమేఁకపోతుపైఁ
దమకముమీఱ నెక్క నలధాతకుమారుని నెమ్మిఁ గాంచి హం
సముగఁ దలంచె సాంద్రతరచంద్రిక లోకములెల్లఁ గప్పటన్. 86
చ. తమము నితాంతశైవలము తారలు సారసితారవిందముల్
కమలవిరోధిహంసము కలంకము పంకము చంద్రికాకదం
బము నురువున్ హిమంబు శతపత్రమరందముపై నభఃస్థలం
బమరెఁ గొలంకుచందమున నయ్యెడ సత్కవివర్ణనీయమై. 87
క అన్నిబిడపువెన్నెలఁ దమ, కన్నులఁ జెన్నమరఁ జూచి కన్నెలు నెల్లరా
గిన్నెల నాసన మిడి పలు, చిన్నెలఁ బానంబు సేయఁ జెలఁగిరి వేడ్కన్ 88
క. మదిరాక్షులార రారే, మదిరాపానంబు జేసి మతి యందఱముఁ జె
తుద రాగిలి క్రీడింపుద, మదిరో యప్రాప్యవస్తు వబ్బెం జెలువై 89
క. వాసవముఖసురనికరము, లాసవ మొక్కించుకంత యానినమతి తా
లాసవపాశంబులపై, నాస వహింపుదురె యెటుఁగఁ గై రదె యెంచున్ 90

ఉ. కుందనపుంగలంతికలఁ గోరలు నుంచి యొకర్తొకర్తుకున్
విందులు సేయుచున్ సొలసి వీనులఁ దూయుచు గ్రుడ్లు ద్రిప్పుచున్
గందము లిచ్చగించుచును కందువపల్కులఁ గేరి నవ్వుచుం
జందనగంధు లయ్యెడను సాత్వికభావములన్ మెలంగుచున్. 91

చ. గరిత యొకర్తు హేమచషకంబునఁ జందురునీడ చూచి హా
వెఱవక గిన్నెలో నిటకి వీఁడు హరింపఁగఁ జాగె సీధువీ
నెఱవగుదొంగఁ బట్టుకొని నేఁడు మొదల్ పదియాఱు వ్రక్కలై
ధరఁ గృశియింపఁ జేతు నని దబ్బరలోన మథించెఁ జేతులన్. 92

క. ఎలిదమ్మిర మెల్లనె యొక, చెలిపయ్యెదకొంగు దొలఁగఁజేసిన నదిరం
జిలి బయలు గౌఁగిలించెం, జెలఁగి తనహృదీశుఁ డిట్లు చేసె నటంచున్. 93

చ కలికి యొకర్తు చంద్రికలుగాయ శశాంకునిఁ జూచి యోయి వె
న్నెలదొర బావ నన్నుఁ గని నీ విపు డేటికి నవ్వె దూరకే
నిలునిలు నేను నిన్నుఁగఁగ నేరనె క్రమ్మఱ నంచుఁ బల్కి తా
నెలమిని మోరయెత్తి యిహిహీ యని నవ్వె మదంబు పెంపునన్. 94

క. చెలి యొకతె తనదుమదిరా, కలశంబులు గొనఁగ నీకుఁ గారణ మేమే
తులువ యని యొకతె గురుకుచ, కలశంబులు పట్టి లాగె గ్రద్దతి యగుచున్. 95

సీ. సఖులార కుమ్మరసారతీరున భూమి తిరిగె నంచును గేలు ద్రిప్పె నొకతె
చుక్కలన్నియుఁ జేరి సుర యెత్తుగొనిపోయె నంచు నూరక పల్వరించె నొకతె
వలరాచబావ మే న్గిలిగింతగొలుపక తలతల యని పూని పలికె నొకతె
రాజ నాతో సాటి రాదు రంభ యటంచు వేడుకతోఁ బాత్రలాడె నొకతె
తే. పెక్కుదెఱఁగుల నిటువలెఁ జొక్కుచుండి, రపుడు నృపపుత్త్రి విరహార్తి నలసి సొలసి
నింగి నంటి వెలింగెడు నీరజారిఁ, గాంచి తమకంబు మించి నిందింపఁదొణఁగె. 96

చ. అకట నిశాటపాంథనివహంబుల నేఁచు ఖలుండవౌట నిన్
సకలనిశాచరారి యగు శౌరి యెఱింగియుఁ బూని కాచె నీ
వకలుషమైన యవ్విధుసమాఖ్య ధరించుటఁ జేసి త్రుంపఁ జా
లక తనపేరివాఁ డని తలంచిరయొ లోకులదుష్కృతంబునన్. 97

తే. కువలయాహ్లాదకరుఁడవై కొమరుమీఱు, రాజ వని నిన్ను ద్విజనికరంబు లెపుడు
ప్రణుతిసేయంగ నహహా యుబ్బంగి నీకు, వలదు చక్రాహితత్వంబు వనజవైరి. 98

క. సిరితోఁ బుట్టినమాత్రనె, సరసగుణం బేలఁ గల్గు చంద్రా నీ కా
సిరితోఁ బుట్టియ కాదే, సరకులు నేచుచు నలక్ష్మి జగతిం దిరుగున్. 99

ఉ. రాజ వటంచుఁ జక్రయుగ రాపుల కెట్టుచునుండి రెలు ని
ర్వ్యాజదశా నంచు విష్ణుపద మంటిన నంటవు నె దుష్కృతంబు నీ

రేజవిపక్షు నిన్ జెలువ మేఁదు వడిం గబళించుఁగాక నీ
యోజఁ జరింతు వంచుఁ గద యుల్లము పద్మిని నిన్నుఁ గన్గొనన్. 100

తే. తుహినకరశూలి నిను గురుద్రోహి వగుటఁ, దనమది నెఱింగియును లింగధారి వనుచు
నెత్తి కెక్కించుకొనుటకు నీకు నల్లుఁ, డని యతనివైరి మరుఁ గూడ నర్హ మగునె.

క. హరికిన్ ముద్దుమఱందివి, సిరికిం దమ్ముఁడవు విశాలశీతాంశుఁడవున్
హరునకుఁ దలపువ్వుబంతివి, తరుణుల నలయింప నింకఁ దగదు శశాంకా. 102

క. తామసిని గూడి యకటా, వేమఱుఁ బద్మినుల జాలి వెతఁ బెట్టెదు నీ
వేమిటిరాజవు చెపుమా, శ్యామలపక్షం బొకింత సైపవు చంద్రా. 103

సీ. జడభావమున రేలు కడువడిఁ దిరుగుచు నొకతఱి నంబరం బొల్లకుండి
చెలఁగి యెప్పుడును రిక్కలతోనె లోకమై శుచిరుచుల్ సగమెక్కుచో నెఱుఁగక
తమ్ముల కింతియుఁ దలవంపులుగఁ జేసి కువలయం బెలమిఁ గన్గొని హసింపఁ
గొంకక గురునకుఁ గీడొనర్చుచు మది మలినలక్షణమున వెలయుచుండి

తే. వరుసతోఁ బున్నమకు నమవసకు నెల్ల, జగము లెఱుఁగంగ నెక్కుచు దిగుచునుండు
కళకలుగ నీకు మఱి వివేకంబు గలదె, విరహలోకాపకారి పంకరుహవైరి. 104

మ. మకరాంకుండు విజృంభమాణుఁ డగుఁ బేరిమిం గృష్ణపక్షంబునం
దకటా యెప్పుడుఁ గృష్ణపక్షమున నీ వార్తిం గృశం బౌదు వే
మొకమాటన్ మఱి మాకుఁ జెల్మి యలరన్ ముఖ్యానుకూలంబుగా
సకలంబున్ విశరించి చూడుము శశీ సర్వజ్ఞచూడామణీ. 105

శా. నీవు న్నేమును గ్రీడ సేయుదుము పూన్కిం జాలు వామేడపై
భావింప న్మను పిన్ననాఁడు గవకాభాతిన్ హితం బయ్యె మా
త్రోవన్ రాకుము వద్దు వద్దిఁకను నీతోఁ జెల్మి వల్మాలునుం
గావింపం గొఱగాదు నీ కొకనమస్కారంబు తారాప్రియా. 106

క. అని వనితామణి యిటుల, వ్వనజారిం దూరి చేరి వైరము మీఱన్
వనతాపు లేయుమరునిం, గినుక మదిం బొడమి యదలకించుచుఁ బల్కెన్. 107

క. మరుఁడా విచలితసకలా, మరుఁడా గరుడాసనునికొమరుఁడా సుమతో
మరుఁడా విరహులపై వే, మరు డాయఁగ రాకు కూరిమతి పామరుఁడా. 108

క. నేర మొకింతయు నెన్నక, కేరుచు వేమాఱు నూరకే తెరువరులన్
భీరువుల నేఁచు టిది యొక, శూరత్వము గాదు సుమ్ము సుమకోదండా. 109

సీ. పంకసంకరమునఁ బొటిల్లుటెక్కెంబు విషసముద్భవములై వెలయుతూపు
లరయ నెప్పుడుఁ బండ్లు గొఱికెడుగుఱ్ఱంబు కుజనుల నలరింపఁ గోరుసఖుఁడు
ఘనుల దవ్వుగ విడఁగాఁ దోలుసచివుండు మధుపానమదమున మలయుగుణము
ముక్కలై వెండియు మొలచుకన్నులవిల్లు మదిఁ జైత్రలీలలు వెదకుబలము.—

తే. గలిగి యతనుఁడవై జగంబులకు నెందు, గానఁగారాక మెలఁగుతస్కరుఁడ వీవు
విరహిణుల నేఁచు టిది యెంతవింత తలఁప, నఖిలలోకైకసంచార హరిసుమార.

క. పృథివిఁ బరాశరకులని,ర్మథనునితనయుఁడవు నీవు మఱి గుణి వగుదే
వృథ యగునె యథాబీజం, తథాంకుర మటన్నమాట తాపసవైరీ. 111

తే. తండ్రిపగ మాన్పు టుచితంబు ధరణియందుఁ, దనయులకు నెల్ల నది యబద్ధంబుచేసి
మధువిరోధికి సుతుఁడవై మదన నీవు, మధుసఖుఁడ వౌట యేలాటిమతము చెప్పుమ.

క. మదమునఁ బొదలుచు నింతయు, నొదుఁగక బ్రహ్మోపరాగ మొనరించిననీ
కదనున సుదతుల నేఁచుట, మది నరయఁగ నింక నెంతమాత్రము మదనా. 113

శా. లోనం జుట్టమపోలె వర్తిలుచు నీ లోకాపకారానుసం
ధానున్ భస్మము చేసినట్టి ప్రమథాధ్యక్షేక్షణోద్యద్బృహ
ద్భానుస్నేహవిహారి యౌ వెఱఁగియున్ బాటింప కీ వెప్పుడున్
మానం జాలవదేమి గంధవహుదుర్మంత్రాంగ మజ్ఞాంబకా. 114

తే. విను మనోజాతసద్దకుఁ డనుచుఁ దనకుఁ, గన్నుగాఁ జూచి తల నిడుకొన్నహరునిఁ
గూడి నిను బొడిచేసినకుముదమిత్రుఁ, డరయ నీ కెట్టుగాఁ జుట్టమయ్యెఁ జెప్పుమ.

ఆ. మేనమామ యనుచు మానుము సఖ్యంబు, వరుసగాదు శ్వేతకరునితోడ
నలినబాణసర్వనాశాయమాతుల, యనెడుమాట వినవె జనులవలన. 116

తే. అనుచుఁ దనుఁ జాల వెతఁబెట్టునసమశరుని, నింద గావించిమఱియునయ్యిందువదన
మందగతిఁ జేరి మేనెల్లఁ గందజేయు, గంధవహుఁ గూర్చి పల్కె నాగ్రహముతోడ.

చ. జ్వలనునిచెల్మిచేసి కలుషంబునఁ జిల్వల నేనికోటులం
గలవిసమెల్ల రాసికొని గబ్బితనంబున మిన్నుముట్టి నీ
విలఁ బలుమాఱుఁ ద్రిమ్మరుట యెల్లను బాంథకదంబకంబులన్
గలఁచఁగఁ బూని కాక యిఁకఁ గారణ మెయ్యది సోఁకుదయ్యమా. 118

చ. అజపదలీల గాంచి సకలాగమపద్ధతులన్ మెలంగుచుం
గుజనులపండ్లు డుల్చి యధిపుం డగుచక్రికిఁ దృప్తిసేయుచుం
బ్రజలకు నెల్లఁ బ్రాణమయి భాసిలుచుండెడినీకుఁ బాంథులన్
వృజినమతిం గలంచుట వివేకము గాదుగదా సమీరణా. 119

ఆ. పవనశశియు నీవుఁ గవగూడి రాజస, మొప్ప మిన్ను ముట్టి యూరకున్న
తెరువరుల నలంచెదరు చక్రధరుఁడు మీ, పని యొకింత గొంచెపఱుపకున్నె. 120

చ. అని పచియించి యామధుకరాలకజాలక మేను మీనకే
తనుఘనవేదనం బొగులఁ దాళఁగఁజాలక లేచి పాన్పుపై
నునిచినక్రొన్ననల్ గని యరరో దయ యింతయులేక మీ కిటుల్
వనజదలాక్షులార నవవహ్నికణంబుల నింపఁ జెల్లునే. 121

క. మార్తాండుఁడు సంద్రేంద్రుఁడున్, మూర్తుల నేకీభవించి మునుకొని మింటన్
వర్తించుచున్నవాఁడో, యార్తికి నోర్వంగఁ గలరె యజరుద్రాదుల్. 122

ఉ. అద్దిర గంధవాహుఁడు దవానలకీలలు గ్రుమ్మరించుచుం
దద్దయు వీఁచెఁగాఁ దొడఁగె దైవసహాయ మొకింత గల్గి వే
సుద్దు లిఁకేల నవ్వులుగఁ జూడక వేడుక నాదరించి యో
ముద్దియలార మీ కిపుడు మ్రొక్కెద నివ్వడగాడ్పు మాన్పరే. 123

తే. పరభృతంబుల కారామగరిమ చూపి, శుకములకు సాంకవము వేసవిక యొసంగి
భ్రమరవితతికిఁ గనకవర్షంబు నించి, యడుగుకొనరమ్మ రోద మానునట్లుగాను.

క. మధుకరములరోదలకు మ,న్మధకరములనలన వెడలుమార్గణములకున్
మధుపరభృతములయానిల, విధుకరముల కోర్వఁగలఁడె విధియైనఁ జెలీ. 125

ఆ. అనుచుఁ గళవళించునంగనఁ గనుఁగొని, యనుఁగుఁజెలులు విస్మయంబు నొంది
కమలవదన కిపుడు ఘనమయ్యె విరహార్తి, శిశిరవిధులు వేగ జేయుఁ డనుచు. 126

ఉ. క్రొన్నన పాన్పుపై నునిచి గొజ్జెఁగనీర్మయిఁ జిల్కి సిబ్బెపుం
జన్నులచందనం బలఁది చారుమృణాళలతావితానముల్
చెన్నుగ బాహుమూలములఁ జేరిచి కప్పురపున్ రజంబు వా
ల్గన్నుల నూఁది పూవిసనకఱ్ఱల వీచి యనేకభంగులన్. 127

తే. శిశిరకృత్యంబు లొనరింపఁ జెలియ మేన, నింకెఁ బన్నీరు చూత్కార మెసఁగఁ జంద
నంబు వెస బూదియై రాలె ననలుఁ దలిరు,టాకు లెల్లను బొడిపొడియయ్యె నపుడు.

ఉ. అబ్బురపాటునొంది చెలులందఱుఁ గ్రమ్మఱ శైత్యకృత్యముల్
గొబ్బున నాచరించి మదకోకిలవాణి మెయిం దిటంబుగాఁ
బ్రబ్బినతాప మార్చి మృదుభాషల మెల్లనె యుల్ల మెల్ల పె
ల్లుబ్బఁగఁ జేయుచుం దవిలి యొద్ద మెలంగుచు నుండి రంతయున్. 129

క. నరనాథతనూభవ యీ, సరణిం దరుణులును దాను జాగరదశచేఁ
బొరలుచు నుండెడిచోటఁ బ్రు,ష్కరతలమున వేఁగుజుక్క సరవిం దోఁచెన్. 130

తే. మరుఁడు పగఁ బూని ధారుణిపరశనూజ, నేఁచుచున్నాఁడు వేగ రావే యటంచుఁ
దమకమునఁ ద్రిమూర్తియౌదైవమునకు, మొఱయిడినరీతిఁ గృకవాకులఱవఁదొడఁగె.

క. కులటలు దాఱ ఖగంబులు, కలకలనాదములఁ గేరఁ గలువలు సోఁ ద
న్వ్యాలిదిశకు జాఱ లోకులు, తెలివిం దనరారఁ దూర్పు దెలతెలవాఱెన్. 132

చ. తిమిర మణంగె జక్కవలు ధీరతఁ బొంగె విటీవిటాళికిం
దమకము చెంగెఁ జుక్కలు యథాయథ లౌచుఁ దొలంగె ఖిన్నతన్
గుముదతతుల్ మణింగె మదనుండు శ్రమంబున లొంగెఁ బద్మినీ
సమితి చెలంగెఁ దుమ్మెదలు సంతస మూని మెలంగె నయ్యెడన్. 133

చ. వెలుఁగులఱేఁడు తమ్మిచెలి వేడుకకాఁడు తమంబుసూడు చు
క్కలదొరజోడు నిచ్చలును గల్వలరాయిడికాఁడు కోరి మ్రొ
క్కులు గొనువాఁడు జక్కవలఁ గూరుచు నేగుపుకాఁడు భానుఁ డు
జ్జ్వలతరదీప్తులన్ మెఱసె వావిరిఁ దూరుపుఁగొండమీఁదటన్. 134

తే. చక్రములు వేడ్క నుప్పొంగి సరసు లలర, నఖిలదిశలఁ దమోగుణం బణఁగఁజేసి
కాశ్యపిభజింపఁ బ్రభమీఱి ఘనపదవినిఁ, జెందియంతంతకును బ్రకాశించెనినుఁడు.

తే. అపుడు నృపశేఖరుఁడు సముయార్హవిధులు, దీర్చి సచివాప్తబంధుసుధీపురోహి
తాదులను గూడి విమలశుద్ధాంతమున శు,భోత్సవాసక్తుఁడై వేడ్క నొప్పుచుండె

క. భేరీకాహళనిస్సా,ణారావము లొకట నింగి నదరఁగ మొరసెం
జారులు సాలంకృతులై, భూరితరామోదములను బొంగఁగ నంతన్. 137

చ. ఘనసమరావనీవిజయకారణవారణఘోటకావలుల్
మునుకొని రాఁగ దుందుభులు సుందర మ్రోయఁ బ్రమూసమూహముల్
వనధితరంగమాలికలవైఖరితో నడచెఁ జిత్రకే
తనములు చామరంబులును దద్దయుఁ జెంగటఁ బూని పట్టఁగన్. 138

తే. కదిసి యిరుగడ వందిమాగధులు పొగడ, ప్రకటకాహళశంఖముల్ పెల్లు మొరయ
రుచిరకాంచనమయరథారూఢు లగుచుఁ, జేరి సరఁ గురురాజముఖ్యులెల్ల, 139

క. అరుదులుగా మతిమతి తమ, బిరుదులు మొఱయించుకొనుచుఁ బృథివి చలింపన్
గురుతరవైభవములతో, నరసను దన్నగరమునకు నచ్చిరి కడిమిన్. 140

మ. గజయూథంబులు భర్మనిర్మితరథాంగంబుల్ తురంగంబులున్
వ్యజనంబుల్ మణిచామరంబులు నవీనాందోళికాడోలికా
ధ్వజముక్తారచితాతపత్రములు నుద్యల్లీలఁ దన్ గ్రమ్మఁగా
ధ్వజినీనాథులఁ గూడి చేదిపతి సేనన్ వచ్చె నప్పీటికిన్. 141

చ. సకలవిధంబులన్ గణఁగి చైద్యున కేము విదర్భరాజక
న్యక నొనఁగూర్తు మంచుఁ జతురంగబలంబులతోడఁ గూడి భీ
ష్మకనరపాలుపోలికి వెసం బఱతెంచిరి యుత్సహించి పౌం
డ్రకుఁడును దంతవక్త్రుఁడు జరాసుతసాల్వవిదూరకాదులున్. 142

తే. ఇవ్విధంబునఁ దేజంబు నివ్వటిల్ల, నరుగుదెంచిన మేదినీవరుల నెల్ల
నెదురుకొని పూజ లొనరించి హృదయశుద్ధి, తోడఁ దనరాజధానికిఁ దోడితెచ్చె.

క. ఆజనపతులకుఁ గనకపు, భాజనముల షడ్రసానుపానంబులుగా
భోజనము లిడి గజాశ్వస, మాజననాభరణవసనములు నొసఁగి వెసన్. 144

తే. భాసురావాసములు విడిపట్టు లొసఁగి, భూసురాశీర్వచనరూఢిఁ బొదలి మంద

హాసవికసితవదనాబ్జభాసమానుఁ, డగుచు నుప్పొంగెఁ గుండిననగరవిభుఁడు 145

తే. అనుచు సూతుఁడు శౌనకుఁడాదియైన, మునుల కెఱిఁగించె నంచు వ్యాసునిసుతుండు
విజయపౌత్రున కెఱిఁగింప విని నరేంద్రుఁ, డవలికథ యెల్ల వినఁ గోరి యడుగుటయును.

శా. గౌరీచిత్తసరోజభృంగ భువనఖ్యాతాహ్వ తానంగక
ర్పూరాబ్జారినిభాంగ భాసురకరాంభోజాతసారంగ కే
యూరీభూతభుజంగ దీనసముదాయోద్యత్కృపాపాంగ వి
స్ఫారాంభోధనిషంగ మంగళజటాభారాగ్రగంగాపగా. 147

క. దక్షాధ్వరహర సుప, ర్వోర్వీధర ధీర శర్వ యక్షాధిపగం
ధర్వాసర్వగ దుర్వహ, గర్వారివిరామ సితికంధరధామా. 148

మణిగణనికరము. సురవరహరినుతసురుచిరచరణా, పురహరశివకరబుధజనశరణా
గిరిగళశశిధరకరతలహరిణా, చిరతరయశసరసిజశరహరణా. 149

మాలిని. కరతలధృతశూలా ఖండితారాతిజాలా, పరిచితగిరిబాలా భాసురానందలీలా
నిరుపమగుణశీలా నిత్యవిజ్ఞానమూలా, సురజననుతిలోలా కుంభిచర్మోరుచేలా.

గద్య. ఇది శ్రీమత్కుక్కుటేశ్వర వరప్రసాదలబ్ధ కవితాసామ్రాజ్య ధురంధర కౌండిన్యసగోత్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్త్ర బుధజనవిధేయ తిమ్మన నామధేయప్రణీతం బైన రుక్మిణీపరిణయం బను శృంగారప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము.

శ్రీమత్పీఠపురానిశ
ధామజగత్ప్రీణితనాహుదనుజవిరామా
భూమిధరోత్తమకన్యా
కోమలపదనాబ్జభృంగ కుక్కుటలింగా. 1

తే. అవధరింపుము సూతుఁ డిట్లఖిలమౌని, వరుల కెఱిఁగించినట్టు లావ్యాసపుత్త్రుఁ
డవలికథయెల్ల భరతకులాధిపునకుఁ, దెలుపఁగఁ దొడంగి యిట్లని పలికె నపుడు. 2

తే. అవనివర మున్నె తొలునాఁడు హరిని బిలువ, ననిపతిపుత్త్రి యనిచిన యగ్రజన్మ
వర్యుఁ డత్యంతహృదయతాత్పర్యమూని, యాశుగతి ద్వారకాపురి కరుగుచుండి.

మ. చని యవ్విప్రవరుండు గాంచె నెదురం జంబీరమందారచం
దనమాకందకదంబనింబవకుళద్రాక్షాలతాధారము౯
ఘనకంఠీరవఘోరవేభహరిణీగంధర్వసంచారము౯
మునిసందోహవిహారము౯ మధురఝరీపూరంబుఁ గాంతారము౯. 4

సీ. శుకభరద్వాజకౌశికపరద్విజసభాభవనమై నైమిశాటవివిధమునఁ
శక్రరంభాపారిజాతక్షైరావతఖ్యాతిమై నాకలోకంబుకరణి
భైరవపంచాస్యభద్రేభముఖశివాసేవ్యమై కైలాసశిఖరిపగిది
నబ్జచక్రఖగేంద్రహారిసత్కమలాకరంబై వికుంఠపురంబుమాడ్కి

తే. నలరుహిమజలమగ్నఝరీతలసితాఘ్రి, పులిననలినాస్తోకలనాప్రభూతిఘర్మ
సలిలసంసిక్తభిల్లయోషాప్రయాధ, కాను మోదకమారుతం బవ్వనంబు. 5

తే. పద్మినులఁ గూడి సంభోగపవనమునఁ, దనరుపున్నాగనికరసత్తములందు
భోగినులఁ గూడి హృదయానురాగమున భుజంగపతిజాలమచట నుప్పొంగుచుండు.

సీ. కరులు మేఘములు శీకరకదంబము వాన కీచకధ్వనులు భేకీరవములు
చెంచుముద్దియలమేసిరులు మెఱుంగులు మణిఘృణుల్ హరిధనుర్మంజురుచులు
చమరికావాలసంచలనముల్ పవనముల్ మృదులసాంకవమృగీమదము బురద
కపురంబునురువుసింగపుబొబ్బ లుఱుములు హిమజలపూరమిం పెసఁగువఱద

తే. హరినఖరదారితోన్మదద్విరదకుంభ, గళితముక్తావళుల్ వడగండ్లగములు
గాఁగ వర్షాగమంబు వైఖరిని దనరు, నవ్వనస్థలి దాఁటి యయాత్యాశుగతిని. 7

చ. చనిచని ధారుణీవిబుధచంద్రుఁడు ముందఱ నిండ నుబ్బఁగాఁ
గనుఁగొనె నక్రకర్కటకకచ్ఛపమత్స్యవిషద్విరోద్రమున్
ఘనతరరత్నజాలపరికల్పితభద్రము నిర్మలోర్మికా
నినదకదంబసంతతవినిద్రముఁ బశ్చిమదిక్సముద్రమున్. 8

ఉ. ధీవరకోటి కెప్పుడు నదీనము చేర ఘనుల్ వసించినన్
జీవన మిచ్చునన్యుఁడు ప్రసిద్ధి వహించినబాడబాగ్నియుం
డావనరాశిభూసురున కర్ఘ్యముఁ బాద్య మొసంగె నూర్మికా
పావననీరబిందువులు పాదయుగంబునఁ జిల్కరించుచున్. 9

క. వేలావలదేలాముల, జాలాఖిలసుమసమూహసౌరభలహరీ
లీలాకులబాలానిల, మాలావిలసనము లార్యుమది నలరించెన్. 10

చ. ఉదధిమహారవంబు లపు డుర్వీసురాధిపుఁ డాలకించి తా
మదిఁ దలఁచెన్ యదూద్వహునిమందిరదేశమునందు ముందుగా
సదములుదుందుభిధ్వనులు సాగెఁ గదా శుభసూచకంబులై
కొదవ యిఁకేమిలేక సమకూరెఁ బ్రయోజన మంచు నుబ్బుచున్. 11

చ. తటవిటపిప్రసూనకలితభ్రమరావళుల్ సుగీతముల్
పటుతరఘూర్ణితధ్వనులు భవ్యమృదంగనినాదముల్ సము
త్కటజలపక్షిరావములు కాంస్యపుఁదాళములై చెలంగఁగా
నటన మొనర్చుమానినుల నం దగి వీచిక లొప్పె నీరధిన్. 12

తే. హరిహయునివజ్రధారకు వెఱచి యమిత, వాహినీనాథుఁ డంచు నవార్వరిరాశి
యంటఁ జేరిక నిల్చినకొండ లనఁగ, నిసుకతిప్పయగుపులు సొంపెసఁగె నచట.

క. సందరమున నరుదెంచె ముకుందుని పెండ్లికిని బిలుచుకొని కరినిదుభూ
బృందారకుఁ గన్గొని యా,నందంబున నప్పయోధి నవ్వె ననంగన్. 14

తే. మీనవృశ్చికకర్కటమిథునమకర, హరివృషాగలు రాసులై యంబరమును
తెలుపు లింగలుఁ జెరయించుటకు యాసమ, నెంచె దైవజ్ఞమణియామహాసురుండు.

ఉ. వాటిక మించఁ బట్టుచు నవారిలోకములకేళిఁ దేలువో
మేలుగుగుబ్బచన్నుదోయి మీఁదియయంటులు జాతి యున్నవేఁ
జాలరిముద్దుగుమ్మ కుచంబులు బంగరుచెంబు లన్మదిం
జాలఁగ నిచ్చఁ గన్గొనియె ఛాందసుఁ డజ్జలరాశిచెంగటన్. 16

సీ. బహుతరవాహినీపరివృతుం డయ్యును గడు నబ్బురముగ భంగంబు నొందె
ఘనులకు జీవనం బొనఁగూర్చుచుండియు సంతతంబును గలుషత్వ మూనె

దవిలినమర్యాద దాఁటక యుండియుఁ బరిపరివిధముల భ్రమ వహించె
ద్విజసమూహముల కధీనమై యుండియు బాడబార్తిఁ గృశింపఁ బాలు పడియె
తే. గటకటా దైవ మెట్టునంటిఘనులనైనఁ, గట్టిఁడితనంబుచే వెతఁ బెట్టుచుండు
నంచు రత్నాకరునివిధం బెంచె నపుడు, పండితశ్రేష్ఠుఁ డైనయాబ్రాహ్మణుండు. 17
క. ఇతఁడే కమలావాసుం, డితఁడే తథ్యము సరస్వతీశుఁడు నితఁడే
క్షితి నబ్జాంకుఁ డటంచున్, గృతి నెంచెఁ ద్రిమూర్తులుగ సుధీవరుఁ డుదధిన్. 18
క. అని మది నెంచుచు భూసుర, తనయుఁడు వేవేగ నరుగుతఱి మార్గమునం
బున నొకచోఁ గనుఁగొనె శో,భన రైవతకాచలంబుఁ బ్రమదము మీఱన్. 19
సీ. అభ్రాపగాహాటకాబ్జపరాగసంఛాదితాఖిలరత్నసానుతలము
కిన్నరకన్యకాగీతరావామోదకటకచరద్ద్విపౌకశ్చయంబు
మండితోన్మత్తవేదండతుండదండోద్గీర్ణశీకరధారాభిషిక్తభూమి
హర్యక్షమృగయావిహారణపటుకిరాతాహ్వానఘోషగుహాంతరంబు
తే. ఘనమునీంద్రోత్తమాశ్రమనవరసాల, సాలకిసలయఫలరసాలోలబాల
శారికాకీరకోకిలచక్రవాక, హారినినదంబు రైవతకాచలంబు. 20
సీ. ఘనుఁ డెల్లను దానకం బగుధీరుండు ప్రతిదినకల్యాణభాసమానుఁ
డురుఫలంబులు విప్రవరులకు నిడుదాత హరి గజద్వేషుల కాకరంబు
కోరి వంశోద్ధారకుం డగుచతురుండు గోత్రవర్గములోన గురుతరుండు
వరవాహినుల కందు వెలయనియచలుండు కలితాగమస్థితి నలరుమేటి
గీ. యాధరాధీశుఁ డవనీసురాగ్రగణ్యుఁ, గాంచి కలరవరుతసూక్తిఁ గదియఁ బిలిచి
పూజ గావించె సరసమహీజకుసుమ, విసరములు మీఁద రాల్చి సంతసము మీఱ.
మ. ప్రకటస్ఫారవనాంతపారిజాతతరురంభాశక్రహేమాహ్వతా
దికసంశోభితమై సమస్తసుమనస్తేజస్సదామోదమై
యకలంకం బగుదేవతానగరిచాయం బోల్చి భూభూమిభృ
త్ప్రకరోత్తంసము విప్రవర్యునకుఁ జేతఃప్రీతి చేసెం గడున్. 22
సీ. నానాప్రసూనప్రలీనోన్మదాళీనతానమానములు గీతములు గాఁగ
జారుమారుతపూరితోరుకీచకనినాదములు చొక్కపుటుపాంగములు గాఁగ
ఫలరసకిసలయాస్వాదలోలుపఖగధ్వానముల్ కంచువాద్యములు గాఁగ
ఘనదరీతలఝురీకల్లోలమాలికాధ్వనులు మృదంగనాదములు గాఁగఁ
తే. గేరి నటియించుసరసమయూరికాక, దంబములు నర్తకులు గాఁగ డంబుమీఱ
గొలువు సేయుధరాధీశుచెలువు చూచి, సంతసం బందె నయ్యగ్రజన్ముఁ డపుడు.
చ. తనులతలు న్నితంబము లుదగ్రపయోధరముల్ ప్రవాళశో
భను గనుపట్టుమోవులును భాసురగండములున్ మణీద్యుతుల్

ఘనగజయానముల్ భ్రమరకంబులు సత్కలకంఠనాదముల్
దనరఁ జెలంగుసానులవిలాసము చూచె బుధేంద్రుఁ డుబ్బుచున్. 24

తే. వీనులకుఁ బండు వయ్యె నహీనమైన, వీనమధుపానపీనకులీనసూన
లీనసదలీనసంతానతానమాన, మానగంబున ధరణీసురాన్వయునకు. 25

తే. నాగకదలీకదంబపున్నాగశల్య, రోహితక్షశివాదులఁ బ్రోచి మఱియు
నాగకదలీకదంబపున్నాగశల్య, రోహితక్షశివాదులఁ బ్రోచు నద్రి. 26

ఉ. భిల్లసరోజలోచనలు పింఛపటంబులు గట్టి గట్టుపైఁ
జెల్లఁగఁ గ్రీడసేయ శశిబింబనిభాస్యలవన్నవల్ విరా
జిల్లెడునిష్కుటం బనుచుఁ జేరి కనెం బ్రభుదర్శనార్థమై
యుల్లమునందు నమ్మహీసురోత్తముఁ డుబ్బి హరింపఁ గోరుచున్. 27

సీ. నీలకంఠాకృతి నెఱిఁ బూని యానందతాండవం బాడుశిఖండితతులు
రామనామం బజస్రముఁ బఠించుచును సత్ఫలవాంఛ నలరెడుచిలుకగములు
సరసాగమస్థితు లరయుచుఁ గృష్ణలీలలఁ గేరుచుండుకోకిలకులములు
సుమనోభిరూఢిచేఁ జొక్కి మన్మథగురుసేవ సేయుమధువ్రతావలులును

తే. పరమహంసస్వరూపంబు సరవిఁ దాల్చి, బ్రహ్మపదబుద్ధిఁ జెలఁగుమరాళములును
గల్గియుండెడుచో వేఱె తెలుపనేల, యన్నగంబు మునిశ్రేణికాకరంబు. 28

తే. సదమలాహీనకటకుఁడు చంద్రధరుఁడు, నీలకంఠోల్లసితుఁడు మానితప్రాంశుఁ
డుశిరసుమనోవినుతపాదుఁ డగునతండు, విశ్రుతముగ గిరీశుఁడై వెలయు టరుదె.

ఉ. ఆనసుధాశనంబున విహారము సేయుచుఁ జూచె నొక్కచో
భూవిబుధాగ్రగణ్యుఁడు విభూషితశేషభుజంగమున్ జగ
త్పావనకారణాంగము నపారకృపారచితాంతరంగమున్
శైవభుజంగముం గపటదైత్యవిభంగము శంభులింగమున్. 30

ఉ. కాంచి తదీయమూర్తిఁ గుతుకంబున డెందమునందు నిల్పి యా
కాంచనగిర్భవంశమణికాంచనకుందకురంటకాదికా
న్యంచితసూనబిల్వదళపక్వఫలాగులచేతఁ బూజ గా
వించి దృఢానురాగమున వేడ్కఁ దొడంగ ననేకభంగులన్. 31

చ. జయజయ పార్వతీశ శివశంకర భూరిసమిద్ధ్యయంకరా
జయజయ నీలకంఠపురశాసనవంచితనీరజాసనా
జయజయ దేవదేవహరిసాయకనిత్యశుభప్రదాయకా
జయజయ లోకనాథసురచారణయక్షమునీంద్రకారణా. 32

దండకము. శ్రీమద్గిరీశాయ, ధీమత్ప్రకాశాయ, కాశాబ్జభేశానగాశాంబుధిప్రాకాశగంగా
సరిల్లోల కల్లోల మల్లీశరన్మేఘదాళీ మరాళీ సుధాపూర కర్పూర పాటీర డిండీర

వాగ్భామినీహార నీహార హీరాభదేహప్రభాశాలినే, శూలినే, శంభవే, దంభవైదండదైత్యాజినచ్ఛాదితోద్యత్కటోరస్థలోద్భాసినే, శైలసంవాసినే, వాసవాబ్జాసనోపేంద్రచంద్రోరగేంద్రాదికామర్త్య హేమావతంసాంచలాబద్ధ సుస్నిగ్ధహీరావళీధాళధళ్యప్రభాపూర నీరాజితాంచత్పదే, వారితోగ్రాపదే, తాపసవ్రాతచేతస్సరోజాత సంకేతసంచారలీలావిలోలప్రమత్తాళయే, రాజరేఖామయూఖోల్లసన్మౌళయే, శైలకన్యామహోరోజకుంభద్వయీలిప్త సంవ్యాప్తదీప్తాంగ రాగాతిసౌరభ్యసంవాసితస్ఫారదోరంతరాళాయ, సంగ్రామకేళీకరాళాయ, రంగజ్జటాజూటకూటస్థఝూళంఝుళారావ ధావద్వియద్వాహినీజాత సజ్జాతరూపారవిందాఘమారందపూరామితానందలీలాచలద్భృంగభేరీ యోఘమాధుర్యసంగీత నాదానుమోదాయ, శశ్వత్ప్రసాదాయ, పాదాంగదీభూత వాతాశనాధీశ భోగాగ్రభాగోల్లసత్పద్మరాగోపలోద్దామభాభాసమానాయ, సంరక్షితాశేష విద్వద్వితానాయ, నానాపయోజాతగర్భాండభాండచ్ఛటాపాట వాక్రాంతపూర్ణోదరానందినే, కేతనాగ్రస్ఫురన్నందినే, చంద్రకందర్పకోట్యర్బు దామంద సౌందర్య రేఖాంగసమ్మోహితానేకలోకాయ, సంవీతశోకాయ, పాకారినీలోపలాస్తోక శోభావిభాస్వద్గళాగ్రస్థితాఖిల కాకోలనీలప్రభాజాల సంవ్యాపినే, విద్విషత్కోపినే, భూపయఃపావకాకాశ యజ్వేందుభాస్వన్మరున్మూర్తయే, చారుసన్మూర్తయే, చంద్రచంద్రాతపాదభ్రసంశుభ్ర విభ్రాజితస్నిగ్ధభూత్యంగరాగాయ, గాఢానురాగాయ, వీతోగ్రతాపాయ, హేమాద్రిచాపాయ, సోమాబ్జమిత్రాగ్ని నేత్రాయ, సంస్తోత్రపాత్రాయ, సర్వాఘవల్లీలవిత్రాయ, సారారవిందాక్షబాణాయ, వారాశితూణాయ, వేదప్రమాణాయ, నిర్ధూలితారాతిపూర్వామరానేక పూర్వప్రదీప్రప్రతోళీవిటంకావళీదేహళీసాలశాలావిశాలారరాళిందవేదీ మహాసౌధసోపానవాతాయనశ్రేణయే, హరిసారంగశాబస్ఫురత్పాణయే, సంతతోద్యత్స్వసామర్థ్యలోకత్రిమస్తానవే, స్థాణవే, బాణదైత్యోత్తమత్రాణసంసక్తచేతోంబుజాతాయ, లోకప్రపూతాయ, శీతోర్విభృద్బంధవే, సత్కృపాసింధవే, బంధురానందసంధాయినే, దీనగేహాంగణస్థాయినే, శిక్షితాఖర్వగర్వాంధకారప్రసూనోజ్జ్వలత్కేతవే, విశ్వవిశ్వంభరాభారధౌరేయతాహేతవే, కైతవస్వాంతయుక్తాంధకద్విడ్ద్విషద్దైత్యప్రహారాయ, వీరాదివీరాయ, విజ్ఞానమూలాయ, విఖ్యాతశీలాయ, దక్షాధ్వరధ్వంసనాత్యుగ్రరౌద్రప్రతాపాయ, సత్యానులాపాయ, దేవాదిదేవాయ, దివ్యప్రభావాయ, సంగీతసాహిత్య నృత్తాదిధానప్రవీణాయ, వైవస్వతప్రాణసంహారణోజ్జృంభమాణాయ, దూరీకృతాంభోజసంభూతగర్వాయ, శర్వాయ, తుభ్యం నమస్తే నమస్తే నమః 33

క. పరమేశ నీస్వరూపము, సరసిజగర్భాదులకును సనకాదులకుం
గురుతుగఁ దెలియఁగ రాదఁట, ధరఁ బ్రాకృతజనుల కెట్లు తగ వగు నరయన్.

క. జగములలో నీ వుందువు, జగములు నీయందు నుండు సర్వము నీమూ
ర్తిగ భావించి మెలంగెడు, సుగుణుల కెప్పుడును నీవు సులభుఁడ వీశా. 35

తే. ఉరిడెపురు గెల్ల వేళల బురదలోనె, పొరలుచుండియుఁ బంకంబుఁ బొందనట్లు
జ్ఞాని యగువాఁడు సంసారసంగుఁ డగుచు, నెందు నేనియుఁ బంకంబుఁ జెందఁ డధిప.

చ. కలలసమస్తవస్తువులు గాంచినఁ దథ్యము గానికైవడిన్
మెలఁగుప్రపంచ మంతయును మిథ్య యటంచుఁ దలంచి యాత్మయం
దలరఁగ నిన్నుఁ గన్గొనుమహాత్ములు నిత్యవిభూతిఁ జెంది ని
శ్చలసుఖలీలఁ దేలుదురు సారతపోధనలోకకారణా. 37

ఉ. జ్ఞానవిహీనమానవుఁడు శాస్త్రము లెన్ని యెఱింగినన్ మిముం
గానఁ డొకించుకేనియును గాసర మేక్రియ విద్య నేర్చినన్
మేను మఱెంతదొడ్డయిన మిక్కిలి నేర్పు విస్తరిల్లఁగా
మ్రా నెగఁబ్రాఁకి పండ్లు దినుమార్గ మెఱుంగునె చీమకైవడిన్. 38

తే. జలఘటాదులయం దబ్జసారసాప్త, బింబములు పెక్కులగుచుఁ గాన్పించుభంగి
నిక్కముగ దేహులకు నాత్మయొక్కఁ డయ్యుఁ, బెక్కుదెఱఁగులఁ గనఁబడుఁ బ్రభవిష్ణ.

క. కర్మములఁ దవిలి కొందఱు, నిర్మలపరసౌఖ్య మెఱుఁగనేరక యెప్పుడున్
దుర్మతిఁ జెడుదురు వారల, కర్మంబుల కది మేర గలదు మహేశా. 40

తే. అనుచుఁ దన నేర్చు తెఱఁగున నభవుఁ గొల్చి, యచ్చోటు దొలంగి యరుగుచు నందునందు
వింతలెల్లను గనుఁగొని సంతసిలుచు, ద్వారకాపురి వేవేగఁ దఱియఁ జేరి. 41

క. ధరణీసురాగ్రగణ్యుఁడు, పరమానందమునఁ గాంచె బహుతరమణిగో
పురమున్ వైభవజితగోపురమున్ బానవవిభేదిపురముం జెంతన్. 42

ఉ. కాంచి పురంబుఁ జేరి మణికల్పితశిల్పకచాతురీకళా
భ్యంచితసౌధయూథరుచిరాకరసారరథాదికంబులుం
గాంచనగోపురంబులు సుఖప్రదవిప్రగృహేశగేహముల్
కాంచనగర్భవంశమణికిన్ స్ఫులపందువుగాఁగఁ జూచుచున్. 43

సీ. నీలజాలకజాలనిష్క్రాంతకాళికఘనసారధూపవాసనలచేత
నిరతస్వరతకళాపరవారయువతీమృదంగసంగీతనాదములచేత
నానాప్రసూనగంధానుసంధానసమాగతగంధవాహములచేత
జంద్రశాలాప్రదేశస్ఫురజ్జలయంత్రపతితశీకరకదంబములచేత

తే. ద్వారతోరణకుముదకల్హారసార, సారసామోదములచేత ధీరవరుఁడు
మార్గగమనప్రభూతశ్రమంబు దీఱి, యుల్లమున మొల్లమగు వేడ్కలుల్లసిల్ల. 44

సీ. మఖహోమనిఖిలాగమప్రణాదములచే భాసిల్లుభూసురావాసములును
గరిఘోటకాందోళికాశతాంగములచే వెలుఁగొందుభూభృన్నివేశములును

నవరత్నధనధాన్యవివిధవస్తువులచే బలితంబు లగువైశ్యభవనములును
గోశాక్షిగోష్ఠిసంకులములై సిరులచేఁ బొదలుచుండెడుశూద్రసదనములును
తే. సతతనర్తితనర్తకీజనసరత్న, కనకమంజీరఘంటికాధ్వనులచేత
వలను మీఱెడుబహువేశవాటికలును, జూచి యుప్పొంగె ధారుణీసురవరుండు.
తే. శంఖవరనీలకుందకచ్ఛపముకుంద, మకరపద్మమహాపద్మనికరములను
దనరునీరాజధానితో ధనదునగరి, సరి యగునె యంచు నవ్విప్రవరుఁడు పొగడె.
తే. కేల గిరి యెత్తునరబలశాలి యగుటఁ, జేసి పేరైనపర్వతశ్రేణులెల్ల
లీలఁ బెకలించి తెచ్చియీప్రోలఁ గోట, యిడెనో హరి యంచు బుధుఁ డెంచె నిభకులముల.
క. బంధురగతి నివ్వోటున, గంధర్వావళుల సీనఁగాఁ బోలుఁ జుమీ
సింధువుకాకెటు లబ్బెన్, సైంధవనామంబు లంచుఁ జర్చ యొనర్చెన్. 48
తే. కమలజావాస మెప్పుడు గలిగియుండు, విబుధలోకంబు నిబిడమై వెలయుచుండు
నాగవాసంబు మున్నె యున్నగరి నలరు, నౌర పౌరులు కిఁక నొండు గోరవలదు.
క. అని తలఁచుచుఁ జని భూసుర, తనయుఁడు వేడుకలు మీఱ దైత్యారినికే
తనభూమిఁ జేరి యొయ్యనఁ, దనరాక యదూద్వహునకుఁ దగ నెఱిఁగించెన్. 50
చ. విని హరి నీలవర్ణుఁ డరవిందభవాన్వయుఁ డోడితెం డటం
చును దగువారలం బనుప సూరిజనోత్తముఁ జేరి వారు వం
దనము లొనర్చి మిమ్మిపుడు దానవసూదనుఁ డాదరించి గొ
బ్బునఁ బిలుఁ డంచుఁ బంచె నృపపూజిత రమ్మిఁక నంచుఁ బల్కినన్. 51
తే. శౌరిఁ గన్గొనుభాగ్యంబు సంభవించె, నంచు నెంతయు సంతసం బాత్మ నలర
వారితోడ నెయవ్విప్రవరుఁడు కాంచ, నాంబరునిమందిరముఁ జొచ్చి యరుగునపుడు.
సీ. క్షీరవారాశివీచిక లంచు మది నెంచు హీరసోపానంబు లెక్కుచోటఁ
బ్రాన్నృష్టనాథునపంక్తు లంచుఁ దలంచు హరినీలభిత్తికల్ దఱియుచోటఁ
గ్రతుభుగ్గృహాధరకటకంబు లని యెంచుఁ గనకవితర్దికల్ గాంచుచోట
నమృతకాసారంబు లని యాత్మ నూహించు విధుశిలాతలములు వెలయుచోట
తే. నహికులేంద్రఫణాగ్రంబు లంచు నెంచు, వజ్రరాగకవాటంబు లలరుచోట
సాంద్రచంద్రాతపము లంచు సరవి నెంచు, విపులమౌక్తికసౌధంబు లమరుచోట.
సీ. పగడంపుగుంభ్రగంబములు బాజులు నిల్పి పన్నినముత్యాలపందిరులును
వరహరిన్మణిమయద్వారతలంబులఁ బాటిల్లుహీరకవాటములును
దతపుష్యరాగనిర్మితవిటంకములచే వెలయుక్రొన్నెలరాలవేదికలును
జకచకద్యుతులఁ గొంచక చెలంగి వెలుంగు మేలినీలపుఁ గుడ్యజాలకములు
తే. వజ్రరాగశిలావలికాంచలప్ర, లంబనవనవరత్నకదంబరుచిర
కనకసౌధాదికంబులు గడచి మిగుల, మోదమున రాజశుద్ధాంతమునకు నరిగి. 54

చ. కలకలనాదము ల్సెలఁగఁ గంసవిరోధికథాప్రబంధముల్
పలికెడునూత్నరత్నమయపంజరసంశ్రితకీరశారికా
వలులవినోదమై ఖరియవారితకౌతుకహేతుభూతమై
యలరఁగ నద్ధరామరకులాంబుధిచంద్రుఁడు కోరి చూచుచున్. 55

తే. పలుపుగలపట్టువెళ్ళచప్పరము లొరసి, మేటిపన్నీటివాఁగులు మించి మంచి
కప్పురపుటనంటిబోదెఁ గలయఁ బలచు, చలువచెంగల్వకేదారములును గడచి. 56

సీ. అభినవపద్మరాగాశ్మకవాటముల్ చారుహరిన్మణిద్వారములును
బటుపుష్యరాగసంఘటితార్గళంబులు లాలితహరినీలజాలకములు
భూరిశోభాపూర్ణహీరసోపానముల్ విపులచంద్రోపలవేదికలును
రుచిరగోమేధికప్రచురవలీకముల్ వివిధవైడూర్యవలభికలును

తే. సాంద్రముక్తాఫలామలచ్ఛాదనములు, పృథులజాంబూననాబద్ధభిత్తికలును
గలిగి దేదీప్యమానమై వెలుఁగుచున్న, భవ్యతరచంద్రశాలికాభ్యంతరమున. 57

చ. అపరిమితప్రసూననిఖిలాగరుజాపకసౌరభంబులుం
గప్పురపుధూపవాసనలుఁ గస్తురిగంధములున్ జవాదిని
ద్దపువలపుల్ బుగుల్కొనెడుదట్టపుదట్టుపునుంగుఁదావులున్
విపులగతిం దిగీశులకు విందు లనింద్యముగా నొనర్పఁగన్. 58

సీ. సైకపుజరబాజుచందువా నొదవిన మేలిముత్యాలజాలీలు వ్రేల
గొనబైనబంగారుగోడల నంటిననిలువుటద్దంపుగుంపులు వెలుంగ
బలుమానికపుఁగంబములఁ గదియించినకాంచనపాంచాలికలు నటింపఁ
జెలిమి త్తియంపుఁబందిరు లమర్చినపుంచిగందపుఁబట్టెకంకటులు మెఱయఁ

తే. బరిమళద్రవ్యములు నించి పరుస నిడిన, చంద్రకాంతపుగిండులు జానుమీఱ
నడపములు జాలవల్లిక లాదిరైన, విమలశృంగారవస్తుజాలములు నమర. 59

తే. కొలఁది మీఱినచిత్రలీలలఁ జెలంగి, యనుపమం బగునిద్దపుటట్టిలోనఁ
బసిఁడిగొలుసులపసల నిం పెసఁగుచున్న, మానికపుఁదూఁగుటుయ్యాలపైని గదిసి.

సీ. కనకకంకణఝుణత్కారం బలర నొక్క మదహంసయాన చామరము విసర
మణిమయముద్రికాఘృణులు పర్వఁగ నొక్క మానిని తెలియాకుమడుపు లొసఁగ
నురుపయోధరకుంభయుగళి యుబ్బఁగ నొక్క పణఁతుక రత్నవిపంచి మీటఁ
జరణమంజీరనిస్వనము లొప్పఁగ నొక్క సరసిజేక్షణ బరాబరు లొనర్పఁ

తే. గంబుకంఠి యొకర్తు గానంబు సేయ, భామ యొక్కతె బలుదప్పుపడిగఁ బూనఁ
జంపకామోద యోర్తు నిద్దంపుఁజికిలి, నిలువుటద్దంబు ముందర నిలిపి చూప. 61

తే. తరుణు లిరువురు భోజసుతాస్వరూప, లిఖితనవచిత్రఫలకముల్ వేడ్కఁ బూని
యిరుగడల నిల్చి కొల్వున నహీనవిభవ, జితపురందరుఁ డనఁదగి యతులగతిని. 62

సీ. విరిసరుల్ సుట్టి వావిరి నొయ్యారము మీఱ నొరగ వైచినసికయొఱపు చూప
నొలెవా టొనర్చినజిలుఁగుబంగరుడాలు తగటుదుప్పటి వింతసొగసు లీనఁ
దీరుగాఁ గొనగోట దిద్దిననిడుదకస్తురిరేక నొసలఁ గాంతులఁ జెలంగ
మెదిపి గొజ్జఁగినీటఁ బదనిడ్డనిద్దంపుఁగలపంపుమైపూఁత వలపు గులుక
తే. గొప్పముత్యాలచౌకట్లు కొమరుదేఱ, బవరిగడ్డంపుజిగితోడఁ దవిలి మెఱయు
హారకేయూరకంకణాద్యమితభూష, ణాంచితవిలాసుఁ డగుశౌరిఁ గాంచి యపుడు.

సీ. జయజయ కమలాక్ష సకలలోకాధ్యక్ష జయజయ నవనీతచౌర్యధుర్య
జయజయ గోవింద సాధితాహితబృంద జయజయ సంతతసదయహృదయ
జయజయ వనమాలి సారయశశ్శాలి జయజయ బుధనుతిజాలలోల
జయజయ వైకుంఠ సమరజయాకుంఠ జయజయ పుండ్రేక్షుచాపరూప
తే. జయ నిరంతరవల్లవీజనకుచాగ్ర, రచితరుచిరపరిమళప్రచురగంధ
సారసారంగమదఘనసారసాంక, వాంకితోరస్స్థలానంద హరి ముకుంద. 64

తే. అనుచుఁ గైవార మొనరించి యవ్విరించి, కులశిరోమణి విలసితజలదవర్ణు
చెలువునకు మది నానందజలధిఁ దేలి, యొనర మఱియును దీవన లొసఁగుటయును.

క. ఆవిప్రోత్తముఁ గన్గొని, గోవిందుఁడు భర్మడోల గొబ్బున డిగి సం
భావించి మ్రొక్కి లిడి యొక, పావనమణిపీఠి నునిచి భక్తి దలిర్పన్. 66

తే. సురలుదనుఁబూజ యొనరించుకరణి నతనిఁ, బూజగావించి కుశలంబు వొసఁగ నడిగి
వెసఁ బ్రసాదంబు వెట్టించి వీడెమొసఁగి, మృదులతల్పంబుపై నుంచి పదములొత్తి.

చ. వినయవివేకము ల్వెలయ విప్రకుమారునిఁ జూచి వెన్నుఁ డి
ట్లను నవనీసురేంద్ర యనయంబును మీరు వసించుచోటికి యే
జనపదభూమి యం దతఁడు సాధుజనాదరణుండె యిప్పు డే
పని కిట కేఁగుదెంచితిరి భద్ర మగుం దెలియంగఁ జెప్పరే. 68

క. అనవుడు హరిఁ గనుఁగొని యో, దినకరనిభ విను విదర్భదేశంబునఁ గుం
డిననగరి యేలుభీష్మక, జననాయకుఁ డొప్పు సకలజనసమ్మతుఁడై. 69

తే. అతనిపుత్త్రిక రుక్మిణి యనఁగఁ బరఁగు, కన్యకామణి గల దయ్యగణ్యపుణ్య
శీల నీకును బరిచర్య సేయఁగోరి, యొక్కశుభవార్త పుత్తెంచె నొనర వినుము. 70

క. మునివల్లభ దుర్లభమై, తనరెడుభవదీయచరణతామరసయుగం
బనిశము సేవింపఁగఁ గోరినదానఁ జెలంగి నన్నుఁ గృపఁ జూడు హరీ. 71

ఉ. కన్నియ కీక్రియం బలుకఁగాఁ దగ దంచుఁ దలంచెదేనియున్
మున్ను వరింపదే భువనమోహన యిందిర సుందరీజనుల్
చెన్నగునీవిలాసకులశీలబలామితరూపసంపదల్
కన్నులఁ గన్న విన్నఁ దమకంబునఁ గోరుట ధాత్రిఁ జిత్రమే. 72

చ. నిరతము తావకాంఘ్రియుగనీరజభక్తిఁ జెలంగుచున్న నో
పురుషవరేణ్య రుక్మి యనుబుద్ధివిహీనుఁడు క్రొవ్వి చేదిభూ
వరుఁ డనుదోసకారికి వివాహము సేయఁ దలంచుచున్నవాఁ
డరయఁగ నక్కపోతునకు నబ్బునె బెబ్బులిసొమ్ము కింతయున్. 73

క. ఉడుగనియాసలఁ దమ నెయ్యొడ నమ్మినసాధుజనుల నేఁచెడుఖలులన్
దొడరి వధింపక యూరక, విడువరుగద యెందునైన వీరవరేణ్యుల్. 74

తే. తడయఁ బనిలేదు వేవేగఁ దరలి వచ్చి, కలన శిశుపాలమాగధాదుల జయించి
రాక్షసవివాహమునఁ బయోజాక్ష నన్నుఁ, గైకొనుము శౌర్య మెంకువగా నొనర్చి.

తే. రాజశుద్ధాంతసౌధాంతరమున మెలఁగు, నిన్ను నే క్రియఁ దేవచ్చు నిఖిలబాంధ
వుల వధింపకకా కని తలఁచెదేని, విను ముపాయంబు చెప్పెద వనజనయన. 76

క. కులదేవయాత్ర యొనరిచి, వానుగఁ బురి వెడలి శివునివనితకు మ్రొక్కం
జెలఁగి తమవారు పంపుదు, రీమిం బెండ్లికిని ముం దహీనచరిత్రా. 77

తే. అట్లు శివవల్లభకు మ్రొక్క నరుగుతఱిని, సరగఁ బఱతెంచికొనిపొమ్ము కరుణఁ జేసి
కాక నీమది నశ్రద్ధగాఁ దలంచె, దేని నామీఁదిపని నాకె తెలియుఁ జుమ్ము. 78

మ. అని నీచెంగట విన్నవింపు మని యయ్యబ్జాస్య పుత్తెంచె నో
జననాథోత్తమ జాగు వల్దిఁకఁ జమూసంఘంబుఁ గూడి గొ
బ్బున వేంచేయుము కుండినేంద్రసుత నంభోజాతనేత్రం జగ
జ్జనసంస్తుత్యచరిత్రఁ గైకొనుటకున్ సంతోషచిత్తంబునన్. 79

క. ఆకాంతాజనరత్నము, నీకుఁ దగుం దగుదు వీవు నృపకన్యకకున్
మీ కిరువురకుం గూర్చిన, యాకమలజుఁ బోఁడజాడ నలవియె పొగడన్. 80

క. ఓ చక్రధర నిజంబుగ, భూచక్రమునందుఁ గల్గుపొలఁతులు తులగా
రాచక్రస్తనితో మఱి, యాచక్రియుఁ బొగడఁ జాలఁ డబలగుణంబుల్. 81

క. వన్నెలనెల వన్నెలఁతుక, వెన్నెలదొర కళ యనన్ భువిన్ విలసిల్లున్
కన్నులు విరిదమ్ములు చెలి, కన్నులు తుల యొందుఁ జెంద రంబుజనాభా. 82

క. కుందము లాదంతము లర, విందము లాపదము లుదధివిలసద్వీచీ
బృందము లావళు లలరు మి, ళిందము లాకుంతలములు లీలావతికిన్. 83

సీ. భృంగముల్ పింగముల్ తుంగగంగాసరిద్భంగముల్ మత్తవక్రాంగములును
జిందముల్ కుందముల్ గుందరేందీవరబృందముల్ వికచారవిందములును
క్షీరముల్ కీరముల్ సారసౌరభ్యకల్హారముల్ ఘనఘనసారములును
వ్యాళముల్ శైలముల్ శ్రీల నోలాడుమృణాలముల్ చంపకజాలములును
తే. దల యగునె దానికచమధ్యనళినసుయాన, గళరదననేత్రముఖహాసలలితవచన
కరపదస్తనధరోమాళిగురుకుచభుజ, నాసలను బోల్ప నింతైన నలిననయన. 84

తే. అబ్జబింబోపమానంబు లగుచు లోచ, నాధరంబులు వదనంబు నలరుఁ జెలికి
కోకనదవిభ్రమంబు గైకొని యురోజ, నాభికలుఁ బదయుగ మొప్పు నలినముఖికి.

సీ. విశ్వంభరాకృతి వెసఁ బూనె జఘనంబు హరివిలాసస్ఫూర్తి నలరెఁ గౌను
కనకాంశుకఖ్యాతిఁ గర మొప్పె మెయిచాయ విధుమనోహరవృత్తి వెలసె మోము
శ్రీవరాకారంబుఁ జెందెఁ గర్ణయుగంబు కృష్ణశోభారూఢిఁ గేరెఁ దుఱుము
చక్రిలావణ్యంబు సరవిఁ గైకొనె నారు దంభవ్యాకరలీలఁ దనరె గళము

తే. సరసిజాక్షికి సకలాంగసౌష్ఠవంబు, ప్రణుతి యొనరింప నీరీతిఁ బరఁగునపుడు
మానసంబునఁ దుది లేనిమమత మీఱఁ, గుధరధర నిన్ను వరియింపఁ గోరు టరుదె.

క. హరిణీనిభమణివిరచిత, హరిణీప్రభనయనవిజితహరిణీసభయా
హరినీలవేణిచెలువము, హరినీరజభవులకైన నలవియె పొగడన్. 87

సీ. అరుణాధరోష్ఠి యయ్యబలాశిరోమణి చంద్రబింబాస్య యాజలజగంధి
మంగళగాత్రి యామదనవైభవలక్ష్మి సౌమ్యభాషిణి యావిశాలనేత్ర
గురుకుచకుంభ యాపరభృతోజ్జ్వలకంఠి కవివర్ణనీయ యాఘననితంబ
మందగామిని యాసమంచితహరిమధ్య పటుతమోవేణి యాపల్లవాంఘ్రి

తే. రుచిరకేతుప్రకాశ యారుక్మవర్ణ, గావున నుదగ్రశుభసుఖకారణ మగు
ఫలము చేకూరు టరుదె చెల్వారదాని, యవిరళానుగ్రహ మొకింత దవిలెనేని.

తే. నదము పొక్కిలి మృదుకోకనదము పదము, దరము కంఠంబు నలినసుందరము కరము
ధరము జఘనంబు నవవారిధరము తుఱుము, తర మెహరిమధ్యఁ బ్రణుతింపధరణినాథ.

ఉ. డంబుగదే పిఱుంద పగడంబుగదే జిగిమోవి చంద్రఖం
డంబుగదే కపోలము జడంబుగదే నడ మన్మథాగ్రకాం
డంబుగదే కటాక్షము గుడంబుగదే నుడి మేటితేఁటితం
డంబుగదే కచంబు నిబిడంబుగదే మెయికాంతి యింతికిన్. 90

సీ. కనకాంగిముద్దుమోమంబు పద్మము సేయుఁ గలకంఠిగళము శంఖంబు సేయుఁ
గామినీమణిజిల్గుఁగౌ ననంతము సేయుఁ గొమ్మకన్బొమదోయి కోటి సేయుఁ
జపలలోచనవిలాసం బచింత్యము సేయు శుకవాణికటి మహాక్షోణి సేయు
మధురోష్ఠినాభి నిమ్నతసాగరము సేయుఁ బూఁబోణిమేచాయ భూరి సేయు

తే. నామధేయంబు రుక్మిణి నాఁగఁ బరఁగుఁ, గావున నధీశ వేనోళ్లు గల్గినట్టి
యహికులాధీశ్వరున కైన నలవి గాదు, చెలువచెలువంబు గణుతించి విలువసేయ.

క. బింబోష్ఠికురులు హరినీ, లంబుల మదపుష్పలిట్కులంబుల ఘనజా
లంబులఁ జమరీమృగవా, లంబులడం బలరు శైవలంబులఁ గేరున్. 92

మ. జలజాతావళి నేఁచుదుష్కృతముచేఁ జాలం గళాహీనుఁడై
తలఁకన్ జంద్రుఁ డటంచు లోకు లెపుడుం దన్నాడ రోషించి వె

న్నెలతోఁ డాచెలివక్త్రమై వెలసి పూన్కిం దాని నేత్రాంబుజం
బులు కాంతిన్ విలసిల్ల సంతతకళాపూర్ణుండు గాఁబోలు స్వామీ. 93

క. గణుతింపఁగ మధుపానపు, గుణ మెక్కుచు దిగుచు నుండుకుసుమాస్త్రునిసిం
గిణివిండ్లు దగునె తరుణీ, మణికన్బొమలకు భువిన్ సమం బొనరంపన్. 94

మ. క్షయరుక్పీడితుఁడున్ గళంకియు ఘనస్వర్భానుదంష్ట్రిక్షత
ప్రయుతాభీలవిషానలుండు శశి చెప్పన్ రోఁత తచ్చంద్రికల్
ప్రియ మెట్లంచుఁ జకోరముల్ మిగులుకోర్కిన్ హాసచంద్రాతపో
చ్ఛ్రియభామాముఖకైరవాప్తుని భజించం బోలు నేత్రంబులై. 95

చ. కిసలదళాక్షినాస నవగంధఫలిన్ విరియించుమించుట
ద్దెసలఁ గరంబు సోఁకుటనె తద్దయు మాయఁగఁ జేయుఁ జెక్కు లా
రమణిశ్రుతిద్వయంబు తలరన్ నవసంఖ్యల నెన్న నున్మద
భ్రమరశిరోజముద్దునుఁబల్కులు సారెకుఁ గేరుఁ జిల్కలన్. 96

సీ. జలజాక్షి పెదవితో సాటి నొందకయేమొ నెఱిబింబఫలము మాధురినిఁ బాసెఁ
బికవాణి యధరంబునకు నీడు గాకేమొ విద్రుమంబు క్రయింప విలువఁదెగఁ
జెలువవాతెఱతోడఁ దులఁ రాఁ గలుగకేమొ పద్మరాగము శిలాప్రాయ మయ్యె
బోఁటిరదచ్ఛదంబునకు నోడుట నేమొ బంధుజీవకము నిర్గంధ మయ్యె

తే. విమలమాధుర్యయుక్తమై వినుత దెగక, దృఢశిలాప్రాయమును గాక దివ్యగంధ
బంధురంబయి సురుచిరప్రభల నమరు, దానికెమ్మోవి మరునిపూఁదేనెబావి. 97

క. పలువరుస మొల్లమొగ్గలు, బలువరుసల గెల్వఁజాలుఁ బైదలిలేన
వ్వులు పున్నమవెన్నెలలన్, వెలిగా నొనరించు నెపుడు విశ్వాధీశా. 98

తే. చెలువకంధరక్రముకంబుఁ బలువిధముల, వ్రక్కలుగఁ జేయుదక్షిణావర్తశంఖ
మింతికంఠంబునకు నోడియేమొ భీతిఁ, గళవళంబున మొఱ సేయఁగాఁ దొడంగె.

క. రతిమనసిజకేళీవన, సతతవిరాజితరసాలశాఖాయుగ మ
య్యతివభుజయుగము తుదలన్, వితతంబుగఁ బల్లవములు వెలఁదుకపాణుల్. 100

సీ. చంద్రయోగమునకుఁ జాలఁ దల్లడమంది కవ వీడి పాలుజక్కవలు తులయె
తలరుహిమాంబుధారలు సోఁకి పస దప్పి మెలఁగురాజీవకుట్మలము లీడె
విమలవజ్రప్రహారము లెంతయు నెదం దలఁకెడుగిరిశృంగములు సమంబె
కరముసొంపగుభద్రగంధవహోద్ధతిఁ జలియించుదాడిమఫలము లెనయె

తే. నన్నెగాఁ జంద్రహిమజలవజ్రహార, భద్రగంధవహోద్ధతిఁ బరఁగుమండి
కదిసి పస గల్గి తలఁకక కదల కెపుడుఁ, జెన్నుమీఱెడు చెలిగుబ్బచన్నులకును.

చ. వెలయఁగ నాభికాబిలము వెల్వడి సిబ్బెపుగబ్బిగుబ్బలన్
మలయమహీధరాగ్రములమాటున నీటువ నిల్చి వాసనల్

గళ్లవలియూర్పుఁదెమ్మెరలుఁ గైకొనులీల బిలేశయంబనం
జిలుకలకొల్కి యూరువిలసిల్లుమనోహరకాంతివైఖరిన్. 102

చ. అనుపమనీలలాలితనిజాలకజాలకజిల్గుఁగొనుతో
నెనఁ గనఁ గోరి చేరి కడునిచ్చలు నిచ్చలుమీఱఁ బోరి యా
య్యనువున నోడి భీతి మది నానఁగ నానఁ గలంగి కాన కేఁ
గెను హరి యట్లు గానియెడఁ గేసరికేసరియొప్పుగావలెన్. 103

క. వలు లలరుమత్తదంతా, వళికుంభస్తనయుగళికి వనధితరంగా
వళులఁ జలనంబు గలతవు, నిలువెల్లన్ విషమటంచు నిందించి కడున్. 104

తే. తరుణియూరుద్వయంబుతోఁ గరికరములు, వాద మొనరింపఁజాలక వంగిపోయె
కములగర్భంబు లింతిజంఘలకు నోడి, వేగఁ దృణమూని లలనించె వెన్ను చూపి.-

తే. కమలపత్త్రాక్షశంఖచక్రములు నీకుఁ, గరములందుండుగాని యాతరుణి కెపుడు
నలరుచుండును పదములం దరసి చూడ, సకలశుభలక్షణాంగి యాచంద్రవదన..

శా. ఆకాంతామణి యాబుగద్విరదకుంభాంచన్మహోరోజ యా
రాకాచంద్రనిభాస్య [illegible]మణి యారాజీవపత్త్రాక్షి యా
శ్రీకారోపమకర్ణ యాచెలువ యాశృంగారవారాశి యా
లోకస్తుత్యచరిత్ర నీకుఁ దగుఁ బల్కుల్ వేయు నింకేటికిన్. 107

చ. అనుటయు శౌరి సంతసిలి యా ననసీసుగనర్య తథ్య మీ
వనినతెఱంగు భీష్మకధరాధిపపుత్త్రివయోవిలాసముల్
మును విని డెంద మాభువనమోహనవిగ్రహపైనె యుంచి యే
పనులయెడం దలంతు దృఢభక్తుఁడు నన్నుఁ దలంచుకైవడిన్. 108

ఉ. కన్నియయాప్తవైభవము కన్నులఁ గట్టినయట్లు యుంచు వి
ద్వన్నుత యుక్తి సేయునహితక్రియ లన్నియు మున్నె విందు నిం
కెన్నియు నేల భీష్మకనరేంద్రునిప్రోలికి నచ్చి వైరులన్
ఖిన్నులఁజేసి పోఁ దతిమి నీలకచన్ వరియింతుఁ గూరిమిన్. 109

సీ. ఆతటిల్లతదేహ మభినవలీలలఁ గదిసి యుండనిఘనాభ్యుదయ మేల
యాచకోరకనేత్రతో చెల్మి యొదవనిచెలువంబు లగురాచచిన్నెలేల
యాపయోధరవేణిదాపున మెలఁగనినిత్యమహీభృదౌన్నత్య మేల
యాసరోజానన యలర భాసిల్లనిప్రచురంబు లగునినప్రభలవేల

తే. బాల నేవేళ నెద నిడి పరమహర్ష, జలధి నోలాడనుండెడుసకలరాజ్య
వైభవం బేల కరిహయవర్గ మేల, ధరణిసురవర్య యెన్నిచందముల నరయు. 110

క. అని పల్కి యాక్షణంబునఁ, దనుజకులారాతి దా విదర్భావనికిం

జన నుద్యోగం బొనరిచి, తనపంపున సూతుఁ డైనదారుకుఁ డెలమిన్. 111

తే. సైన్యసుగ్రీవమేఘపుష్పకవలాహ, కంబులను ఘోటకంబులఁ గట్టి గరుడ
కేతనం బెత్తి యాయుధవ్రాత ముంచి, తేరు వేవేగ నంరించి తెచ్చుటయును. 112

క. ద్విజరాజవంశచంద్రుఁడు, ద్విజకులచంద్రున కనర్ఘదివ్యాభరణ
వ్రజవసనాదులు కడు నిడి, విజయరథం బెక్కి చనియె విప్రుఁడు దానున్. 113

క. అని మునిజనులకు సూతుఁడు, వినిపించినరీతిఁ బ్రీతి వెలయఁ బరీక్షి
జ్జనపతికి శుకుఁడు దెల్పిన, విని మఱి యటమీఁదికథయు వినఁగోరుటయున్. 114

మ. శరదిందూపమదేహనిర్జితవిపక్షవ్యూహ కైలాసభూ
ధరవిభ్రాజితగేహ దీనజనసంత్రాణామితోత్సాహ భా
స్వరగోవల్లభవాహ పర్వతసుతాంచన్మోహపాపావళీ
శరదాభ్యున్నతగంధవాహసుమనస్సంఘాతనిర్వాహకా. 115

క. శారదనీరద నారద, పారదఘనసారహారపాటీరసుధా
హీరధరాభవరస్మిత, శారదయాపూరదీనజనమందారా. 116

మాలిని. జలనిధివరతూణా సత్యవాక్యప్రమాణా
జలజనయనబాణా సంహృతాంభోజబాణా
సలలితగుణసీమా సారసంగ్రామభీమా
బలవదరివిరామా భక్తచిత్తాబ్జధామా. 117

గద్య. ఇది శ్రీమత్కుక్కుటేశ్వర వరప్రసాదలబ్ధ కవితాసామ్రాజ్య ధురంధర కౌండి
న్యసగోత్రపవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్ర బుధజన విధేయ తిమ్మనామ
ధేయప్రణీతం బైనరుక్మిణీపరిణయం బను శృంగారప్రబంధంబునందుఁ జతుర్థా
శ్వాసము.

పంచమాశ్వాసము.

శ్రీకరతూణీకృతర
త్నాకరభీకరగజాంధకాసురదళనా
స్తోకపరాక్రమవిలస
ద్గోకర్ణవిభూషితాంగ కుక్కుటలింగా. 1

వ. అవధరింపుము సూతుం డమ్మునిశ్రేష్ఠుల కెఱింగించినతెఱంగున శుకుండు పరీక్షి న్మహీకాంతున కవ్వలికథావిధం బెఱింగింపం దొడంగె నట్లు కృష్ణుండు కుండిన నగరాభిముఖుండై చనిచని. 2

ఉత్సాహ. ముదముతోడ నేకరాత్రమున విదర్భభూమికిన్
గదియ నేఁగ నత్తెఱంగు కామపాలుఁ డంతయున్
మది నెఱింగి వాహినీసమాజయుక్తుఁడై చనెన్
కదనభేరికల్ చెలంగఁ గంసవైరివెంబడిన్. 3

పంచచామరము. మురారియానతిన్ మదిం బ్రమోద మూని యంతటన్
ధరామరుండు రుక్మిణీనితంబినీమణీగృహాం
తరాళసీమఁ జేరి నిల్వఁ దన్ముఖానుమోద మా
నరాధినాథపుత్త్రి గాంచి నవ్వుమో మెలర్పఁగాన్. 4

ఉ. దిగ్గున లేచి విప్రకులధీమణికిం బ్రణమిల్లి జాళువా
నిగ్గులు దేఱుపీఠమున నిల్చి కరంబులు మోడ్చి యాత్మలో
నగ్గల మైనకోర్కె లలరారఁగ ని ట్లను నోబుధేంద్ర యా
దిగ్గజరాజతుల్యుఁ డరుదెంచెనొ లేదొ వడిన్ వచింపుమా. 5

తే. అలకళానిధిరాక కుత్పలము లాస, నొందుక్రియను మదీయనేత్రోత్పలంబు
లోకళానిధి వినుము నీరాక కిప్డు, నెదురుచూచుచు నున్నవి ముదము మీఱ. 6

మ. రమణన్ విప్రుఁడు శౌరిపట్టణము చేరం గల్గెనో లేక మా
ర్గమునం జిక్కెనొ వెన్నుఁ డీపనికి నేరం బెన్ని రాఁడయ్యెనో
విమతశ్రేణితలంపు విస్తరిలునో వేంచేయునో యంచుఁ జి
త్తమునం గుందుచు నుంటి నింతదడవున్ ధాత్రీసురేంద్రోత్తమా. 7

క. ద్విజవర నీ వరిగినపని, గజిబిజిసేయు చనెనో నిన్నుఁ గన్గొని వికచాం
బుజనయనుఁ డాదరించెనో, నిజసరణి యెఱుంగఁ బల్కు నెవ్వగ దీఱన్. 8

క. అని ఘన మగుచంచలబు,ద్ధిని నాపని విన్నదాఁకఁ దివిరెడుకన్యా
జనమణిఁ గన్గొని భూసుర, తనయుఁడు నగి పల్కె వినుము తగ నీయాజ్ఞన్. 9

సుగంధివృత్తము కామినీమణీమణిప్రకల్పితేందుశాలికా
స్తోమహేమధామదివ్యధూపధూమసౌరభో
ద్దామసామజాశ్వసంతతప్రకాశమైనయా
సోమవంశధామువ్రోలు చొచ్చి యందు నొక్కెడన్. 10

సీ. తళుకుఁజెక్కులఁదగద్దగలపై ముత్యాలచౌకట్లనిగనిగల్ చౌకళింపఁ
దెలిదమ్మిరేకులఁ దెగడుగన్నవకాలు జొలకనవ్వులకాంతిఁ గలసి మెలఁగఁ
బెనుమొగుల్ జిగిమించుతనుకాంతితో మేల్మిపసిఁడిదుప్పటిసిరుల్ బలసి మెఱయ
నలుతమించినమొల్లసరులసౌరభముచందనపుమేపూఁతవాసనల నెదుర

తే. నుదుటఁ గస్తూరిరేఖసొంపొదవి పొదల, దివ్యమణిభూషణద్యుతుల్ దిశలఁ బర్వ
భువనమోహనశృంగారపూర్ణుఁ డగుచు, నలరుమురవైరిఁ గన్గొంటిఁ గలువకంటి.

క. పున్నమచందురుఁ డనఁదగు, వెన్నుని నటఁ జూచి నీదువృత్తాంతం బా
పన్నగరిపుకేతనునకు, విన్నప మొనరింప హాసవికసితముఖుఁ డై. 12

క. నీసుగుణరూపయౌవన, భాసురసుకుమారతలకుఁ బలుమఱు మది ను
ల్లాసము నొంది ముకుందుఁడు, మీసంబులు దువ్వె రిపులమీఁదం దరుణీ. 13

తే. కనకభూషణమణిగణఘనవాంబ, రాదికము నా కొసంగి దా నపుడె కదలి
వాఁడె వేంచేసె రిపులఁ బోవంగఁ దఱిమి,నిన్ను వరియించు నిఁకఁ జూడు నీరజాక్షి.

క. వనితా నీభాగ్యవశం,బున నిపు డాచెలువుఁ డబ్బె భోగీశ్వరుఁడున్
వినుతింపఁ గలఁడె యాతని, ఘనతరసుకుమారరూపకాంతిప్రతిభల్. 15

తే వానియాకార మారమావరకుమార, మారమాధవధవళాంశుమానితంబు
వానిసామ్రాజ్య మాస్వరావాసవాస, వాసవాంబరవాసగప్రహాసకంబు. 16

సీ. విరిదమ్మిరేకులసిరి మించుకనుదోయి నిండుఁజందురుఁ దేరునెమ్మొగంబు
హరినీలముల నేలుతరమైన మెయిడాలు గజతుండరుచిరంబు భుజయుగంబు
మించుటద్దపునిద్ద మెంచులేఁజెక్కులు మేలుసంపఁగిమొగ్గఁ బోలునాస
మొల్లమొగ్గలకాంతిఁ దెల్లజేయురదాళి కంబుపమానంబు కంఠతలము

తే. పటుకవాటంబుతో సాటిఁ బరఁగుఱొమ్ము, చిగురుటాకులసొంపెల్లఁ దెగడువడుగు
లహహ కృష్ణునిసౌందర్య మరిది పొగడ, నహికులాధ్యక్షునకుఁ బితామహునకైన.

ఉ. చెప్పెడిదేమి యావిభునిచెల్వము గాంచినఁ గమ్మఁదేనియల్
చిప్పిలు ముద్దుఁబల్కులును జెన్నగు గానము విన్న యంతలో

ముప్పిరిగొన్న మోహపుసముద్రములోపల నీఁదుచుండి యా
రొప్పులకుప్ప లైనదివిజోత్తమకన్యకలుం గరంగరే. 18

తే. వేయిదెఱఁగుల నయ్యదువీరుచెలువు, పూని వినుతింప నేటికి వానిఁబోలి
యంబుజారాతి తా విధుఁ డనఁగఁ బరఁగె, వలవసంతుఁడు మాధవుఁ డనఁగఁ దనరె.

తే. అనినవిని యాత్మ నుప్పొంగి యవ్వరాంగి, పెన్నిధానంబుఁ గన్గొన్నపేదయట్లు
తనమనోరథ మీడేఱె నని తలంచి, విప్రకులశేఖరుని గారవించి పలికె. 20

(మ) ధరణీదేవకుమార నీమహిమ చిత్రం బెన్న నిద్ధాత్రి నె
వ్వరికిం జెల్లు నమందయాన మొనరన్ ద్వారావతిం జేరి భా
స్వరలీలన్ మహిపావరోధము ప్రవేశంబై జగత్కారణున్
బరమాత్మున్ హరిఁ దోడితెచ్చితివి మద్భాగ్యాధిదైవంబవై. 21

(క) కన్నియతలఁ పిది యెంతని, యెన్నక కారుణ్యదృష్టి నీక్షించి తగన్
వెన్నునిఁ దోడ్కొనితెచ్చిన, ని న్నే క్రియఁ బ్రస్తుతింప నేర్తు మహాత్మా. 22

(క). ఆరయ నీఋణ మింతయుఁ, దీరుపఁ గా నేర వసుమతీసురవంశో
ద్ధారక యూరకయె నమస్కారముఁ గావింతు భక్తి గడలుకొనంగన్. 23

తే. అని నమస్కార మొనరించె నంత రామ, కృష్ణ లేతెంచి రని విని కేవలప్ర
మోదమునఁ దూర్యఘోషముల్ మొరయ భీష్మ,కుం డెదుర్కొనిపూజించి కోర్కులలర.

చ. నగరికిఁ దోడితెచ్చు నెడ నవ్యకుతూహలహృత్సరోజలై
మగువలు తత్తఱించుచును మాధవుఁ గన్గొనఁగోరి చేరి కెం
జిగినునువాతెఱల్ గదలఁ జేతులు ద్రిప్పుచు నుండి రప్పు డా
సొగసులు చూచి డెందములఁ జొక్కుచు జాణలు మేలుమే లనన్. 25

చ. కలికి యొకర్తు కన్గవను గస్తురి దిద్ది లలాటపట్టికం
జెలువుగఁ గజ్జలం బిడి కుశేశయలోచనుఁ జూడ వచ్చె ను
గ్మలి మఱియొర్తు వేనలిని గంధము మెత్తి మిటారిగుబ్బలన్
గలయఁ బ్రసూనమాలికలు గట్టి హరిం గనఁ జేరెఁ గేరుచున్. 26

చ. పొలఁతుక యొర్తు నవ్యమణిభూషణముల్ ధరియించు చుండి యా
నలినదళాక్షుఁ గన్గొనఁ జనన్ వలె నంచును దత్తరంబుతో
గళమునఁ గాంచియున్ జెలుఁగుఁగొనునఁ దీఁగెయు వేణి నందియల్
వలయసమూహముల్ పదములన్ వెసఁ బెట్టుకవచ్చె నిచ్చలున్. 27

తే. వీడి జీరాడుపెన్నెఱుల్ గూడఁబట్టి, తత్తఱంబున హరిఁ జూడఁ దరుణి యొర్తు
సరగఁ బఱతెంచులా గొప్పెఁ జామరంబు, పూని శౌరికి విసరఁ బోలు నన్నఁగ.

ఉ. కంచెల విప్పి యొర్తు తనగబ్బిచనుంగవపైని వాసనల్
మించుమృగీమదంబునఁ దమిన్ మకరీమయచిత్రపత్రముల్

కొంచక వ్రాయుచుండి యదుకుంజరుఁ గన్గొనఁ జేర షట్పదా
భ్యంచితపుష్పమంజరులు బాగుగఁ గానుక దెచ్చెనో యనన్. 29

ఉ. బంగరుతమ్మిమొగ్గ లొకభామయురంబున నించి వేడ్క ను
ప్పొంగుచుఁ గౌరవాప్తకులభూషణుఁ గన్గొనఁ జేరఁ జూడ ని
న్నుం గనుఁగొన్నయంతనె మనోభవుఁ డక్కున దమ్మితూపు లే
యంగఁ దొడంగె నంచు నసురారికిఁ జూపఁగ వచ్చినట్లు వడిన్. 30

సీ. మృగమదామోదముల్ జగతి నంతట నిండ గడగడ సైకపునడుము వడఁకఁ
బదములనందియల్ పలుదెఱంగుల మ్రోయఁ గనకకంకణములు ఘల్లనంగ
కుసుమమాలికలు కుచాగ్రములపై నర్తింప జడకటిసీమపైఁ జవుకళింపఁ
దాటంకదీధితుల్ తళుకుఁజెక్కులఁ గ్రమ్మ గరుసంపునడకలు గడలుకొనఁగఁ
తే. జిలుఁగుచెంగావిపావడ చిందులాడ, నెమ్మొగంబున నవ్వువెన్నెలలు పర్వ
నొకసరోజాతపత్రాక్షి యుల్లసిలుచుఁ, జేర వేవేగఁ జాణూరవైరిఁ జూడ. 31

ఉ. గొల్లమెఱుంగుఁబోండ్లు జిగిగుబ్బలఁ గ్రుమ్మినట్లొమ్ముకం దిఁకం
దెల్లమిగాఁ గనంబడఁగ నేర దచించు వసించి యత్తఱిన్
హల్లకపాణి యొర్తు దనుజారియురంబున నించెఁ దావులన్
మొల్లము మీఱుచున్న గిరిమొల్లసరంబులు కౌతుకంబునన్. 32

తే. చిత్తరి యొకర్తు దోయిట ముత్తియంపు, సేసఁ బ్రాలిడి యావృష్ణిభాసురారి
శిరముపై నించెఁ గోరిక చెంగలింప, రమణఁ దలఁబ్రాలు వోయుచందమున నపుడు.

చ. గొనకొని వీథివీథులను గుంపులు గూడి దరస్మితాంచితా
నన లగుచున్ నిరంతరకనత్కనకాభరణప్రసక్తనూ
తనమణిదీప్తిదీపికలఁ దద్దయుఁ దేటమిటారిచూపులన్
వనజదళాయతాక్షులు నివాళు లొసంగిరి కంసవైరికిన్. 34

సీ. కలికిరో యీతఁడే కులుకుఁబ్రాయపుగొల్లకన్నెల వలపించువన్నెలాఁడు
లలనరో యీతఁడే చెలఁగి నందవధూటిమ్రోల నాడెడుజగన్మోహనుండు
తరుణిరో యీతఁడే ద్వారకాపురమర్త్యకోటులకెల్లఁ దంగేటిజున్ను
తెఱవరో యీతఁడే దేవకీవసుదేవు లున్నతంబుగఁ గన్నపెన్నిధాన
తే. ముబల యీతఁడె బృందావనాంతరప్ర, చారభిల్లనితంబినీచారుదృక్చ
కోరరాకాసుధామయూఖుం డటంచు, నెంచి దీవించి సేసలు నించి రపుడు. 35

క. తగు నీచెలువుఁడు భీష్మక, జగదీశ్వరసుతకు భోజజనపతిసుతయుం
దగు నితనికి నియ్యిరువురుఁ, దగ గూర్చినఁ దమ్మిచూలి తా జాణగదా. 36

తే. అనుచుఁ బౌరాంగనలు చేరి యభినుతింప, నంత భీష్మకుఁ డాప్రలంబాంతకాబ్జ
నయనులను దోడుకొని తననగరు చేరి, వసనమణిభూషణాదులు వారి కొసఁగి. 37

క. క్షితిధరసుతఁ గొల్వఁగ ను, ద్ధతయై తగురుక్మిణీకురంగాక్షి నలం
కృతఁ జేయ నపుడె యానర, పతివెరవరు లైనచెలులఁ బని గొలుపుటయున్. 38

క. వారును ధరణీవరక,న్యారత్నముఁ జేరి నిశ్చలానందమునన్
గేరుచు భువనోన్నతశృం,గారం బందఱు నొనర్పఁ గణఁగిరి వరుసన్. 39

ఉ. కాను చలింప నిద్దపుమొగంబునఁ జెమ్మట ముంపఁ గంకణ
ధ్వానము లింపు నింపఁ గరతాళగతుల్ ప్రచరింప హారముల్
పూని నటింప నూర్పు సొలపున్ వలితెమ్మెర లంకురింపఁగాఁ
జాన యొకర్తు రుక్మిణికి సంపఁగెనూనెఁ దలంటె నేర్పునన్. 40

తే. కస్తురియుఁ జందనంబును గలపి యొకతె, నలఁగువెట్టెను ధారుణీనాథసుతకుఁ
గప్పురము చిల్కి సీకాయ గలిపి కాఁచి, నట్టిమృదువైన యటకలి పెట్టె నొకతె.

తే. జాళువాబిందియలను గొజ్జంగినీరు, నింతి జలకంబు లాడించి చంచలాక్షి
కురులు నొడలును దడి యొత్తి సరగ మణుఁగు, జీరఁ గట్టిరి కొంద ఱబ్జారిముఖులు.

తే. అగరుధూపంబు లిడె నొక్కచిగురుఁబోఁణి, నెఱులవేనలి యిడె నొకనీలవేణి
తళుకుటద్దంబు కెంగేలఁ దాల్చి యెదుట, నిలిచె నొయ్యారముగ నొకనలినపాణి.

సీ. నీలంపుగుంపుపై మేలిముత్తెము లున్నకరణి గొప్పున మొల్లవిరిసరంబు
లఱచందురునియందు నెఱిగందుపెలుఁగొందుతీరున నొసలఁ గస్తూరిరేఖ
తమ్మిఱేకులలోనఁ దుమ్మెదల్ నిల్చినగతిని వాల్గన్నులఁ గజ్జలంబు
వలిగట్టుబలుశృంగములఁ మంచు గప్పినజాడఁ జన్నుబ్బులఁ జందనంబుఁ

తే. బొందుపఱిచి సరత్నజాంబూనదాంఘ్రి, కటకకంకణకింకిణీకాంచికాంగ
దాంగుళీయకతాటంకహారనూపు, రాద్యలంకారములఁ గన్య నలరఁ జేసి. 44

క. నరనాథున కెఱిఁగించినఁ, బరితోషము నొంది యపుడె బాలామణి నీ
శ్వరికిన్ మ్రొక్కఁగఁ దోడ్కొని, యరుగుఁడు వేవేగ నంచు నానతి యిడినన్.

సీ. లతకూన యొర్తు మొల్లముగఁ గ్రొన్ననలు నబ్జానన యొర్తు హిమాంబువులును
రంభోరు వొకతె సారపుఁగప్పురంబును శైలస్తని యొకర్తు చందనంబు
మృగనేత్ర యొర్తు చెల్వగుకమ్మకస్తురిఁ బుష్పలిట్కచ యొర్తు పూవుఁదేనెఁ
గొమ్మ యొక్కతె ముద్దుగుల్కుఫలంబులు ఫణిరోమలత యొర్తు మణిగణంబు

తే. లలిమిఁ గొని రాఁగ దూర్యములెల్లఁగి మ్రోయ, భద్రగీతములుడుగకపాడుకొనుచు
విప్రకామిను లరుదేర వీరభటులు, బలసి కొల్వ నుదగ్రవైభవముతోడ. 46

క. బాలారత్నము శివుని,ల్లాలిగృహంబునకు నరిగి యం దయ్యమకున్
గేలెత్తి మ్రొక్కి యెంతయుఁ, దాలిమి మదిలోన నిల్పి తరలనిభాక్షిన్. 47

తే. గంధపుష్పాక్షతాంబరకనకభూషు, ణోపహారఫలానేకధూపదీప
కలితకర్పూరవీటికాదులను బూజ, లొనరఁ గావించి యిట్లని వినుతి చేసె. 48

సీ. జయజయ జగదంబ సరసగుణాలంబ జయజయ శుభమూర్తి సారకీర్తి
జయజయ కల్యాణి సమదకోకిలవాణి జయజయ మృదుగాత్రి శైలపుత్త్రి
జయజయ హరిణాక్షి సకలసత్కృతిసాక్షి జయజయ మునిలోల సాధుశీల
జయజయ కౌమారి శమితామితేంద్రారి జయజయ గుహమాత సతతపూత
తే. జయ పదాంభోజ సంసక్తచంచరీక, నికరశంకాకరామరానీకనిటల
ఘటితపటుతరకస్తూరికానవీన, సౌరభోరుప్రభాశ్రేణి జయ భవాని. 49

శా. అక్షీణప్రతిభావిభాసితబుధేంద్రానందసంధాయినీ
సాక్షాద్భద్రకరీ దయామయఝరీ సౌందర్యపాథోనిధీ
కుక్షిప్రోల్లసదబ్జజాండసమితీ ఘోరాహవార్వద్విష
ద్రక్షశ్శౌర్యవిదారిణీ మముఁ గృపన్ రక్షింపు దాక్షాయణీ. 50

చ. కరతలకీరడింభవినిఖండితశుంభనిశుంభసంభృతాం
బురుహభవాండకుంభపరిముక్తమహాసురదంభజంభజి
ద్వరకరికుంభశుంభదనవద్యపయోధరకుంభసంతత
స్ఫురదురుశాతకుంభమణిభూషణజాలవిజృంభశాంభవీ. 51

చ. నిరుపమభక్తియుక్తులను నిత్యముఁ జిత్తమునందు ముందు నీ
చరణములాశ్రయించుటకుఁ జక్రధరున్ వరుఁ జేయు మమ్మ నిన్
శరణని నమ్మి యెప్పుడు నచంచలవృత్తిఁ దెలంగువారికిన్
జిరతరమై యభీష్టఫలసిద్ధి యగుం గద సర్వమంగళా. 52

క. అమ్మా శంభునిమోహపుఁ, గొమ్మా బంగారుబొమ్మ కోర్కులు దయతో
నిమ్మా నిన్నే నమ్మితిఁ, జుమ్మా యర్చనలు గూరుచుటఁ గైకొమ్మా. 53

తే. అనుచు నుతిచేసి విప్రకామినుల కపుడు, గంధమాల్యాభరణవస్త్రకంఠసూత్ర
వీటికేక్షుఫలాదులు వెస నొసంగి, యవనిపతిపుత్త్రి యంబాగృహంబు వెడలి. 54

సీ. జలదమధ్యంబున వెలువడి చెలువులవలబెడు క్రొక్కారుమెఱుఁ గనంగఁ
దారాపథంబునఁ దరలి యుర్వికి డిగ్గి విలసిల్లు నవచంద్రకళ యనంగఁ
గణఁగి ముజ్జగము లొక్కట గెల్వఁ బూనినరతిరాజుమోహనాస్త్రం బనంగ
నజుఁడు లోకులకెల్ల నాసఁ గొల్ప నొనర్పఁ బాదలెడుపసిఁడికీల్బొమ్మ యనఁగఁ
తే. పుడమిఱేఁడులమానసాంబుజవనములు, గలఁపఁ బఱతెంచువలఱేనిగంధకరి య
నంగ నంగన లెలమిఁ గొల్వంగ వేత్రి, పాణు లిరుపంకలను బరాబరులు సేయ. 55

సీ. తాటంకరుచులు నిద్దపుఁజెక్కులను బర్వఁ జికురముల్ మొగమునఁ జిందులాడ
గిలుకుటందియగముల్ ఘలుఘల్లు రని మ్రోయ దరహాసచంద్రికల్ సిరులఁ బ్రబల
ఘనపయోధరభారమునఁ గౌను నటియింప ఘనసారవాసనల్ గ్రమ్ముకొనఁగ
మణిభూషణద్యుతుల్ మహి యెల్ల మెఱయింపఁ బాఱుకుఁజూపులు వింతసొగసుఁజూప

తే. నధరబింబారుణప్రభ లమరరదన, కుందతతులకు రాగంబుఁ గూర్ప నచిర
కనకకంకణఝుణఝుణత్కారనినద, ములు జనంబుల కానందములుగఁ జెలంగ. 56

చ. సురటి యొకర్తు వీవ నొకసుందరి యాకుమడుంగు లియ్య బం
భరనిభవేణి యొర్తు నునుఁబయ్యెదఁ జక్కఁగ దిద్ద బింబికా
ధర మఱి యొర్తు చేరి కయిదండ యొసంగఁ బొసంగ నన్నరే
శ్వరసుత యేఁగుదేర వరుసం గని యుబ్బరపాటు మీఱఁగన్. 57

తే. శంబరారాతి కుసుమకదంబకములు, దమయురంబులు గాఁడఁగఁ దవిలి యేయ
రాజసుతులెల్ల నస్త్రశస్త్రమ్ము లుడిగి, చోద్యపడి ఱెప్పవేయక చూచు చుండి. 58

క. బళిరా ఘనధమ్మిల్లం, బళిరా చెలిరదనపఙ్క్తి యభినవముక్తా
వళిరా యివ్వీచీనిభ, వళిరాణిగఁ గల్గుమహిమ వశమా పొగడన్. 59

ఉ. ఖంబు గదే కవున్ శ్రుతిసుఖంబు గదే సుడి షట్పదీమయూ
ఖంబు గదే కచంబు విశిఖంబు గదే నిడువాలుఁజూపు శం
ఖంబు గదే గళంబు ప్రముఖంబు గదే జిగి నిర్జితాబ్జశం
ఖంబు గదే ముఖం బభిముఖంబు గదే తరుణత్వ మింతికిన్. 60

క. తరుణీమణిచన్గవకున్, బురు డౌనరుప నించుకైనఁ బోలునె సుమమం
జరులన్ గిరులన్ దిర మగు, సిరులన్ దనరారుపసిఁడిచెండ్లన్ గిండ్లన్. 61

సీ. విరళమై తనుఁ దానె వీడి పాఱకయున్న ధరఁ గళాహీనతఁ బరగకున్న
మిత్త్రుఁ గన్గొన నొర్వమిని మునుంగకయున్నఁ గారక్కె దశములు గాకయున్నఁ
బ్రియకరస్పర్శచేఁ బెల్లు విప్పకయున్నఁ బలుమాఱు భంగత నలరకున్నఁ
బొరిఁబొరి జిగి దప్పి పొరలు దుల్లకయున్నఁ గడునూఁచకోఁతలఁ బడకయున్న
తే. ఘనశశికుముదకిసలయకమలముకుళ, భంగరంభాకలమగర్భపఙ్క్తి సాటి
కెక్కు నియ్యింతి వేణి ముఖేక్షణాధ, రోష్ఠకుచవళిసక్థి జంఘోపమకును. 62

సీ. అరవిందశరకుందదరబృందములమాఱు మదవతీముఖనేత్రరదగళములు
హరిడింభకరికుంభగిరిరంభలను గేరు సతిమధ్యకుచకటీసక్థికములు
నదకోకనదశోకమదపైకములమీఱు సుదతినాభిపదోష్ఠకిసుస్వరములు
ఫణిసోమమణిహేమఘృణిచామరములతీ రతివరోమలతాస్మితాంగకచము
తే. లహహ యిక్కన్యకామణి యఖిలభువన, మోహనాకారరేఖాసమున్నతముగఁ
దనరుచున్నది దీని నుద్వాహ మగుట, కిన్న నిఁకనెన్న వేఱె భాగ్యంబు గలదె.

తే. అనుచు నృపులెల్ల విభ్రాంతి యలరఁ జూచు, చుండి రయ్యెడ భోజభూమండలేంద్ర
తనయ క్రేఁగంటిమాపుల ధరణివరుల, వరుస నందఱఁ గనుఁగొంచు నరిగి యరిగి. 64

సీ. సజలనీరదనిభశ్యామదేహమువాని హరినీలముల నేలుకురులవానిఁ
దెలిదమ్మి ఱేకుల నెగడుకన్నులవాని దంబైనబవరిగడ్డంబువాని

మిసుకులీనెడుమంచి మెఱుఁగుఁజెక్కులవాని నగవుదేఱెడిముద్దుమొగమువానిఁ
బొడవులై కనఁబడుభుజదండములవాని బలుపుమీఱెడుగొప్పయురమువానిఁ
తే. దలిరుటాకులఁ బోలుపాదములవాని, సిరుల కిర వగుకాంచనాంబరమువాని
నతులమణిభూషణాంచితుఁ డైనవాని, సారశృంగారుఁ డగువాని శౌరిఁ గాంచి.

ఉ. సంతస మంది యానృపతిచంద్రునితోడ జయంతుఁడు న్నిశా
కాంతుఁడు నవ్వసంతుఁడును గంతుఁడు నింతయు సాటి యౌదురే
యింతలుగాను ముం దితనివేసము దివ్యవిలాసముల్ సుధీ
మంతులు దెల్పఁగా విననమార్గము నిక్కువ మయ్యె నియ్యెడన్. 66

ఉ. అద్దిర రాకుమారుమొగ మందము పున్నమచందమామతో
నుద్ది యగుం గురుల్ సురవరోపలకాంతిఁ దృణీకరించు లే
నిద్దపుముద్దుఁజెక్కులు వినిర్మలదర్పణదర్పలీలలం
దద్దయుఁ గేరుమీఱుమృదుదంతమరీచులు మొల్లమొగ్గలన్. 67

క. నునుమేనుడాలు తోలుకరి, పెనుమబ్బులఁ దఱుమఁజాలుబింబము పగడం
బును దలిరుటాకునధరం, బున కెనయన నించుకైనఁ బోలునె తలఁపన్. 68

తే. తమ్మిరేకులఁ దెగడునేత్రములవాఁడు, ఇక్కుమీఱువెడందయురమ్మువాఁడు
ఘంటవేదండతుండాభచారుబాహు, దండములవాఁడు బళిర యీధరణివిభుఁడు.

ఉ. ఈరుచిరాస్యుఁ డీసరసుఁ డీవిభుఁ డీనవమోహనాంగుఁ డీ
సారవిలాసుఁ డీవికచసారసపత్రవిశాలనేత్రుఁ డీ
ధీరవరేణ్యుఁ డెప్పుడు మదిన్ గలకోరికలెల్లఁ గూర్చుచున్
గూరిమితో వరించుఁ దొలునోములపుణ్యఫలామితోన్నతిన్. 70

క. అని వనజదళాయతలో, చన దనడెందమున మిగుల సంతోషరసాం
బునిధిం దేలుచు నొయ్యన, దనుజకులారాతికడకుఁ దఱియం జేరన్. 71

క. అంబుజనయనుఁడు నపుడా, బింబాధర చెలువుఁ జూచి ప్రేమ దలిర్పన్
జంబుకముల నడిమిటిభాగంబు వడిం గొనెడుమత్తగజరిపుమాడ్కిన్. 72

తే. మహికి లంఘించి రాజకుమారిఁ దెచ్చి, రథముమీఁదట నిడుకొని ప్రధనవిజయుఁ
డగుచు శంఖంబు పూరించి యరులు మూడ, బలిమిఁ దనపట్టణపుఁద్రోవపట్టి చనియె.

ఉ. అత్తఱి మాగధాదులు మురారిజయంబు సహింపలేక యు
న్మత్తకరీంద్రముల్ హరిని మార్కొనుచందము దోఁప నందఱున్
మొత్తములై హయద్విపచమూరథకోటులఁ గూడి యెంతయున్
దత్తఱ మొంది నందసుతుఁ దాఁకిరి రాకను డాక సేయుచున్. 74

మ. భటవాహాథశతాంగఘట్టనలభూభాగంబు గంపింపఁ ద
త్పటుఘోషంబులదిక్తటంబులు చెవుడ్పాటొందఁ బెంధూళి యె

క్కుట నంభోరుహబాంధవుం బొడిచి లోకం బంతట న్నిండుఁజీఁ
కటిఁ గావింప నిలింపసంఘములు శంకం జెంది వీక్షింపఁగన్. 75

క. దురదుర దురమున కేఁపు గ, దురఁ దరగేభములతో నెదు రెదు రరుల వం
దఱిఁ దఱియం గని శౌరితో, దరి దఱియం జేరి కడు బెదరి హరి కనియెన్. 76

క. దేవా వీక్షింపుము రిపు, భూవరసైన్యములు గదసి పోరిఁబోరి శితబా
ణావలు లేయఁగఁ జూఁగిరి, నీవిక్రమశక్తి యెఱుఁగనేరక ఖలులై. 77

ఉ. నావుడు శౌరి నెమ్మొగమునం జిఱునవ్వు దలిర్పఁ బల్కె నో
శైవలకుంతలా మును నిశాతశిలీముఖపంక్తు లేయుచో
భావజుచేతివేదనకుఁ బెల్కుఱు లోఁగుదుఁ గాని యింక జ
న్యావలిలోన శత్రునివహంబకపంక్తికి లోఁగ నింతయున్. 78

సీ. చెలియ నీకుచకుంభములదండ నుండినఁ గరిఘటాదృతభీతి నెరయుటెట్లు
లలన నీమోవుదూఁపుపగాపు గల్గఁగాఁ బరు తూఁపులు మీఁదఁ బరఁగుటెట్లు
నాతి నీపరిరంభణప్రజోడు గల్గఁగాఁ బ్రహరణంబులు మేనఁ బర్వుటెట్లు
రమణి నీవాక్సుధారసవృష్టి గురియఁగా ఖలులుచే నాశంబు గల్గుటెట్లు
తే. కావున నితాంత మగుచును దావకాక్షి, నవకృపాలోకనం బింత దవిలెనేని
పరబలంబులఁ జీకాకుపఱిచి త్రుంతుఁ, జూడు నాబాహువిక్రమస్ఫురణ నేఁడు.

తే. అనుచు వచియించి యెంతియు నాగ్రహించి, రథము మరలించి యాహవప్రౌఢి మించి
పాంచజన్యంబు పూరించి పరిహసించి, శరతతులు నించి విమతుల మురువుడించె.

ఉ. అప్పుడు రామసాత్యకిగదాదియదూత్తము లెత్తి యార్చుచున్
నిప్పులురాలుబాణములు నించి విరోధినరాధినాథులం
గప్పి గజాశ్వయూథముఁ గాఁడఁగ నేసి వధించి నెత్తురుల్
గప్పున నేఱులై పొరల ఘోరరణం బొనరించి రుద్ధతిన్. 81

చ. మరలక దంతవక్త్రుఁడును మాగధసాల్వవిదూరకాదులున్
గొరకొరఁ బోరికి న్నడచి ఘోరపరాక్రమ మొప్ప సేనలం
బురికొనఁ జేసి డాసి యదుపుంగవసైన్యముమీఁదటం బోరిం
బోరిఁ గురియించి రొక్కుటను భూరిశిలీముఖధార లుక్కునన్. 82

శా. భేరీకాహళభాంకృతుల్ సుభటగంభీరార్భటుల్ సంతత
క్రూరానేకపబృంహితంబులు జవాశుద్రాశ్వహేషాధ్వనుల్
సారస్యందనబృందఘోషములు భాస్వచ్ఛింజినీరావముల్
ఘోరాయోధనభూమిఁ బుట్టె గగనక్షోణీస్థలుల్ నిండుచున్. 83

సీ. తురగముల్ తురగముల్ కరులను గరులను బ్రాసికుల్ ప్రాసికుల్ భటులు భటుల
రథికులు రథికులఁ బ్రధనభీషణులై నవిలుకాండ్రు విలుకాండ్రఁ జలము మెఱయఁ
గదిసి యొండొరులు దాఁకను బైకి నుఱుకుచుఁ బోనీకు పోనీకు పొడువు పొడువు
పట్టుము పట్టుము బంధింపు బంధింపు కొట్టు కొట్టు మటంచు కూఁక లిడుచు
తే. గదల మోఁదుచుఁ దూఁపులు గుదులుగాఁగ, గుప్పుచును ఖడ్గములనఱకుచును వాఁడి
బల్లెములఁ గ్రుమ్ముచును జగద్భయదముగను, బోరు చేసిరి నెత్తురుల్ పొరలిపాఱ.

లయగ్రాహి.

కూలెడురథంబులును వ్రాలెడుగజంబులును దూలెడుహయంబులును వ్రీలెడుసిడంబుల్
ద్రెళ్ళెడుగుణంబులును వ్రేలెడుభుజంబులును నేలఁబొరలాడెడుకపాలరదపఙ్క్త్యం
కాల్పదములుం బొఱుకరవాలవిధ్వస్తశాలఘునజానుతనుతాలుఘుటికాదుల్
సోలుచును గోరికలఁ దేలెడుపిశాచఖగజాలములునుం గలిగి యాల మపు డొప్పెన్.

శా. తాలాంకుండు హలంబుఁ ద్రిప్పి మగధాధ్యక్షు న్వడి న్మోఁద ని
ర్మూలీభూతశతాంగసూతహయుఁడై రోషించి యవ్వీరుఁ డా
భీలాజిహ్మగసంహతుల్ బలునిపై బెట్టేసి తత్సేనలం
దోలం జాఁగినఁ గాంచి సాత్యకి వడిన్ దోస్సార మొప్పారఁగన్. 86

తే. విలుగుణధ్వనిఁ జేసి నిష్ఠలు వెదల్చి, వాఁడితూఁపులు పదుమూఁడు వానిపైనిఁ
జొనిపి మార్కొంచె సాల్వవసుంధరేశుఁ, డలుక నిగుడంగ నపుడు సాత్యకిని దాఁకె.
క. హరిసోదరుఁడును సాల్వుని, యరదము పొడిసేసి యొనర్చె నైదమ్ముల న
ద్ధరణీశుఁడు విరథుండై, ద్విరదముపై నెక్కి యనికి దీకొల్పె వడిన్. 88
చ. కరిఁ బురికొల్పి సాళ్వమహికాంతుఁడు రాఁ గృతవర్మ యడ్డమై
శరవిసరంబు లేయుటయుఁ జంచలచిత్తుఁడు గాక యన్నరే
శ్వరుఁడు కఠోరతోమరము సాఁచి వడిం బొడువంగఁ బూనినం
దఱుక వానియూఁచె నడిదంబునఁ ద్రుంచెను యాదవేంద్రుఁడున్. 89

క. గొదగొని శిశుపాలుం డొక, గదగొని యదరంట నార్చి గదు నేసిన న
య్యాదుకులతిలకుఁడు నేర్పున, నది దనుఁ గాఁడంగనీక యాగ్రహ మొదవన్.
క. కంఠీరవంబు మిగుల న,కుంఠగతిం గరిని బట్టుకొను క్రియ విజయో
త్కంఠుఁ డయి వాని నొడిస్యనఁ, గంఠము పట్టుకొని బిట్టు గాసిం బెట్టెన్. 91
ఉ. బంటుతనంబు మించి పశుపాలకులెల్ల నృపాలురై కడుం
గంటకమూని కన్నులను గానక రాజుల గెల్వఁ జూచి రా
తొంటితెఱంగు లన్నియును దూరము చేసెద నంచు నెంచుచున్
వింటఁ గరంబుఁ జేర్చి యదువీరులఁ దాఁకెను బౌండ్రకుం డొగిన్. 92

తే. వానితోనె విదూరకమానవేంద్రుఁ, డనికి మొనచేసి తరలెఁ గల్పావసాన
రుద్రుఁ డనఁదగిదోర్బలాఢ్యుఁ డగుచు, నపుడుహరిఁజూచి పౌండ్రకాధిపుఁడు పలి
తే. ఓరి గోపాల నీ వొక పేరుగల్గు, శూరుఁడవు బలె ధారుణీశుల నెదుర్పఁ [కె.
బూనెదవొ యెద్దు ద్రొవ్వి యాఁబోతుమీఁద, నంకెవేసినతెఱఁగున శంకలేక.
ఉ. గొల్ల మెఱుంగుఁబోండ్లనునుగుబ్బలపోటులు గావు కేర నీ
బల్లెపువాండ్రపోట్లు ననబంతులవేటులు గావు వాఁడిశో
భిల్లుగదాప్రహారములు బిత్తరి చూపులు గావు తూఁపు లి
ట్లల్లద మేల బాల నిడి ప్రాణము నిల్పక పొమ్ము గోపకా. 95
సీ. భువనంబులం దెందుఁ దవిలి వసించిన నీఁగిశైలముక్రింద డాఁగియున్న
నీచవృత్తిఁ గణంగి నేలలోఁ దూఱిన స్తంభగర్భంబునఁ దరలకున్న
బలిభిక్షములకుఁ బొల్పడి చెయ్యి చాఁచిన మంచిబాఁపఁడ వంచు మానివైన
ఘోరకాంతారముల్ దూఱి చరించిన ధరణి నాఁగలి పూని తిరుగుచున్న
తే. నుఱక యొక మ్రానిలోపల నిఱికి యున్నఁ, గలికితనమునఁ బలుమాఱు మలఁగుచున్న
వేయిదెఱఁగుల నిన్నె భావించుచుండుఁ, గాక పోనిత్తునా మీఱి కంసవైరి. 96
చ. అని యదలించి నూఱునిశితాంబకముల్ హరిమేన నించి రా
మునిపయి నిర్వదాఱుశరముల్ నిగిడించి పదేసితూఁపు లొ
య్యనఁ గృతవర్మసాత్యకిగదాదులమీఁదట నేసి యార్చె న
ట్లనె చెలరేఁగి యేసె శరలాఘవ మొప్ప విదూరకేంద్రుఁడున్. 97
క. ఈరీతి నేయఁ గనుఁగొని, సీరియు శౌరియును గోపపుంగవు లన న
వ్వీరులపైఁ గదిసి శరా, సారముఁ గురియించి పరులసైన్యము దఁకన్. 98
మ. బలభద్రుండు రథంబు డిగ్గి విలయప్రద్యోతమానానలో
జ్జ్వలఫాలాక్షుఁడుఁబోలె సీరముఁ గరాబ్జాతంబునం బూని యా
ఖిలులం బైకొని మోఁది సైన్యముల వీఁగం దోలి ఘోరాహవ
స్థలియం దెక్కుడఁ దానయై తఱిమె దోస్సారం బవార్యంబుగన్. 99
తే. అట్లు తఱిమిన నిలువలే కళింగనృపులు, చైద్యుఁ దోడ్కొని తమతమసదనములకు
నరిగి రయ్యెడ రుక్మి యాహరినిఁ దాఁకెఁ, దొడరి యనలంబుపైఁ బడుమిడుతగతిని.
చ. ఇటు లెదిరించి తూఁపుగము లేయఁ దొడంగిన జూచి వెన్నుఁ డా
కుటిలునిచాపఖడ్గరథఘోటకసూతుల నుగ్గుచేసి హ్రా
త్పుటమునఁ గోప మూనియును ద్రుంపక వాని విరూపిఁ జేసి యొ
ప్పటిపురిత్రోవఁ బొమ్మనుచుఁ బంపెను రుక్మిణి మ్రొక్కి వేఁడుటన్. 101
ఉ. అంతట శంఖమూఁది తమి నగ్రజసోదరబంధుయుక్తుఁడై.

సంతస మూని క్రమ్మఁగొని సైన్యములెల్లను గొల్వ రుక్మిణీ
కాంతవినోదవైఖరులఁ గన్నులపండువుగాఁగఁ జూచుచున్
వింతయొయ్యార మొప్పఁగఁ బ్రవేశ మొనర్చెను ద్వారకాపురిన్. 102

సీ. పౌరులు చేరి శోభన లీలఁ గన్గొని యానందవార్ధి నోలాడుకొంచు
గంధపుష్పాంబరకనకభూషణరత్నవిసరముల్ కానుక లొసఁగుకొనుచు
భద్రతూర్యములు నభస్స్థలం బవియింప వందిమాగధులు చెల్వొంది పొగడ
లాసకీజనులు విలాసరూఢి నటింప వారిజేక్షణులు నివాళు లొసఁగ

తే. నపుడు కృష్ణుఁడు నిజమందిరాంతరమున, కరిగి తనతల్లిదండ్రుల కఖిలబంధు
గురుపురోహితవిద్వత్ప్రవరులకెల్ల, జగ్గుగా మ్రొక్కె రుక్మిణీసహితుఁ డగుచు.

తే. వినయగతి మ్రొక్కి వారిదీవనలు గాంచి, యంత విధ్యుక్తసరణి నయ్యవనినాథ
తనయ బెండ్లాడి ఘనతరోత్సవము మీఱఁ, దనరుచో నొకశుభముహూర్తంబునందు.

ఉ. చెంగట రత్నపుత్రికలుఁ జిత్రవిలాసములున్ వెలుంగ సా
రంగమదంబువాసనలు గ్రమ్మగ నిద్దపునిల్వుటద్దపున్
రంగులు చెంగలింపఁ గపురంపుదుమారము చింద నంద మౌ
బంగరుమేడలోన విరిపాన్పున శౌరి చెలంగుచుండఁగన్. 105

తే. ప్రౌఢచేడెలు గొంద ఱంభోజనయన, భోజకన్యకనుం గూర్పఁ బూని యప్పుడు
వెలఁదుక నలంకృతి యొనర్చి విభునిచెంత, కెలమిఁ దోడ్కొనియరుగుచు నిట్టు లనిరి.

క. పదమా నీ ప్రీక్రియ మ్మృదు, పద మానక ప్రాణవిభునిపజ్జకు నిపుడే
మదనాగయాన మదనా, మదనాహవకేళిఁ దేలుమా మణిరదనా. 107

సీ. ప్రియునియొద్దకు నీవె బిరబిర నరుగక కెలన నొక్కెడ నిల్వవలయుఁ జుమ్ము
చెలువుఁడు దమకించి చేపట్టి తిగిచినఁ బెనఁగుచు వెన్కకుఁ జనెదు సుమ్ము
పతి తనతొడలపై వసింపు మటన్న నొదిఁగి కూర్చుండుట యొప్పుఁ జుమ్ము
విభుఁడును గపురంపువిడె మొసంగిన సిగ్గుపడక కైకొనుటయె పాడి సుమ్ము

తే. సరసుఁ డతనుకేలికి సంభ్రమించి, బిగియఁ గౌఁగిటఁ గదియించి చిగురుమోవి
యాని వెలపూని యిక్కువలంటునపుడు, విసువక* మెలంగవలయుఁ జూపసిఁడిబొమ్మ.

చ. అని చెలు లుగ్గడింప దరహాసము మోమున నంకురింప గ
మ్మున గలపంపువాసనలు ముంప నొడల్ పులకింప నూపుర
ధ్వనులు ముదంబు నింపఁ జెలువం బగుకాను నటింప నాన పై
కొని మరలింప డెందమునఁ గోర్కులు ముందరి కెచ్చరింపఁగన్. 109

క. పడకింటిలోని కరిగిన, పడఁతుకఁ గన్గొని నరాధిపతిమేను గగు

---

* పా. మెలంగవలెఁ జుమ్ము పసిఁడిబొమ్మ.

రొప్పెడువ నెప్పు డెప్పు డెంచును, గడుం నువ్విళులూరుచుండెఁ గామిను లంతట౯.

ఆ. వెలఁదిచేతివిడెము విభునకు నిప్పించి, విభునిచేతివిడెము వెలఁది కొసఁగఁ
జేసి కల్లపనులు చెప్పక యుండిరొరుల్, దూసి రెండ్ల కాకు దూసినట్లు. 111

సీ. కొమ్మపాక్కిటిపాన్పుక్రొన్ననపై నిల్చి గురుతరోరోజమంజరుల ముసరి
బంధురాధరజపాప్రసవమార్దవ మెన్ని కమనీయరదనకుందముల వెలసి
లలితకపోలకలవలీదళము లెక్కి నయనోత్పలంబులపయిఁ జరించి
సుందరవదనారవిందంబుపై వ్రాలి వితతంబుగా దేహలతను గ్రమ్మి

తే. చికురమధుకరకులముఁ జెలిమిఁ గాంచి, యభినవానందలీల నలరి యప్పుడు
నెమ్మదిఁ జెలంగె నెంతయు నమ్మురారి, చారువీక్షణమాలికాషట్పదములు. 112

తే. తరుణి హిమభానుమండలదర్శనమున, సగము వికసించుచున్నట్టి తొగలకరణి
శౌరిముఖచంద్రబింబదర్శనమునందు, నరనఁగసిగ్గుఁజూపు లాజలజముఖికి. 113

శా. ఆదామోదరభోజకన్య లటు లన్యోన్యాననాలోకనా
హ్లాదస్ఫూర్తిఁ జెలంగ నంగజుఁడు ప్రత్యాలీఢపాదస్థుఁడై
కోదండంబు గుణధ్వనుల్ నిగుడఁ జేకొద్దిక౯ వడిం దీసి బల్
పూఁదూఁపుల్ పరఁగించె నిర్వురపయి౯ బుంఖానుపుంఖంబుగ౯. 114

ఉ. అత్తఱి రాజకన్యకరయొయ్యారముఁ గన్గొని శౌరి యెంతయుం
జిత్తము దత్తఱింపఁ దమిచేఁ జెయివట్టుక పూఁశయ్య కా
బిత్తరిఁ దార్చి ముద్దుగొని బెట్టుగఁ గంచెల యూడ్చి గుబ్బల౯
మెత్తనిచందనం బలఁది మెప్పుగఁ గమ్మవిడెం బొసంగుచు౯. 115

చ. పలుచనితేనియల్ చిలుకఁ బల్కవె చిల్కలకొల్కి లేఁతవె
న్నెలవలెఁ జిన్నినవ్వొలయ నెమ్మొగమెత్తిటు చూడు బోటి కో
ప్కలు వెలయంగ నీబిగువుగుబ్బ లురమ్మున నాని మన్మథా
నలపరితాప మార్పఁగదె నన్ననసేయక కన్యకామణీ. 116

సీ. లలన నీవలుదగుబ్బలపై నిలువఁగోరి తమ్మిమొగ్గలు నిరంతరము నొసఁగి
తరలాక్షి నీసుధాధరము గ్రోలఁగఁ గోరి తియ్యనిజుంటీఁగ తేనె లొసఁగి
చెలువ నీలేఁతనవ్వులు గనుంగొనఁ గోరి రమణగర్పూరహారము లొసంగి
యొలనాఁగ నీముద్దుఁబలుకులు వినఁగోరి మధురవాక్యముఁ బల్మఱు నుతించి

తే. వంచనము లేక యిష్టదైవంబు నిట్లు, పూజ గావించినాఁడ నీపొందుఁ గోరి
జాగు సేయఁగఁ దగ దింకఁ జలము మాని, యతనుకేలిని నన్నేలు మబ్జవదన.

క. అని సరసోక్తులచేఁ న, వ్వనితామణిఁ గరఁగఁజేసి వనజాస్త్రుఁడు గు
ప్పునఁ బైపైఁ బఱపెడునూ, తనకుసుమకదంబములకుఁ దాళక యొలమి౯. 118

సీ. ముంగురుల్ దువ్వి కనుంగవ ముద్దాడి తళుకుచెక్కుటద్దముల నొక్కి
కెమ్మోవి యాని రాగిలి గుబ్బ లొత్తి పొక్కిలి గిలిగింతగాఁ గేల నిమిరి
నీవి జల్లున విచ్చి నెఱి జఘనస్థలం బాదిగా నిక్కవ లన్ని యంటి
బిగ్గఁగవుంగిటఁ బెనఁచి నఖక్షతదంతక్షతాదులు తగ నొనర్చి
తే. మఱియుఁ బంచాస్త్రశాస్త్రసమ్మతులనతుల, గతుల రతులఁ బెనంగి యాకంజముఖిని
రంజిలంగఁ జేసి మిక్కిలి రసికుఁ డనఁగ, నలరె శౌరి నవోఢాసమాగమమున. 119
సీ. వితతదంతక్షతాప్యాతసుధాధరయును మానితనిశ్వాసమారుతయును
శితనఖరాంకురాంకితకుచకుంభయు ఘర్మకణక్లిన్నగండతలయు
వదనాంబుజాతసంవ్యాప్తశిరోజయు ఘనతరసీత్కారగళరవయును
రణితమంజీరకంకణకింకిణీకయుఁ దరళితహారలతాప్రకరయు
తే. గళదహీనమృగీమదకర్దమయును, సదమలానందపరవశసంహననయు
నగుచు నృపపుత్రి మిగుల సౌఖ్యం బొసంగె, సరసిజాక్షున కయ్యాదిసంగమమున.
ఉ. అంత రతాంతవేళ దనుజాంతకుఁ డాచెలి నంకపీఠికన్
సంతస మొప్ప నిల్పి నునుఁజన్నులఁ గందము మెత్తి క్రమ్మఱం
గుంతలజాలముల్ తుఱిమి కోక కటిన్ ఘటియించి సొమ్ములా
త్యంతమనోనురక్తి నిడి యాసుమణుంగు లొసంగి నేర్పునన్. 121
తే. సురఁటి విసరుచుఁ బల్కులు సుదతితోడ, సరససల్లాపములఁ బ్రొద్దు జరప నిట్లు
ప్రతిదినంబును గాఢానురాగ మొదవఁ, దవిలి సంభోగలీలలఁ దనరుచుండి. 122
క. పిదపన్ రుక్మిణి మొదలగు, మదవారణయాన లష్టమహిషులునున్ సొం
పొదవఁ బదియాఱువేలుం, బదకచ భగురాజసుతలు మునుకొని కొల్వన్. 123
తే. దుష్టజనుల వధించుచు శిష్టజనుల, కభిమతార్థంబు లొనఁగూర్చి యాదరమునఁ
బ్రోది సేయుచుఁ గృష్ణుఁడు బుధులు పొగడ, భూరిసామ్రాజ్యలీలలఁ గేరుచుండె.
క. ముదమున నీహరిసత్కథఁ, జదివిన వ్రాసినను విన్న జనులను సతతా
భ్యుదయపరంపర లొదవుం, దుది నమ్మధువైరిపదము దొరకుం దిరమై. 125
క. అని సూతుఁడు మునిజనులకు, వినిపించినరీతి శుకుఁడు వేడ్కఁ బరీక్షి
జ్జననాథున కెఱిఁగించినఁ, దనమది నవ్విభుని నెప్డుఁ దలఁచుచు నుండెన్. 126
క. ఈకృష్ణకథ ముదంబున, నీకరుణ నొనర్చినాఁడ నిఖిలేశ్వర నీ
వాకర్ణించి ప్రబంధముఁ, గైకొనుమా తప్పులెల్ల క్షమచేసి శివా. 127
ఉ. ఆరయ శాలివాహనశకాబ్దములద్రిగుణాంగచంద్రులం
బేరగుమన్మథాబ్దమునఁ బ్రేమఁ బ్రబంధ మొనర్చి మీ కిటుల్
చేరికతో సమర్పణము చేసితి నీకృతి యాత్మమిత్రను

త్రైపురవిమిత్రతారకముగా భువిఁ జెల్వుగఁ గాత శంకరా. 128

క. తరుణారుణాంబుజోపమ, చరణాశ్రయమానసతతసంభృతహరిణా
శరణాగతశరణాచిర, కరుణాశశిభూషణ పీఠికాపురశరణా. 129

ఉ. భాసురమందహాసపరిపాలితదాసజగజ్జనాసనా
భ్యాసనిరంకుశోన్నదగిజాజినవాసమనోవికాసకై
లాసనివాససంతతవిలాసను మేరుశరాసవాసవా
బ్జాసనవాసుదేవవినుతాసమదివ్యయశోవిభాసితా. 130

మాలిని. కలుషఘనసమీరా కామగర్వాపహారా, విలసితగుణసారా వేదమార్గప్రచారా
బలదహితదూరా పన్నగాధీశహారా, విజయితమునివారా వంచితాశేషమారా.

గద్య. ఇది శ్రీ కుక్కుటేశ్వర వరప్రసాదలబ్ధ కవితాసామ్రాజ్య ధురంధర కౌండిన్యసగోత్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్ర బుధజనవిధేయ తిమ్మననామధేయ ప్రణీతంబైన రుక్మిణీపరిణయంబను శృంగారరసప్రబంధంబునందు సర్వంబును పంచమాశ్వాసము.

చెన్నపురి : 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1923.

ఆంధ్ర గ్రంథములు.

	ప్రతి 1-కి రూ.	అ.
శకుంతలాపరిణయము, కృష్ణకవికృతము ...	0	12
తెనుఁగుసమస్యలు, చక్కనికూర్పు ...	0	2
భాస్కరరామాయణము, చక్కనికూర్పు, అత్యుత్తమప్రతి ...	4	0
కృష్ణరాయవిజయము, కుమార ధూర్జటికృతము ...	0	8
లంకావిజయము (రావణదమ్మీయము), సటీక, పిండిప్రోలు, లక్ష్మణకవికృతము.	1	4
నిర్వచనోత్తరరామాయణము, చక్కనికూర్పు ...	0	12
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము, చక్కనికూర్పు ...	2	4
రంగనాథరామాయణము, ద్విపద, చక్కని క్రొత్తకూర్పు ...	3	8
గోపీనాథరామాయణము, 2 సంపుటములు, శ్రీమద్రామాయణమునకు సరియైనపద్యము, కవనము మిక్కిలిసొంపు, పీఠిక అతివిపులము ...	5	8
మొల్లరామాయణము, చిన్నసైజున పెద్దక్షరములతో ముద్రితము ...	0	10
అచ్చతెనుఁగురామాయణము, శుద్ధప్రతి ...	1	4
ఆంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము, ఇదివఱకు ముద్రితమైన ప్రతులకన్న అన్నివిధముల బాగుగనున్నది ...	6	0
ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తకూర్పు ...	0	10
మార్కండేయపురాణము, మారనకృతము ...	1	12
మనుచరిత్ర, సటీక, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాకితములమీఁద స్ఫుటమైన అక్షరములతో ముద్రించియున్నాము.	2	0
వసుచరిత్రవిమర్శనము, శ్రీచినసీతారామస్వామిశాస్త్రికృతము అత్యద్భుతములగు క్రొత్తవిషయము లనేకము లిందుగలవు ...	1	0
వసుచరిత్ర, సవ్యాఖ్యానము, చక్కనికూర్పు ...	3	8
ఆముక్తమాల్యద, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో మేలుకాగితములమీఁద చక్కఁగ మరలముద్రించియున్నారము ...	8	3
హరిశ్చంద్రనలోపాఖ్యానము, సటీక, పీఠిక విపులము ...	2	8
కళాపూర్ణోదయము, దళసరికాకితములు ...	2	4
రాఘవపాండవీయము, సటీక, చక్కనికూర్పు ...	2	4

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.